
పాట్నా: బూట్లు, సాక్స్ నిషేధించినందున బీహార్ స్కూల్ ఎగ్జామినేషన్ బోర్డు పరీక్షకు బుధవారం స్లిప్పర్స్‌తో వస్తున్న విద్యార్థులు

Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com
Journalism first!

సంపుటి: 62 • సంచిక: 43 •గురువారం 22 ఫిబ్రవరి 2018 • విజయవాడ * పేజీలు: 22 • వెల: 5.00 •Published from: Vijayawada | Kurnool | Hyderabad | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: శుద్ధ సప్తమి రా. 12.03 వరకు, అనంతరం అష్టమి; నక్షత్రం: భరణి ఉ. 11.39 వరకు, అనంతరం కృత్తిక; అమృతకాలం: ఉ. 7.05 నుండి 8.35 వరకు; వర్జ్యం: రా. 11.05 నుండి 12.38 వరకు; దుర్ముహూర్తం: ఉ. 10.00 నుండి 10.48 వరకు, తదుపరి మ. 2.48 నుండి 3.36 వరకు; రాహుకాలం: మ. 1.30 నుండి 3.00 వరకు; యమగండం: ఉ. 6.00 నుండి 7.30 వరకు;


లలితాశాస్త్రి

శాస్త్రిగారి కారుకి పీఎన్‌బీలో రుణం!

భర్త మరణించాక లోన్ తీర్చిన సతీమణి లలితాశాస్త్రి



నీరవ్ మోడీల నేటి కాలంలో ఆనాటి సంఘటన ఆణిముత్యమే!

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్... ఇప్పుడు ఈ పేరు కుంభకోణాలకు కేరాఫ్‌గా మారిపోయింది. నీరవ్ మోడీ రూ.11,400 కోట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాత పీఎన్‌బీ పేరు మారుమోగిపోతోంది. దాదాపు యాభై ఏళ్ల క్రితం తీసుకున్న అప్పును వడ్డీతో సహా లాల్‌బహదూర్ శాస్త్రి కుటుంబం చెల్లించిన ఓ అపూర్వ సంఘటన కూడా పీఎన్‌బీలో జరగడం విశేషం. బ్యాంకులకు టోకరా పెట్టి కోట్లాది రూపాయిల రుణాలు పొంది, వాటిని ఎగ్గొడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకు రుణాన్ని సకాలంలో పూర్తిగా తీర్చివేసిన నిజాయితీపరుడైన రాజకీయ నాయకుడికి చెందిన కథ ఇది. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి కారు కొనడం కోసం తీసుకున్న 5 వేల రూపాయిల రుణాన్ని ఆయన మరణానంతరం కూడా పూర్తిగా ⇨ 7వ పేజీలో...



ఉద్యోగులకు తీపికబురు!

- 2.096 శాతం డీఏ పెంపు • 3.86 లక్షల మందికి లబ్ధి
- ఏప్రిల్ 1న జీతంతో చెల్లింపు • పాత బకాయిలు జీపీఎస్ ఖాతాకి
- రిటైర్డ్ ఉద్యోగులకు మార్చి వేతనంలోనే
- ఏపీసీబీలో 350 పోస్టులకు అనుమతి
- గన్నవరం పోర్టులో 25 పోస్టుల భర్తీకి ఓకే
- తిరుపతి, విశాఖల్లో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్లు
- 42 నాన్ అమృత్ మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు
- నవయుగ కంపెనీకి 1244.36 కోట్లకు పరిపాలనా అనుమతి
- మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాలు

2 లో


బుధవారం అమరావతిలో కేబినెట్ సమావేశం

మనకిది పరీక్షా కాలం

- ప్రజల ఆకాంక్షలు తీరిస్తేనే మంచి మార్కులు వేస్తారు
- సమష్టి కృషితో ఫలితాలు రాబడదాం: సీఎం చంద్రబాబు

అమరావతి, ఆంధ్రప్రభ : వచ్చే ఏడాది కాలం పరీక్షా సమయమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫలితాలు రాబట్టడంలో సమష్టి కృషి అనివార్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒకవైపు రాజకీయపరమైన సవాళ్లను ఎదుర్కొంటూనే ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేయడంలో ⇨ 2వ పేజీలో...

కమల్ కొత్తపార్టీ



బుధవారం కమల్‌హాసన్ రాజకీయ పార్టీ ఆవిష్కారానికి ర్యాలీగా మధురై వెళ్తున్న దృశ్యం

- చంద్రబాబు నా హీరో • నేను నాయకుడ్ని కాదు.. కార్యకర్తనే
- పార్టీ పేరు.. పతాకం ఆవిష్కరించిన కమల్

5 లో

కమల్... మీ దారి రాదారి భేషైన నిర్ణయం



- ఫోన్‌లో చంద్రబాబు అభినందన

రేపటి విభజన భేటీ వాయిదా

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : విభజన చట్టం అమలుపై కేంద్ర హోంశాఖ సమీక్షా సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈనెల 23న ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. విభజన జరిగి సుమారు నాలుగేళ్లు కావస్తుండడంతో చట్టంలోని అంశాల అమలుపై హోంశాఖ కార్యదర్శి సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం ముందుగా ఈనెల 21న సమావేశం కావాలని నిర్ణయించారు. అయితే అదే రోజున తెలంగాణ రాష్ట్రానికి జాతీయ ఎస్సీ కమిషన్ పర్యటన ఉండడంతో, ప్రధాన కార్యదర్శి అక్కడే ఉండాల్సిరావడంతో సమావేశాన్ని మరో తేదీన నిర్వహించాలని కోరింది. దాంతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించాలని భావించారు. అయితే ఆ తేదీన కూడా పలు కారణాలతో వాయిదా పడింది. ఈ మేరకు ఉభయ రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ సమాచారాన్ని పంపింది. తదుపరి సమావేశం తేదీని తర్వాత మళ్లీ చెపుతామని హోంశాఖ పేర్కొంది. ఏపీలో విభజనచట్టం హామీల అమలుపై పెద్ద ఎత్తున ఆందోళన చెలరేగుతుండడంతో కేంద్ర హోంశాఖ సమావేశంలో హామీల అమలు వేగవంతమవుతుందని ఆశించారు. ఐతే వివిధ కారణాలతో సమీక్ష సమావేశం వాయిదాపడడం గమనార్హం.

హోదా ఇవ్వాల్సిందే!



- పాలకుల తప్పులకు ప్రజల్ని బలిచేయొద్దు • కేంద్రం సాయం చేసేదాకా పోరాటం ఆగదు • 4 లక్షల సాధికార మిత్రలే నా సైన్యం: సీఎం చంద్రబాబు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని అదే విధంగా విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. పాలకులు చేసిన తప్పులకు ప్రజలను బలి చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్ సమానంగా పైకి వచ్చేంతవరకు కేంద్రం సహాయం చేయాలని, అప్పటి వరకు తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హేతుబద్ధత లేని విభజన చేసి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేసిందన్నారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీజేపీ న్యాయం చేస్తుందని భావించిన మూడున్నరేళ్లుగా ఏమాత్రం సహకరించలేదని దుయ్యబట్టారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని గ్రీవెన్స్ హాల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చిన సాధికార మిత్రలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ⇨ 7వ పేజీలో...

కుంభకోణాలు... కుబేర బంధుత్వాలు

- నీరవ్ మోడీకి ముఖేష్ అంబానీ దగ్గరి బంధువే
- కొఠారీకి గౌతమ్ అదానీ కుటుంబంతో సంబంధాలు



న్యూఢిల్లీ: వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ, రొటొమాక్ పెన్నుల సంస్థ అధినేత విక్రమ్ కొఠారీ.. వేల కోట్ల రూపాయల కుంభకోణాలతో బ్యాంకులకు ముచ్చెమటలు పట్టించిన దిగ్గజ వ్యాపారవేత్తలు. కుంభకోణం కేసు దర్యాప్తు లోతుల్లోకి వెళ్తున్నకొద్దీ ఆసక్తికర విషయాలు వెల్లడవుతున్నాయి. అదేవిధంగా, వీరి కుటుంబ నేపథ్యం, బంధుత్వ సంబంధాలను ఆరాతీస్తే మరింత ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నీరవ్‌మోడీ, విక్రమ్ కొఠారీ కుటుంబాలు, దేశీయ దిగ్గజ పారిశ్రామిక వేత్తలైన అదానీ, అంబానీ కుటుంబాలకు అత్యంత సన్నిహితమని తేలింది. కార్పొరేట్ ఫ్యామిలీల మధ్య ఆర్థిక వ్యవహారాల మాదిరిగానే, వివాహ అనుబంధాలు కూడా బలంగా పెనవేసుకుంటాయి. నీరవ్, కొఠారి విషయంలో ఈ అంశం మరోసారి రుజువైంది. పంజాబ్ నేషనల్ బ్యాంకుని నిలువునా ముంచిన నీరవ్ మోడీకీ.. ఇండియన్ కార్పొరేట్ ⇨ 7వ పేజీలో...

ఔరా...!



ఉద్యోగులకు తీపికబురు!

- 2.096 శాతం డీఏ పెంపు
- 3.86 లక్షల మందికి లబ్ది
- ఏప్రిల్ 1న జీతంతో చెల్లింపు
- పాత బకాయిలు జీపీఎస్ ఖాతాకి
- రిటైర్డ్ ఉద్యోగులకు మార్చి వేతనంలోనే
- గన్నవరం పోర్టులో 25 పోస్టుల భర్తీకి ఓకే
- నవయుగ కంపెనీకి 1244.36 కోట్లకు పరిపాలనా అనుమతి
- మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాలు



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రభుత్వోద్యోగులకు తీపికబురు అందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీని వలన ప్రభుత్వానికి 845.44 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో మూడు గంటలకుపైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక విడత కరవు భత్యాన్ని మంజూరు చేస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2015 వేతన సవరణ మేరకు 22.008 శాతం నుంచి 24.104 శాతం మేరకు డీఏ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన 2.096 శాతం కరవు భత్యం 2017 జనవరి ఒకటి నుంచి చెల్లించనున్నారు. యూజీసీ స్కేల్ వర్తించే వారికి 132 నుంచి 136 శాతానికి డీఏ పెరిగింది. ఈ పెంపు వల్ల 3.86 లక్షల మంది ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది. పెంచిన కరవు భత్యం నగదు రూపంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటిన తీసుకునే మార్చి జీతంతోపాటు అందించనున్నారు. పాతబకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాలోకి జమ చేస్తారనీ, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు మార్చి వేతనం నుంచేడీఏ పెంపు వర్తించేవిధంగా నిర్ణయం తీసుకున్నారు. కరవు భత్యం పెంపువల్ల ప్రభుత్వంపై ప్రతినెలా రూ.69.91 కోట్లు, ఏడాదికి రూ.838.87 కోట్ల చొప్పున భారం పడనుంది. గ్రామ రెవెన్యూ సహాయకులకు నెలకు రూ.300 చొప్పున తాత్కాలికంగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ఏడాదికి రూ.6.57 కోట్ల భారం పడగా, ఈ రెండూ కలిపి ప్రభుత్వంపై రూ.845.44 కోట్ల భారం పడునుంది.

పోలవరం ప్రాజెక్టులో కాంక్రీట్ పనులు చేపట్టేందుకు పాతరేట్లకే ముందుకొచ్చిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీకి రూ.1244.36 కోట్లు మంజూరుకు పరిపాలన అనుమతి ఇస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ)కు స్వయం ప్రతిపత్తి కల్పించే ముసాయిదా బిల్లుని ఆమోదించినట్లు తెలిపింది. తద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి ఎటువంటి భయాలు లేకుండా వివాదరహితంగా ఉండేలా చూడటానికి బోర్డుకు స్వయం ప్రతిపత్తి కల్పించే బిల్లు దోహదపడుతుందని మంత్రి మండలి భావించింది. ఏపీ ఈడీబీ చట్టం-2018 అనుసరించి స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ), స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీలకు కూడా స్వయం ప్రతిపత్తి కల్పించేలా బిల్లు రూపొందించారు.

అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల ప్రధాన వార్తాంశంగా మారిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన కేటాయింపులపై టీడీపీ, బీజేపీల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం నేపథ్యంలో బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుని ఉంటుందని భావించారు. సమావేశంలో బడ్జెట్ అంశంపై చర్చిస్తారని ఆసక్తితో ఎదురు చూశారు. సమావేశానికి బీజేపీ మంత్రులు కూడా హాజరయ్యారు. అయితే సమావేశంలో కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి అందరి ఊహలు అంచనాలు తల్లకిందులు చేస్తూ ఎలాంటి చర్చ జరుగకపోవడం విశేషం. సాధారణ సమావేశాల మాదిరిగానే మంత్రి వర్గ సమావేశం జరిగింది. ప్రధానంగా సమావేశంలో 'భూదార్' విధానంపై 45 నిమిషాలకు పైగా చర్చ జరిగింది. దీనిపై రూపొందించిన డాక్యుమెంటరీని సత్యనారాయణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. క్యాబినెట్‌లో పాల్గొన్న మంత్రులు భూదార్ విధానంపై సందేహాలను వ్యక్తం చేయగా కొన్నింటిని నివృత్తి చేశారు. మాన్యువల్‌గా పుస్తకాల్లో భూమి వివరాలకు, భూదార్‌లో రూపొందించిన విధానంలో భూమి వివరాలకు 72 శాతం సరిపోయినట్లు తేలింది. అయితే మిగిలిన 28 శాతం రెండిటికి మధ్య ఉన్న తేడాను ఏవిధంగా పరిష్కరించాలి అనే అంశంపై చర్చించారు. దీనిపై మరోసారి సమగ్రంగా చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుత సీజన్‌లో కందులు, మినుములు, వేరుశనగ, మొక్కజొన్న, శనగలను రైతుల నుంచి కొనుగోలు చేసే విషయంపై కూడా మంత్రివర్గం చర్చించింది. రాష్ట్రంలో పండిన కందులను కేంద్రప్రభుత్వానికి చెందిన నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా కేవలం 25 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అంగీకరించిందని, దీనిని మరింత పెంచాలని కేంద్రాన్ని కోరాలని మంత్రి వర్గంలో నిర్ణయించారు. ప్రభుత్వం మద్దతు ధరల కంటే మార్కెట్లో అపరాల ధరలు తక్కువగా ఉండటంతో ధరల స్థిరీకరణకు 500 కోట్లు కేటాయించాలని వ్యవసాయ శాఖామంత్రి కోరగా, ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారు. మార్కెటింగ్ శాఖామంత్రి ఆదినారాయణరెడ్డితో కలిసి సమావేశాలను ఏర్పాటు చేసి మార్కెట్లో అపరాలు, మొక్కజొన్న తదితర పంటలు కొనుగోలు చేసే విషయాన్ని చర్చించాలని సూచించారు. అలాగే సమావేశంలో సాధారణంగా కేంద్రం నుంచి వచ్చే నిధులు, వాటి వినియోగం తదితరాలపై అధికారులను అడిగి వివరాలు తెల్సుకున్నారు. ఐతే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు 1.7 శాతం రాష్ట్రం ఎక్కువగా వాడుకున్నట్లు అధికారులు చెప్పారు.

కొన్ని రాష్ట్రాలు 3 నుంచి 4 శాతం కూడా ఏకంగా నిధులు వాడుకున్నట్లు సమావేశంలో ప్రస్తావన వచ్చింది. మార్చి ఆఖరుకు కేంద్ర ప్రభుత్వ నిధులుపూర్తిగా వినియోగించాలని క్యాబినెట్ అధికారులను ఆదేశించింది. అలాగే సుబాబుల్, యూకలిప్టస్ ధరలు 4,200, 4,400 ఉండగా, ఆధరలకు కొనుగోలు చేయడంలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో వాటి కొనుగోలుపై కూడా వెచ్చించాలని సీఎం సూచించారు. అదే విధంగా మంత్రివర్గ సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు కిందివిధంగా ఉన్నాయి..

విశాఖ, తిరుపతిలలో ఎఫ్ఈసీలు

జీవీఎంసీ (గ్రేటర్‌విశాఖ మున్సిపల్ కార్పొరేషన్) పరిధిలో కుటుంబ వినోద కేంద్రం (ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్-ఎఫ్‌సీ) ఏర్పాటుకు ఎస్పీఐ సినిమాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 33 సంవత్సరాలకు లీజు ప్రాతిపదికన 2.7 ఎకరాలను కేటాయించేందుకు జీవీఎంసీ కమిషనర్‌కు అనుమతి ఇస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. లీజు రూపంలో మొదటి ఏడాది రూ.4.284 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని, ఏడాదికి 5 శాతం చొప్పున లీజు మొత్తాన్ని పెంచేలా ఒప్పందం కుదుర్చుకోనుంది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టును రూ.25 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తి చేసేలా ఒప్పందం కుదుర్చుకోనున్నారు. ప్రాథమికంగా ఏపీ టూరిజం కార్పొరేషన్ (ఏపీటీడీసీ) దీని ఖర్చులను భరించి పర్యాటక ప్రాజెక్ట్‌గా దీనిని నిర్వహిస్తుంది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఎఫ్ఈసీ ఏర్పాటుకు అన్నమయ్య సర్కిల్‌లో 33 సంవత్సరాలకు లీజు ప్రాతిపదికన 3.72 ఎకరాలను ఎస్పీఐ సినిమాస్‌కు కేటాయించేందుకు తుడా వైస్‌చైర్మన్‌కు అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు. లీజు రూపంలో మొదటి ఏడాది రూ.3.265 కోట్లు చెల్లించే విధంగా, ఏడాదికి 5 శాతం చొప్పున లీజు మొత్తాన్ని పెంచేలా ఒప్పందం కుదుర్చుకుంటారు. పీపీపీ పద్ధతిలో 25 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసేలా ఒప్పందం కుదుర్చుకోనున్నారు. 23 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కన్వెన్షన్ సెంటర్, 80 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టులు, వాణిజ్య సముదాయం ఏర్పాటు చేస్తారనీ, 6 మల్టీ ఫ్లెక్స్ స్క్రీన్లతో ఐమ్యాక్స్ థియేటర్, త్రీ స్టార్ల హోటల్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో వారు ప్రతిపాదించిన రూముల కంటే ఎక్కువ సంఖ్యలో రూములను నిర్మించాలని సీఎం సూచించారు. దీని ఖర్చులను కూడా ఏపీటీడీసీనే భరించి పర్యాటక ప్రాజెక్ట్‌గా దీన్ని నిర్వహించనుంది.

42 నాన్ అమృత్ పట్టణాల్లో మౌలిక సదుపాయాలు

ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్‌ల కింద ఏసీఎన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) చేపట్టిన అన్ని ప్రాజెక్ట్‌లకు పబ్లిక్ హెల్త్ మెడికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని సింగిల్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా నియమిస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. 42 నాన్ అమృత్ పట్టణాల స్థానిక సంస్థలతో మౌళిక సదపా యాల సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ వ్యయం రూ.4,188.71 కోట్లకు పరిపాలనా ఆమోదం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.1,116.99 కోట్లు, ఆయా పురపాలక సంస్థలు రూ.465.41 కోట్లు ఖర్చు చేస్తాయని, ఎక్స్‌టెర్నల్ ఏజెన్సీలు రూ.2,066.31 కోట్లు చొప్పున ప్రాజెక్ట్‌కు ఫైనాన్సింగ్ చేస్తాయనున్నాయి. ఆంధ్రప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లై అండ్ సెప్టేజ్ మేనేజ్మెంట్ ఇంప్రూమెంట్ ప్రాజెక్ట్ (ఏపీయూడబ్ల్యూఎస్ఎస్ఎంఐపీ) కింద ఈ ప్రాజెక్ట్ చేపట్టనున్నారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ, ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ను ఏసీఎన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్‌తో వివిధ ఒప్పందాలను చేసుకునే బాధ్యతను అప్పగిస్తూ మంత్రి మండలి తీర్మానించింది.

ఏసీబీలో నూతన నియామకాలు

అవినీతి నిరోధక శాఖలో నూతనంగా 350 పోస్టులు భర్తీ చేసేందుకు, అందులో 300 ఖాళీలను నేరుగా, మిగిలిన 50 ఖాళీలను అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని నిర్ణయించారు. రాజధాని నిర్మాణం, రాష్ట్రంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడం వలన ఎక్కడా అవినీతికి తావులేకుండా చేసేందుకు ఏసీబీని బలోపేతం చేయాలని, జాయింట్ డైరెక్టర్ స్థాయి నుంచి కంప్యూటర్ ప్రోగ్రామర్ వరకు వివిధ స్థాయిల్లో ఈ నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. 350 పోస్టులలో 300 పోస్టులు పోలీసు శాఖ నుంచి, మిగిలిన అవుట్‌సోర్సింగ్‌నుంచి భర్తీ చేస్తారు. నేరుగా భర్తీ చేసే పోస్టులకు సాలీన 23.57 కోట్లు, అవుట్‌సోర్సింగ్ పోస్టులకు 84.36 లక్షలు మొత్తం 24.41 కోట్లు ఖర్చుకానుంది.

కృష్ణా జిల్లా గన్నవరంలోని అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ - సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కోసం కొత్తగా 25 పోస్టులు మంజూరు చేస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఇందులో సీనియర్ సివిల్ జడ్జి, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులున్నాయి. ఈ పోస్టుల భర్తీకి ఏడాదికి 1.46 కోట్లు ఖర్చుకానుంది. శాసనమండలికి డిప్యూటీ సెక్రెటరీ నియమించేందుకు వీలుగా ఒక పోస్టును సృష్టిస్తూ ఆమోదం తెలిపింది. విజయవాడ విద్యాధరపురంలో ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాల ఏర్పాటుకు 92 సెంట్ల భూమిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం, సంచాం గ్రామంలోని 44.97 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి ఉచితంగా అందిస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

మంత్రివర్గం కీలక నిర్ణయాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన క్యాబినెట్ భేటీలో పల కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కాలువ శ్రీనివాసులు తెలిపారు. క్యాబినెట్ భేటీ అనంతరం సచివాలయంలోని ఒకటో బ్లాక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. మంత్రి వర్గ సమావేశం తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించారు. ప్రధానంగా ప్రభుత్వోద్యోగులకు డీఏ, ఏసీబీలో 350 పోస్టుల భర్తీ, పోలవరం ప్రాజెక్టు పనుల్లో కొంత భాగాన్ని నవయుగ ఇంజనీరింగ్ కంపెనీకి అప్పగించడం తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా మార్చి 5 నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయని 8వ తేదీ బడ్జెట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టే విషయంపై చర్చించినట్లు మంత్రి వెల్లడించారు. అదేవిధంగా గన్నవరం కోర్టులో 25 పోస్టుల భర్తీకి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ఆయన మీడియాకు వివరించారు.

జర్నలిజంలో విలువలు పాటించాలి

- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- రాజు నరిశెట్టికి ఎన్ఆర్ చందూర్ జగతి అవార్డు ప్రదానం



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: జర్నలిజంలో విలువలు, ప్రమాణాలు పాటించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. సమాజంలోని స్థితిగతులకు జర్నలిజం దర్పణంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. బుధవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి నివాసంలో ప్రముఖ పాత్రికేయుడు నరిశెట్టి రాజుకు ఎన్ఆర్.చందూర్ జగతి అవార్డు ప్రదానం చేశారు. అనంతరం ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, లోకకళ్యాణం, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జర్నలిజం ఉండాలని అన్నారు. నారదుడే మొదటి జర్నలిస్టు అని అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా జర్నలిస్టులు పోరాటం చేశారని, ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా వార్తలు రాశారని గుర్తుచేశారు. సర్వేజనా సుఖినోభవంతు, వసుధైక కుటుంబం అనే మూలసూత్రంతో భారతీయ సంస్కృతి విలువలు కొనసాగుతున్నాయని అన్నారు. ఎవరో ఒకరు చేసిన పొరపాట్లకు దేశాన్ని అవమానించడం సరికాదని అన్నారు. వ్యక్తిగత అవసరాలకు, వ్యాపార విస్తరణకు మీడియాసంస్థలుపెట్టడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియాకు విశ్వసనీయతే కొలమానమని అన్నారు. పత్రికలు తమతమ అజెండాలకు అనుగుణంగా విరుద్ధ వార్తలు రాస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో పత్రికలపై కొంత నియంత్రణ అవసరమని అభిప్రాయపడ్డారు. అది స్వయం నియంత్రణ మరొకటా చూడాలన్నారు. అయితే పెద్ద కుంభకోణాలు బయటపెట్టిన ఘనత పాత్రికేయులదేనని కితాబిచ్చారు. పత్రికలు పొరపాట్లు అంగీకరించినప్పుడే విశ్వసనీయత పెరుగుతుందన్నారు. సత్యానికి దగ్గరగా సంచలనాలకు దూరంగా మీడియా ఉండాలని సూచించారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలే వారధి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికలేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి కదిలించాల్సిన బాధ్యత మీడియాదేనని అన్నారు. రాజ్యాంగంలో వాక్ స్వాతంత్ర్యం చాలా ముఖ్యమైన హక్కు అని అన్నారు. ఈ హక్కులోనే పత్రికా స్వేచ్ఛ ఇమిడి ఉందని చెప్పారు. అన్ని రంగాలపై ఉన్నట్లుగా మీడియాపైనా విమర్శలున్నాయన్నారు. అయితే పత్రికలే తమకు తాముగా స్వయం నియంత్రణ పాటించాలన్నారు. వృత్తి నిర్వహణలో నైతిక విలువలను పాటించాలని కోరారు. జర్నలిజం గొప్పదని, అందుకే దానిని ఫోర్త్ ఎస్టేట్‌గా అభివర్ణిస్తుంటారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పాత్రికేయులకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని ప్రముఖ పాత్రికేయుడు, అవార్డు గ్రహీత నరిశెట్టి రాజు అన్నారు. భారత్‌లో గౌరీ లంకేష్ తరహాలో అనేక మంది జర్నలిస్టులు టార్గెట్‌గా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో అధ్యక్షుడు మీడియాపై తరుచుగా విమర్శలు చేస్తున్నారని చెప్పారు. మహారాష్ట్ర లో బీజేపీ ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ కు చట్టాలు తేవడం అభినందనీయమన్నారు.

సుందర్ నర్సరీని ప్రారంభించిన ఉప రాష్ట్రపతి



ఢిల్లీలో 90 ఎకరాలలో విస్తరించిన సుందర్ నర్సరీని ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు ప్రారంభించారు. అగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్ వర్క్ చైర్మన్ అగాఖాన్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. సిటీ పార్కుగా పిలవబడే ఈ పార్కు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో చేపట్టారు. అగాఖాన్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ నర్సరీని ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

కిడ్నీ రోగులకు నెలకు రూ.10 వేలిస్తా



ప్రజాసంకల్పయాత్రలో మహిళలతో వైకాపా అధినేత జగన్


ఒంగోలు, ప్రభ న్యూస్ బ్యూరో: తాను అధికారంలోకి వస్తే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు జీవన భృతి అందిస్తానని వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా బుధవారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని తిమ్మపాలెం, చెరువుకొమ్ముపాలెం, కె. అగ్రహారం, పరుచూరివారిపాలెం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వెంగళాపురం వద్ద కనిగిరి నియోజకవర్గంలోకి జగన్ ప్రవేశించారు. తిమ్మాపురం నుంచి పాదయాత్ర ప్రారంభించిన వెంటనే కొండపి నియోజకవర్గానికి చెందిన అనేకమంది మహిళలు ఆయనను కలిసి డ్వాక్రా రుణాలు అందకపోవడంపై వినతిపత్రం సమర్పించారు.

నియోజకవర్గం లోని ఫ్లోరిన్ పీడిత గ్రామాలకు చెందిన ప్రజలు జగన్‌ను కలిశారు. రామతీర్థం నుంచి కందుకూరు నియోజకవర్గంలోని గ్రామాలకు మంచినీరు పైపులైన్ల ద్వారా వెళుతున్నాయని, మధ్యలో ఉన్న కొండపి నియోజక వర్గంలో మాత్రం మంచినీళ్లు దొరకడం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో నాలుగురోజులు పర్యటించే అవకాశం ఉంది.

మనకిది పరీక్షా కాలం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన మంత్రులు, అధికారులను కోరారు. ఏపీ మంత్రివర్గ సమావేశం బుధవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగింది. వివిధ అంశాలను కేబినెట్ భేటీలో భాగంగా లోతుగా స్పృశించిన చంద్రబాబునాయుడు మంత్రులకు, అధికారులకు బాధ్యతలను గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకో బోతున్నామని, ఈ నేపథ్యంలో పెండింగ్ సమస్యలపై దృష్టి సారించి సంతృప్తి రేటును చేరుకోవాలని పేర్కొన్నట్లు సమాచారం. ప్రజాప్రతినిధులుగా, ప్రభుత్వ పరంగా ఎంతగా శ్రమిస్తున్నప్పటికీ చివరగా మార్కులు వేయాల్సింది ప్రజలేననే వాస్తవాన్ని విస్మరించరాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్టీజీ పని విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, క్షేత్రస్థాయిలో కూడా డేటా సేకరణతో పాటు సమర్థ వంతమైన రీతిలో పనిచేసే విధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. అన్ని సమస్యలకు ఆర్టీజీని ఒక అస్త్రంగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్న ముఖ్యమంత్రి, ఆసియాలోనే అతిపెద్ద వీడియో స్క్రీన్ ఏర్పాటు, ఇతర విశేషాలను ఆయన మంత్రులకు, అధికారులకు వివరించారు. ఈ ప్రగతిని అమలులోకి తేవడం ద్వారా ఆధునిక టెక్నా లజీని అందిపుచ్చుకోబోతున్నామని, పేపర్‌లెస్ విధానంతో ఏపీలో పారదర్శకమైన పాలన అందుబాటులోకి రానున్నదని ఆయన గుర్తు చేశారు. ఇందుకోసం అధికార యంత్రాంగం రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఏప్రిల్ నుంచి అమలులోకి తెచ్చే విధంగా సంసిద్ధులై ఉండాలని ఆదేశించారు. కేంద్రం నుంచి వచ్చే సాధారణ నిధులను 1.7 శాతం అధికంగా వినియోగించుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఇది సాధారణమైన విషయమేనని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కొన్ని రాష్ట్రాలైతే రెండు నుంచి నాలుగు శాతం వరకు అధికంగా సాధారణ నిధులను వినియోగించుకున్న సందర్భాలను గుర్తు చేశారు. ఈఏపీ పథకం కింద -65 శాతం తక్కువగా నిధులు వచ్చిన విషయమై ప్రస్తావిస్తూ కేంద్రానికి లేఖ రాసే దిశగా కసరత్తు చేయాలని, కేంద్రానికి వచ్చే నిధులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆఖరిలోగా పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. ధరల స్థిరీకరణకు సంబంధించి 500 కోట్లు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి మార్కెటింగ్ శాఖ మంత్రితో కలిసి సమష్టి నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరారు. అదే విధంగా నాఫెడ్ ద్వారా దినుసులను కొనుగోలు చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శనగలు, మినుములు, కందులు వంటి దినుసులను 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.



భూదార్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

మంత్రివర్గ సమావేశంలో భూదార్ అంశం చర్చనీయాంశంగా మారింది. కొత్తగా అమలులోకి వచ్చిన భూదార్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసే విషయంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి సమావేశంలో పేర్కొన్నట్లు తెలిసింది. దేశంలోనే వినూత్నమైన రీతిలో భూదార్ చట్టానికి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకారం చుట్టామని రైతులకు అందుబాటులో ఉండే విధంగా పలు సంస్కరణలు రెవెన్యూ శాఖ ద్వారా తేవడం జరిగిందని చంద్రబాబు, మంత్రులు, అధికారులతో అన్నారు. దాదాపు 40 నిమిషాల పాటు భూదార్ అమలు, సాంకేతికత, కొత్త టెక్నాలజీ, పని విధానానికి సంబంధించి సాంకేతిక నిపుణులు సత్యనారాయణ అనే అధికారి దాదాపు 45 నిమిషాలకు పైగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డాక్యుమెంటరీ ప్రదర్శనల ద్వారా అందరికీ కేబినెట్ భేటీలో వివరించారు. భూదార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకమైన పథకమని ముఖ్యమంత్రి వివరించారు. రాబోయే కాలంలో సాధికార మిత్ర అత్యంత కీలకమైనదని 12 వేల గ్రామ పంచాయతీల్లో ఒకవైపు లైవ్‌లో భాగస్వాములు అయ్యే విధంగా టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని, 9 వేల గ్రామ పంచాయతీల్లో రెండు వైపుల నుంచి గ్రామస్థులు లైవ్‌లో పాల్గొనే విధంగా వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. ప్రతి నెల 21వ తేదీ సాధికార మిత్ర కోసం కేటాయిస్తున్నట్లు సమావేశంలో చంద్రబాబు వెల్లడించారు.

ఢిల్లీ భేటీపై ప్రస్తావన


23న రాష్ట్ర విభజన అంశాలు, పోర్టులు రాజధాని నిర్మాణం, పోలవరం నిధులు, ఈఏపీ నిధులు, ఇతర పలు అంశాలపై ఢిల్లీలో అత్యున్నత స్థాయి భేటీ జరగబోతుందని ముఖ్యమంత్రి మంత్రివర్గ సహచరులకు తెలియజేశారు. కేంద్ర హోంశాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొంటున్నారని అదే రోజు కేంద్ర ప్రభుత్వం తీసుకునే చొరవను బట్టి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందనే సంకేతాన్ని చంద్రబాబు ఇచ్చారు.

విశాఖ సదస్సు ప్రతిష్ఠాత్మకం

విశాఖలో 24, 25, 26 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య పెట్టుబడుల సదస్సు ఏపీకి ప్రతిష్ఠాత్మకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో సంబంధం ఉన్న మంత్రులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. నేడు అనంతపురంకు కియా మోటార్స్ యాజమాన్యం రాబోతుండడాన్ని కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

బాబు వల్ల రాష్ట్రానికి తీరని నష్టం

- జగన్ సీఎం అయితే ఒరిగేమీ లేదు
- సీపీఐ జిల్లా మహాసభ ప్రారంభోత్సవంలో నారాయణ



చిత్తూరు, ప్రభ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, వైకాపా అధ్యక్షుడు జగన్ సీఎం అయితే రాష్ట్రానికి ఒరిగేదేమీ వుండదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్. కె. నారాయణ అన్నారు. ఆయన బుధవారం సాయంత్రం చిత్తూరులో 22వ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వంలో మిత్ర పక్షమైన తెలుగు దేశం రాష్ట్రాభివృద్ధికి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమైయ్యిందని విమర్శించారు. అలాగే విభజన చట్టంలోని అంశాలు సాధించడంలో కూడా ముఖ్యమంత్రి చొరవ చూపలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజల అందరి నినాదం రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని ప్రత్యేక హోదాతోనే నిరుద్యోగ సమస్య రూపుమాపడానికి విభజన చట్టంలోని అంశాలు సాధించడానికి వీలుంటుందన్నారు. ప్రత్యేక హోదా కోసం సీపీఐ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా పోరాటం చేస్తున్నామని చెప్పారు. తమ పోరాటానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచి ప్రత్యేకహోదా సాధనకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. తిరుపతిలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ఏపీకి ప్రత్యేకహోదా ఇస్తానని వేంకటేశ్వర స్వామి సాక్షిగా చెపి నేడు ఆ మాటే మరిచారని ఎద్దేవా చేసారు. కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు, కార్పొరేట్ సంస్థలకు మేలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రముఖ మద్యం వ్యాపారి విజయ్ మాల్యా, వజ్రాల వ్యాపారి నిరవ్ మోదీ వంటి వ్యక్తులు బ్యాంకులకు వేల కోట్లు రూపాయిలు కుచ్చు టోపి పెట్టి దేశం విడిచి ఇతర దేశాలకు వెళ్తుంటే వారిని ఏమీ చేయలేని అచేతన స్థితిలో వుందని ఆరోపించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ మాట్లాడుతూ దున్నే వాడిదే భూమి అన్న నినాదంతో పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కాగా చిత్తూరు నగరంలో మూడు రోజులు పాటు జరగనున్న సీపీఐ జిల్లా మహా సభలు విజయవంతం చేయాలని కోరుతూ గాంధీ విగ్రహం ఎదుట భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు, నగర కార్యదర్శి నాగరాజన్, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు గన్నవరంలో మంత్రి లోకేష్ పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

అమరావతి, ఆంధ్రప్రభ: కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి లోకేష్ గురువారం శంకుస్థాపన చేయనున్నారు. మినిట్ టు మినిట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 10.30 గంటలకే ఉంగుటూరు గ్రామానికి చేరుకోనున్న మంత్రి అక్కడ రూ.2.40 కోట్లతో నిర్మించనున్న బుడమేరు వంతెనకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 10.55 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి, ఆ తరువాత ఉంగుటూరు చెరువు సుందరీకరణకు భూమి పూజ చేయనున్నారు. ఆతరువాత 11.20 గంటలకు ఆరోగ్య దీప్తి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆప్రాంతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం గ్రామస్థులు, విద్యార్థులతో కలిసి బహిరంగ సభలో పాల్గొంటారు.

హోదాకు టీడీపీ వ్యతిరేకం కాదు

- మంత్రి సోమిరెడ్డి



అమరావతి, ఆంధ్రప్రభ: తెలుగుదేశం పార్టీ ప్రత్యేక హోదాకు వ్యతిరేకం కాదని, హోదాకు మించి కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పడం వల్లే అంగీకరించామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం సూచనల మేరకు 2017 నుంచి 11 రాష్ట్రాలకు హోదా ఉండదని చెప్పడం వల్లే తాము నమ్మామన్నారు. ఆ రాష్ట్రాల ప్రత్యేక రాయితీ హోదాను పొడిగించినందున ఏపీకు కూడా హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హామీలను అమలయ్యేలా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. నోటుకు ఓటు కేసులో సీఎం తప్పేమీలేదని కోర్టు కొట్టివే సిందన్నారు. టీడీపీ ఎంపీలు రాష్ట్రప్రయోజనాల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. వైకాపా లాలూచీ రాజకీయాలు మాని నిజాయితీగా వ్యవహరించాలని హితవు పలికారు.

ఎంపీ విజయసాయిరెడ్డిపై ఆగ్రహం

వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై మంత్రి సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుతోపాటు కళా వెంకట్రావు, యరపతినేని శ్రీనివాసరావు, టీజీ వెంకటేష్‌లపై విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల మండిపడ్డారు. విజయసాయిరెడ్డి తప్పుడు సలహాల వల్లే జగన్ జైలుకు వెళ్లారని విమర్శించారు. జగన్, విజయసాయిరెడ్డి దురాశ కారణంగా 12 మంది ఐఏఎస్ అధికారులు బోనులో నిలబడాల్సిన అగత్యం ఏర్పడిందన్నారు. దేశంలో ఇలాంటి ఘటన ఎక్కడా జరుగలేదన్నారు. విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సోమిరెడ్డి హెచ్చ రించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర పాల్గొన్నారు.

ఉత్కంఠ నడుమ 'టెట్'

• సర్వర్లు మొరాయింపుతో ఇక్కట్లు • ఆఖరి నిమిషంలో హైదరాబాద్‌లో కేంద్రం మార్పుతో ఇబ్బందులు

• మొదటిరోజు మొత్తం 45,298 మంది పరీక్షకు హాజరు • 92.56 శాతం హాజరు నమోదు

• చిన్న చిన్న ఇబ్బందులు మినహా విజయవంతం : ఏపీ టెట్ కన్వీనర్ సుబ్బారెడ్డి



అమరావతి, ఆంధ్రప్రభ : అంతా ఊహించినట్లుగానే అభ్యర్థుల గుండెల్లో టెట్ పరీక్షరైళ్లు పరుగెత్తించింది. తీవ్ర ఉత్కంఠతకు గురిచేసింది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ అభ్యర్థులకు నానా కష్టాలు కలిగించిందంటున్నారు. ప్రభుత్వం ముందస్తు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ రాష్ట్రం లోని పలు చోట్ల అభ్యర్థులు అవస్థపడ్డట్లు సమాచారం. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక పరీక్షా కేంద్రాన్ని ఆఖరి నిమిషంలో మార్చడంతో అభ్యర్థులు పడరానిపాట్లు పడ్డారు.ముందస్తు సమాచారం ఇవ్వకుండానే పరీక్షా కేంద్రాన్ని ఉన్న ఫలంగా మార్చడం వల్ల అభ్యర్థులు వేరే చోట ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి పడిన ఇక్కట్లు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. తొలుత చర్లపల్లిలోని లక్ష్మణ్ ఐటీ అకాడమిలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. అభ్యర్థులంతా ఉదయం 8 గంటల లోపే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నారు. తీరా అక్కడికి వెళ్లిన అభ్యర్థులకు అక్కడి సిబ్బంది షాకింగ్ న్యూస్ చెప్పారు. పరీక్షా కేంద్రాన్ని ఇక్కడి నుంచి హయత్‌నగర్‌లోని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ సెంటర్‌కు మార్చడం జరిగిందని చెప్పడంతో అభ్యర్థులు ఎంతో ఆందోళనకు గురయ్యారు. అక్కడి నుంచి ఆగమేఘాల మీద అభ్యర్థులు హయత్‌నగర్ సెంటర్‌కు పరుగులు తీశారు. దాదాపు 600 మంది అభ్యర్థులు పరీక్షా కేంద్రం మార్పుతో అవస్థపడ్డట్లు సమాచారం. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇలా పరీక్షా కేంద్రాన్ని మార్చడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పరీక్షా గదుల్లోకి సెల్‌ఫోన్లతో సహా ఎటువంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులను అనుమతించలేదు. వాచీలను కూడా తిరస్కరించారు. ఇలా ఉంటే ఆంధ్రాలోని పలు సెంటర్లలో అభ్యర్థులు ఇబ్బందికి గురయ్యారని అంటున్నారు. అనుకున్న సమయానికి కంటే రెండు గంటల ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులకు పరీక్ష సమయంలో కంప్యూటర్ సర్వర్లు మొరాయించడంతో ఇబ్బందిపడ్డారు. అంతేకాకుండా ఆన్‌లైన్‌లో సమాధానాలు రాయాల్సిరావడంతో అవస్థలు తప్పలేదంటున్నారు. కంప్యూటర్ అవగాహన లేని అభ్యర్థుల బాధలు చెప్పనలవికాకుండా ఉన్నాయంటున్నారు. ఈ పరిస్థితి విశాఖ, విజయవాడ, హిందూపురం,తదితర ప్రాంతాల్లో తలెత్తినట్లు తెలిసింది. హిందూపూర్‌లోని పరీక్షా కేంద్రంలో ఉన్న ఫలంగా సర్వర్ మొరాయించడంతో పరీక్ష కొద్ది సేపు నిలిచిందని, తర్వాత యధావిధిగానే కొనసాగినట్లు తెలిసింది. ఇక్కడ కేంద్రం సామర్థ్యానికి మించి అభ్యర్థులను కేటాయించారనే విమర్శలున్నాయి.మొత్తం మీద చిన్న చిన్న ఇబ్బందులు మినహా మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని అధికారులంటున్నారు. బుధవారం పేపర్ 1 పరీక్ష నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒక విడత, మళ్లీ మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5 గంటల వరకు రెండో విడతగా పరీక్ష నిర్వహించారు. ఉదయం పూట జరిగిన పరీక్షకు మొత్తం 24,671 మంది అభ్యర్థులకు గాను 22,369 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. అంటే 90.67 శాతం మంది పరీక్ష రాశారు. అదే విధంగా మధ్నాహ్నం నుంచి రెండో విడత జరిగిన పరీక్షకు 24,267 మంది అభ్యర్థులకు గాను 22, 929 మంది అభ్యర్థులు పరీక్షరాశారు. అంటే 94.49 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. రెండు సెషన్స్‌కు కలిపి మొత్తం 48,939 మంది అభ్యర్థులకు గాను 45,298 మంది పరీక్ష రాశారని ఏపీ టెట్ కన్వీనర్ ఎ.సుబ్బారెడ్డి 'ఆంధ్రప్రభ'కు తెలిపారు. మొత్తం మీద 92. 56 శాతం మంది పరీక్ష రాశారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలను స్కూల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర స్థాయి పరిశీలకులు,జిల్లా విద్యాశాఖాధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్స్ సందర్శించి, పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో పరీక్షా కేంద్రం మార్పు గురించిస్పందించారు. పరీక్షా కేంద్రం మార్పు గురించి ముందుగానే అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందని,ఈ విషయమై వస్తున్న విమర్శల్లో వాస్తవం లేదన్నారు. హిందూపూర్‌లో కూడా ఎటువంటి ఇబ్బంది జరగలేదని, అక్కడ కూడా ప్రశాంతంగా పరీక్షజరిగిందన్నారు.కాగా రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షనిర్వహణకు 190 ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మార్చి 2వరకు కొనసాగనున్న టెట్ పరీక్షలకు మొత్తం 4, 46,833 మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్ 1 పరీక్షను ఈనెల 21 నుంచి 24 వరకు, పేపర్ 2 పరీక్షను 25 నుంచి 28 వ తేదీ వరకు, పేపర్ 3 పరీక్షను మార్చి 1, 2 తేదీల్లో మూడు సెషన్లల్లో నిర్వహించనున్నారు. కృష్ణా జిల్లాలో ఏర్పాటు చేసిన 16 కేంద్రాల్లో టెట్ పరీక్ష విజయవంతంగా జరిగింది.ఉదయం జరిగిన సెషన్‌లో 3124 మందికి గాను 2851 మంది, మధ్యాహ్నం సమయంలో 2961 మంది హాజరయ్యారు. ఉదయం పూట 91 శాతం మంది, మధ్యాహ్నం 95 శాతం మంది పరీక్షరాశారు. మొత్తం 436 మంది పరీక్షకు హాజరుకాలేదు. జిల్లాలో టెట్ పరీక్షను మొదటి రోజు విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. తనతో పాటు పలువురు సిబ్బంది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు.

దుర్గగుడి ఫ్లైఓవర్ వేగం పెంచండి

• మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి, ఆంధ్రప్రభ: కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారని ,సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి,ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్చి 30 నాటి కల్లా పనులు పూర్తి చేసి,రాకపోకలకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేలాది మంది ఈ మార్గంగుండా ప్రయాణిస్తున్నారని, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు.ఈనెల 23న పనులపై గుత్తేదారులు,జాతీయ రహదారులు, ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి,పనులు పూర్తి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించామన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించి, నివేదికలను పరిశీలించి,క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలిస్తున్నామని చెప్పారు. పనులను పరిశీలించిన వారిలో మంత్రితో పాటు ప్రభుత్వ విప్ బుద్దా వెంకన్న, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,సోమా కంపెనీ డైరెక్టర్ రఘు తదితర అధికారులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ ఏపీ కైవసం



అమరావతి, ఆంధ్రప్రభ: సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన స్విమ్మింగ్ విజేతలు, పతకాల గ్రహీతలు ఈనెల 8 నుంచి 12 వ తేదీ దాకా ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు పతకాల పంట క్రీడాకారులు జి సురేష్‌కు 3 స్వర్ణ, ఒక కాంస్యం, మండవ రాధికకు 5 స్వర్ణ పతకాలు, పి. ఈశ్వరరావుకు మూడు స్వర్ణాలు, 3 రజత పతకాలు. జి. రవితేజకు 4 స్వర్ణాలు, 2 రజిత పతకాలు. 3 రజిత పతకాలు, 2 కాంస్య పతకాలను గెల్చుకున్న ఎల్ వేణుబాబు, ఎన్ బాజీకి 2 రజిత పతకాలు, పి. నాంచారమ్మకు ఒక స్వర్ణం, ఒక రజితం, ఒక కాంస్యం. ఎస్.కె ఖాజా మొహిద్దీన్‌కు 4 స్వర్ణాలు, ఒక రజితం రాష్ట్రంలో జల క్రీడలకు ప్రోత్సహిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

హోంశాఖ ముఖ్యకార్యదర్శి చైర్మన్‌గా ఎండీసీసీ ఏర్పాటు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు బహుళ క్రమశిక్షణ సమన్వయ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీకి సభ్య కన్వీనర్‌గా ఏపీ సిఐడి అదనపు డీజీ వ్యవహరిస్తారు. అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్, ఆబ్కారీ శాఖ కమిషనర్ సభ్యులుగా ఉంటారని హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఎ.ఆర్.అనురాధ తెలిపారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు వ్యవహారాల్లో నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబి) ఆయా రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆర్థిక సాయం అందిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాలను నిలువరించడంలో సమర్థవంతంగా వ్యవహరించేందుకు కేంద్ర హోంశాఖ ఆర్థిక సహాయం అందించనుంది. 2019-20 వరకు మరో మూడేళ్ల పాటు ఈ స్కీము కాలపరిమితి పెంచడంతో ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డీజీపీ డాక్టర్ ఎం.మాలకొండయ్య ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆయన లేఖ ఆధారంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలతో తరుచూ సమావేశమై మాదకద్రవ్యాల చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

గ్రూప్ -2 అభ్యర్థుల అప్పీల్‌పై ఏపీపీఎస్‌సీ అథార్టీ తుది తీర్పు

• నిబంధనలు ఉల్లంఘించిన 21 మందిపై చర్యలు

• కొంతమందిపై అనర్హత వేటు

• ఏపీపీఎస్సీ కార్యదర్శి వైవిఎస్‌టి సాయి వెల్లడి

అమరావతి, ఆంధ్రప్రభ : గ్రూప్ -2 సర్వీస్ నోటిఫికేషన్ నెంబర్ 18/2016 కు సంబంధించి 15 -07-2017 న జరిగిన మెయిన్ పరీక్షకు హాజరై, కొన్ని కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు వ్యతిరేకంగా కమిషన్ అథార్టీకి అప్పీల్ చేసుకున్న వారికి సంబంధించిన కేసును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అథార్టీ ఉన్నతాధికారులు బుధవారం సమావేశమై , విచారించారు.ఆనాడు పరీక్షకు హాజరైన అభ్యర్థులకు సంబంధించిన వీడియో పుటేజీని,అప్పీల్ పిటీషన్‌ను కమిషన్ అధికారులు పరిశీలించి,విచారించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కమిషన్‌కు సంబంధించిన పీఎంఇ నిబంధనలను పరీక్షకు హాజరైన కొంత మంది అభ్యర్థులు ఉల్లంఘించారనే అభియోగాలు రుజువుకావడంతో కొంత మంది అభ్యర్థులపై కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించి అప్పీల్‌కు వెళ్లిన 21 మంది అభ్యర్థులపై సత్వర చర్యలకు ఉపక్రమిస్తూ బుధవారం కమిషన్ అథార్టీ అధికారుల ఉన్నత స్థాయి సమావేశం తుది నిర్ణయం తీసుకుంది. అప్పీల్ చేసుకున్న 21 మంది అభ్యర్థుల్లో కొంతమందిని అనర్హులుగా ప్రకటించగా, మరికొందరికి మినహాయింపులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఎంఎస్ అరుణ జ్యోతి,శిలవేరు శ్రీనివాస్‌లను అనర్హులుగా కమిషన్ అథార్టీ ప్రకటించింది. మిగతా అభ్యర్థులకు సంబంధించి డిబార్ గడువును కొంతమందికి ఒక సంవత్సరం పాటు కుదించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు రూ.8 కోట్లు

• ఆమోదించిన ఉన్నత స్థాయి సమావేశం • ప్రమాద కారకులపై కఠినంగా వ్యవహరించాలి • అధికారులకు సీఎస్ ఆదేశం



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాల కొనుగోలుకు రూ.8కోట్లు కేటాయించారు. ఇదే సమయంలో కలెక్టర్ల అధ్యక్షతన ఉండే జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీలకు రూ.2.11 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు శిథిలమైన రోడ్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టి పూర్తి చేయడంతో పాటు వేగ నియంత్రణకు స్పీడ్ గన్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. హోం, ఆర్ అండ్ బి, వైద్య, ఆరోగ్య శాఖ, పంచాయితీరాజ్ అధికారులతో బుధవారం సచివాలయంలోని సీఎస్ ఛాంబర్‌లో కార్యనిర్వాహక సమావేశం జరిగింది. సమావేశంలో సీఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన పక్షంలో భారీ ఎత్తున అపరాధ రుసుము వసూలు చేయాలన్నారు. రాష్ట్రంలో జిల్లాల వారీగా రోడ్డు ప్రమాదాల వివరాలను సంబంధిత అధికారులను సీఎస్ అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, కడప జిల్లాల్లో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు సీఎస్ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మితిమీరిన వేగం కారణంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు సీఎస్ చెపుతూ సంబంధిత చిత్రాలను ప్రదర్శించడం ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించని వారితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల వ్యవహరించి అధికంగా అపరాధ రుసుము వసూలు చేయాలన్నారు. తరుచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో రాష్ట్రప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు ఎ.ఆర్. అనురాధ, నీరబ్ కుమార్ ప్రసాద్, పూనం మాలకొండయ్య, రవాణాశాఖ కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గాలి ముద్దుకృష్ణమనాయుడి సేవలు చిరస్మరణీయం



అమరావతి, ఆంధ్రప్రభ: మాజీ మంత్రి, ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు ప్రజా సంక్షేమానికి, పార్టీ పటిష్టతకు చేసిన సేవలు చిరస్మరణీయమని టీడీపీ రాష్ట్రకార్యాలయం కార్యదర్శి, మాజీ టీడీపీ బోర్డు సభ్యులు ఏ.వి.రమణ పేర్కొన్నారు. ఈనెల 7న అనారోగ్యంతో మృతి చెందిన గాలి ముద్దుకృష్ణమనాయుడి వైకుంఠ సమారాధన సందర్భంగా బుధవారం టీడీపీ రాష్ట్ర నేతలు ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ముద్దుకృష్ణమనాయుడి లాంటి సీనియర్ నేతను కోల్పోవడం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. నీతికి, నిజాయితీకి ప్రతిరూపంగా నిలిచిన ఆయన స్వర్గీయ నందమూరి తారకరామారావు పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డులకు ఎక్కారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణలు వస్తే తృణప్రాయంగా మంత్రి పదవిని వదులుకొని విలువలతో కూడిన రాజకీయాలకు కట్టుబడ్డారని తెలిపారు. నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాతగా నలిచిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నేతలు దారపనేని నరేంద్ర, రాజేష్, ప్రభాకర్, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, మందా వెంకటేశ్వరరావు, గల్లా అరుణ కుమారి, నాని, కరణం వెంకటేష్, పరిటాల శ్రీరామ్, రవినాయుడు పాల్గొన్నారు.

నేడు అనంతపురానికి ముఖ్యమంత్రి

• కియా మోటార్స్ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. రాయలసీమలో ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న కియా మోటార్స్ ప్లాంట్‌కు సంబంధించి ఉదయం 11 గంటలకు రూఫ్‌వర్క్ ఇన్‌స్టాలేషన్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

మంత్రితో చర్చ

కాగా బుధవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లాకు చెందిన రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులుతో మాట్లాడారు. కియా మోటార్స్ కంపెనీ పురోగతిపై ఆరా తీశారు. వేలాది మందికి ఉపాధి లక్ష్యంగా ఏర్పాటవుతున్న కియా మోటార్స్‌కు అన్ని విధాల సహకారం అందించే విధంగా ఇప్పటికే పరిశ్రమల శాఖను, కలెక్టర్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి మరోవైపు జిల్లా మంత్రితోనూ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పనులు ఎక్కడా ఆగకుండా ఆదేశాలిస్తున్నారు. గురువారం జరిగే కార్యక్రమానికి సంబంధించి కూడా మంత్రి శ్రీనివాసులుతో ముఖ్యమంత్రి చర్చించారు. అనంతరం మంత్రి అనంతపురంకు బయలుదేరి వెళ్ళారు. గురువారం జరిగే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర్‌రావు కూడా పాల్గొంటారు. చిత్తూరులో వున్న పరిశ్రమల శాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి బెంగళూరు ద్వారా గురువారం ఉదయం అనంతపురం చేరుకుంటారు.

అర్చకుల సమస్యలపై మంత్రి సానుకూల స్పందన

• మార్చిలో ప్రత్యేక సమావేశం • అర్చకుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి మాణిక్యాలరావు చర్చలు



అమరావతి, ఆంధ్రప్రభ: అర్చకులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరి ష్కారానికి బుధవారం దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సమక్షంలో ఏపీ అర్చక సమాఖ్య ప్రతినిధులతో జరిగిన చర్చల్లో పురోగతి కనిపిం చింది. అర్చక ప్రతినిధులతో చర్చల అనంతరం మంత్రి సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించారు. మార్చి మొదటి వారంలో అధికారులతోను, అర్చక సమాఖ్య ప్రతినిధులతో ప్రత్యేకించి సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి అర్చక సమాఖ్య ప్రతి నిధులకు హామీ ఇచ్చారు. అనంతరం అర్చక సమాఖ్య ప్రతినిధులంతా కలిసి, ప్రభుత్వ సలహాదారుల పరకాల ప్రభాకర్‌ను, ఎమ్మెల్సీ జనార్ధన్‌ను కలిసి, చర్చించారు. వారు కూడా తగు హామీ ఇచ్చారని సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్య దర్శి పి.రాంబాబు విలేకరులకు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అర్చకుల డిమాండ్లు పరిశీలిస్తామని మంత్రి చెప్పారని అన్నారు. జీవోఎంఎస్ నె. 76పై చర్చిం చి,తుది నోటిఫికేషన్ ఇవ్వాలని కోరామన్నారు. అర్చకులకు కనీస ఆదాయంతో సంబంధం లేకుండా కనీస వేతనం ఇవ్వాలని, దేవాదాయ సవరణ చట్టాన్ని అనుస రించి 2014 ఎన్నికల మేనిఫెస్టోలో పాలక పక్షం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరామని ,మంత్రి కూడా సానుకూలంగా స్పందించారన్నారు. గతంలో జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.76కు అనుగుణంగా తుది నోటిఫికేషన్‌ను విడుదల చేయాల ని, ప్రధానంగా జీరో ఆదాయం ఉన్న అన్ని ఆలయాల్లో పని చేస్తున్న అర్చకులకు కనీస వేతనంగా రూ. 15వేలు చెల్లించాలని మంత్రిని కోరామన్నారు. వేతన స్కేలు చెల్లించే ఆలయాల అర్చకులకు ఆన్‌లైన్ పేమెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వలేని అన్ని చోట్ల కనీసం గౌరవ వేతనంగా రూ. 15వేలు ఇవ్వాలని, సెక్షన్ 43 రిజిస్టర్‌లో వంశపారంపర్య అర్చకుల పేర్లు నమోదు చేయాలని, అర్చక సర్వీస్ భూమి వివరాలు ఖచ్చితంగా రాయాలని మంత్రికి వివరించామన్నారు. అరకొరగా సర్వీస్ భూమి ఉన్న చోట్ల అర్చకులకు కనీస వేతనం ముట్టే విధంగా మ్యాచింగ్ అలవెన్స్ మంజూరు, సర్వీస్ ఈనాంలు అనుభవిస్తున్న అర్చకులపేర్లను అనుభవదారులుగా అడంగల్స్, ఇతర రెవిన్యూ రికార్డుల్లో నమోదు, పాస్‌బుక్‌లు ఇవ్వాలని కోరుతున్నామ న్నారు. ధూప,దీప,నైవేద్య పథకం కింద ఎంపిక చేసిన అన్ని ఆలయాలకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని, కొత్తగా వేయి ఆలయాలను ఆ జాబితాలో చేర్చాలని, ఇటువంటి చోట కనీసం రూ. 6వేలు జీతంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ నిధి కార్యకలాపాలను అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థికపరమైన చిక్కులు, అకాల మరణాలు సంభవించి నిరాశ్రయులైన అర్చక కుటుంబాలను నిబంధనలతో సంబంధం లేకుండా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య కోరుతుందన్నారు. మంత్రి మాణిక్యాలరావుతో జరిగిన చర్చల్లో అర్చక సమాఖ్య రాష్ట్రప్రధాన కార్యదర్శి అగ్నిహోత్రం ఆత్రేయబాబు, కార్యదర్శి టి.అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారని చెప్పారు.

మంత్రి మాణిక్యాలరావు సైకిల్ సవారీ

దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి పైడి కొండల మాణిక్యాలరావు బుధవారం సాయంత్రం సచివాలయం లో సైకిల్‌పై చక్కర్లు కొట్టారు. స్మార్ట్ బైక్ స్టాండ్ నుంచి ఉద్యోగులతో కలిసి మంత్రి సచివాలయ ప్రాంగణంలో సైకిల్ సవారీ చేశారు. మంత్రి మాణిక్యాలరావు సైకిల్ తొక్కడాన్ని సందర్శ కులు వింతగా వీక్షించారు.



తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని గోసంగి వీర వెంకట సత్యనారాయణ కుమారుడు (ఐదు నెలల బాలుడి) కాలేయ మార్పిడి చికిత్స కోసం రూ. 15 లక్షలు మంజూరు చేసిన సీఎం

సీఆర్డీఏ పూలింగ్ అక్రమాల్లో అన్నీ అనుమానాలే

• ఆపరేటర్‌తో సరిపెడ్తారా... అధికారులపై ఆరా లేదా..? • సాగుతున్న విచారణ, సోమవారం నాటికి నివేదిక! • ఎవర్నీ వదలబోమన్న కమిషనర్ శ్రీధర్

అమరావతి, ఆంధ్రప్రభ: భూమి లేని వ్యక్తి పేరును భూసమీకరణ రైతుల జాబితాలో చేర్చి కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడినవారిపై చర్యలకు సీఆర్డీఏ అధికారులు సంశయిస్తున్నారా.. ఈ వ్యవహారంలో కేవలం కంప్యూటర్ ఆపరేటర్‌ని సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకుంటారా..? ఎప్పుడో పూర్తి కావాల్సిన విచారణ కార్యక్రమం జాప్యానికి కారణాలేమిటి..? ఇవన్నీ అనుమానాలే..సిఆర్డీఏలో జరిగిన ఈ కుంభకోణంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్ అని విషయం తెలిసిందే. అమరావతి రాజధాని నిర్మాణం కోసం వేలాది ఎకరాల భూములను రైతులు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగిస్తే, రైతులకు కేటాయించాల్సి వచ్చిన ప్లాట్లలో జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రి సంబంధిత అధికారులపై మండిపడ్డారు కూడా.. భూమి ఇవ్వని వారికి ప్లాట్ల కేటాయింపుపై నిజాలనిగ్గు తేల్చేందుకు గాను విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగారు. సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ నేతృత్వంలో విచారణ ప్రారంభం అయింది. విచారణ అధికారిగా అదనపు కమిషనర్ షణ్మోహన్‌ను నియమించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారు. బోగస్ పూలింగ్ కుంభకోణానికి పాల్పడిన పఠాన్‌గౌస్‌ఖాన్‌ని తుళ్లూరు పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ కేసులో సిఆర్డీఏ కంప్యూటర్ ఆపరేటర్ సందీప్, అతనికి సహకరించిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. ఇంకా ఈకేసులో బాధ్యులు ఎవరన్నది విచారణ జరుపుతున్నామని మాత్రమే పోలీసులు చెబుతున్నారు. సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఈ అక్రమాలపై ఏపీసీఆర్‌డీఏ అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్‌ను విచారణ అధికారిగా నియమించామని గతంలోనే చెప్పారు. ఇది జరిగి దాదాపుగా రెండు వారాలు కావస్తున్నా.. ఇంకా విచారణ ఏ దశలో ఉందో చెప్పేందుకు కూడా అధికారులు నిరాకరిస్తున్నారు. విచారణ పూర్తయ్యాక బాధ్యులపై క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుందని అధికారులు చెప్పినా విచారణ క్రమాన్ని మాత్రం బహిర్గత కానీయక పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేశారు. సిఆర్డీఏ అధికారుల అంతర్గత పరిశీలనలో ఈ కుంభకోణం వెలుగు చూసింది. లోతుగా జరిపిన పరిశీలనల కంప్యూటర్ ఆపరేటర్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో రికార్డులు తారుమారు జరిగినట్లుగా గుర్తించామని సంబంధిత ఆపరేటర్ సందీప్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు చేపట్టామని మాత్రం అధికారులు తెలిపారు. అయితే అక్రమాలకు బాధ్యులు ఎవరైనదీ విచారణలో తేలుతుందని దీనికి బాధ్యులైన అధికారులపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కమిషనర్ అప్పట్లోనే ప్రకటించారు. ఈ భూమి రికార్డుల్లో లేదని కంప్యూటర్‌లోనే మార్పులు చేయడం జరిగిందని, 30 రోజుల్లో చేయాల్సిన ప్రాసెస్‌ను ఒకే రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల్లోగా పూర్తి చేసి రికార్డుల్ని తారుమారు చేయడం జరిగిందన్న అంశం ప్రాథమిక విచారణలో తేలింది కూడా. బోగస్ పూలింగ్ కుంభకోణానికి పాల్పడిన పఠాన్ గౌస్‌ఖాన్ పేరు రెవెన్యూ రికార్డుల్లో లేదు. ఈ కుంభకోణంలో డిప్యూటి కలెక్టర్, డిప్యూటి తహశీల్దార్, కాంపిటెంట్ అథారిటీ ఏవరి పాత్ర ఉన్నా విచారణలో బయట పడుతుందని, బాధ్యులపై కఠిన చర్యలుంటాయని అధికారులు తెలిపారు. రాజధానిలో 30 సార్లు లాటరీ తీసి కోరినన్ని సార్లు ట్రయల్ వేసి చివరగా ఫైనల్ రన్‌లో ఎంతో పారదర్శకంగా 59 వేల ప్లాట్లు రైతులకు కేటాయించింది. బోగస్ పూలింగ్ కుంభకోణంలో కొందరు డిప్యూటీల పాత్ర ఉండవచ్చన్న అనుమానాలు ఉండనే ఉన్నాయి. కేవలం కం ప్యూటర్ ఆపరేటర్ మాత్రమే ఈ నేరం చేశాడన్న ప్రచారాన్ని ఎవరూ నమ్మడం లేదు. అయితే అధికారుల పాత్రను విచారణ అధికారి నిర్ధారిస్తారా..? అన్నది సందిగ్ధంగా ఉన్నా విచారణను సోమవారం నాటికి పూర్తి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే విషయమై విచారణ అధికారి షణ్మోహన్‌ను ఆంధ్రప్రభ బుధవారం సాయంత్రం సంప్రదించగా సోమవారం నాడు తన నివేదికను అందచేస్తానని తెలిపారు. విచారణ నివేదికలో అంశాలను, అధికారుల పాత్ర గురించి మాత్రం వ్యాఖ్యానించేందుకు ఆయన నిరాకరించారు.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

గురువారం 22 ఫిబ్రవరి 2018

ఒకే ట్రిబ్యునల్ సాధ్యమేనా?

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయ భావస్ఫూర్తిని పెంపొందించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమే. సైన్యంలో ఒకే ర్యాంకు-ఒకే పెన్షన్ విధానాన్ని అమలు జేసినట్టే, దేశమంతటా ఒకే పన్ను విధానాన్ని (వస్తు, సేవా పన్నును) తీసుకుని వచ్చారు. దానిపై ఎన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు దేశంలో అన్నినదులకూ ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు చేసేందుకు కసరత్తును పూర్తి చేశారు. నదులన్నింటికీ ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు వల్ల వివాదాలు తేలికగా పరిష్కారం అవుతాయా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాలు స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి కొనసాగుతున్నాయి. 1956లో రాజ్యాంగంలోని 262అధికరణం కింద అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. మన దేశంలో అపార జలరాశి ఉన్నప్పటికీ, రాష్ట్రాల మధ్య వివాదాల కారణంగా గరిష్ఠ స్థాయిలో జలవనరులను వినియోగించుకోలేని దుస్థితి మొదటి నుంచి కొనసాగుతోంది. ఉత్తరాదిన గంగ, యమున, సట్లెజ్, రావి, బియాస్ నదీజలాల పంపిణీ రాష్ట్రాల మధ్య వివాదాల కారణంగా సక్రమంగా సాగడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇరవై ఏళ్ళ పాటు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్సే అధికారంలో ఉన్నప్పటికీ, ఈ వివాదాలను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయకపోవడం వల్లనే ఈ వివాదాలు మరింత ముదిరి గడ్డు సమస్యలుగా తయారయ్యాయి. యమునా నదిలో నీటివాటా కోసం హర్యానా, ఢిల్లీల మధ్య హోరాహోరీగా పోరు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాగే, దక్షిణాదిన కర్నాటక, తమిళనాడుల మధ్య కావేరీజలాల వివాదం దశాబ్దాలుగా ఇరు రాష్ట్రాల్లో హింసను సృష్టిస్తోంది. కర్నాటక, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రులు నిజలింగప్ప, కామరాజ్ నాడర్‌లు ఇరువురూ కూడా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా వ్యవహరించిన వారే. కేంద్రంలో అధికారాన్ని చెలాయించినా, వారు ఏకాభిప్రాయానికి రాకపోవడంవల్లనే కావేరీ జలాల వివాదం అప్పట్లో పరిష్కారం కాలేదు. ఆ వివాదం దశాబ్దాలుగా మంటలు రేపుతోంది. మొదట్లో నదీ జలాల వివాదాల పరిష్కారానికి ఒకే ట్రిబ్యునల్ ఉండేది.తర్వాత ఆయా నదుల పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల మధ్యవివాదాలు ఎన్నటికీ పరిష్కారం కాకపోవడంతో నదుల వారీగా ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ని ఏర్పాటు చేయడం వల్ల గోదావరి జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు 1969 ఏప్రిల్‌లో ట్రిబ్యునల్ ఏర్పాటైంది. మహారాష్ట్ర, అవిభక్త ఆంధ్రప్రదేశ్, కర్నాటక మధ్యప్రదేశ్‌ల మధ్య వివాదాన్ని పరిష్కరించడం కోసం ఏర్పాటు చేశారు. ఇప్పుడు తెలంగాణ, చత్తీస్‌గఢ్‌లు కూడా చేరాయి. గోదావరి ట్రిబ్యునల్ 1980లో తొలి తీర్పు ఇచ్చింది. కృష్ణా జలాల వివాద పరిష్కారానికి తొలి ట్రిబ్యునల్ 1969 ఏప్రిల్‌లో ఏర్పాటైంది. కృష్ణా ట్రిబ్యునల్ 1976లో తీర్పు ఇచ్చింది. అదేమాదిరిగా నర్మద,రావి బియాస్, సట్లెజ్,యమునలకు కూడా వేర్వేరు ట్రిబ్యునల్స్ ని ఏర్పాటు చేశారు. వాటికి చైర్ పర్సన్‌గా రిటైర్డ్ హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించేవారు. వీరంతో అనుభవం ఉన్న వారైనప్పటికీ, రాష్ట్రాల మధ్య రాజకీయ పరమైనవైరుధ్యాల వల్ల వివాదాలు ఎప్పటికీ అపరిష్కృతంగానే మిగిలి పోతున్నాయి. ఉదాహరణకు కర్నాటక, తమిళనాడులలో కావేరీ జలాల వివాదం రాజకీయ పార్టీల మధ్య పెను సవాల్‌గా తయారైంది. అవి ప్రతిష్టకు పోవడం వల్ల కూడా వివాదాలు పరిష్కారం కావడం లేదు. తమిళనాడులో ద్రవిడ పార్టీల ప్రాభవం పెరిగిన తర్వాత నదీ జలాల పంపిణీ వివాదాన్ని ఓట్ల రాజకీయంగా మారింది. ఉభయ డిఎంకెలు ప్రజల భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని రాజకీయంగా పై చేయి సాధించడం కోసం కావేరీ జలాల సమస్యను ప్రధాన ఆయుధంగా ఉపయోగించుకోవడం మొదలు పెట్టాయి. కృష్ణజలాల వివాదం మొదటి నుంచి ఉన్నప్పటికీ, మాజీ ప్రధాని దేవెగౌడ ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో పెరిగి పెద్దదయింది. ఆల్మట్టి ఎత్తు పెంచే విషయంలో ఆయన ఆంధ్రప్రదేశ్‌ని సంప్రదించకపోవడం వల్ల వివాదం ముదిరింది. అలాగే, నారాయణ్‌పూర్ డ్యాం విషయంలో కూడా దేవెగౌడ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరిగింది.మహారాష్ట్రతో గోదావరి జలాల వివాదం శ్రీరామ్ సాగర్‌పై మహారాష్ట్ర అభ్యంతరాలతో ప్రారంభమైంది. మహారాష్ట్రలో బాబ్లీ వద్ద నాందేడ్ జిల్లాలో తాగు నీటి అవసరాల కోసమని చెప్పి కట్టిన ఆనకట్టపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలు తెలిపింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు మహారాష్ట్రతో జరిపిన చర్చలు ఫలించడం వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం దశాబ్దాలుగా పరిష్కారం కాకపోవడానికి పొరుగు రాష్ట్రా ల నుంచి అభ్యంతరాలే కారణం. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పోలవరాన్ని నిర్మించేందుకు కేంద్రంహామీ పడింది.నదుల వారీగా ట్రిబ్యునల్స్ ఉండటం వల్ల వివాదాలు పరిష్కారం కాకపోగా మరింత ముదురుతున్నాయనడానికి 14ఏళ్ళుగా బ్రజేష్ ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకోలేకపోవడమే నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టుపట్టి పట్టిసీమను పూర్తి చేశారు. దీని వల్ల కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఆయకట్టు స్థిరీకరణ అయింది. ఈ ప్రాజెక్టులో తెలంగాణ నీటి వాటా కోరుతోంది. ట్రిబ్యునల్స్ ఉన్నా వాటి తీర్పులు రావడంలో ఆలస్యం కావడం ఒక ఎత్తు అయితే, అవి ఇచ్చిన తీర్పులు అమలు జరగకపోవడం మరో ఎత్తు. రాజకీయ పార్టీలు నదీ జలాల సమస్యను ప్రజల అవసరాలు, ప్రాంతాల సౌలభ్యాలను దృష్టిలో ఉంచుకుని కాక, అమీతుమీ తేల్చుకోవడానికి ఈ వివాదాలను ఉపయోగించుకుంటున్నాయి. వీటి వల్ల ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పదులు,వందల కోట్లనుంచి వేల కోట్ల వరకూ ఎగబాకుతోంది.అందుకు పోలవరమే నిదర్శనం. వాస్తవానికి వర్షాకాలంలో, వరదల సమయంలో నీరు పల్లమెరుగు అనే రీతిలో లక్షలాది క్యుసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న రాష్ట్రాలు ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రాజకీయాల చక్రభ్రమణంలో చిక్కుకుని విలవిలాడుతున్నాయి.నదీ జలాలు వృధా కారాదన్న ఉద్దేశ్యంతోనే నదుల అనుసంధానం అంశాన్ని మళ్ళీ తెరమీదికి తెచ్చారు. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రతిపాదనపై కొంత అధ్యయనం జరిగింది. మళ్ళీ కొత్త ప్రతిపాదనను ప్రస్తుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెరమీదికి తెచ్చారు.అయితే, దానికి ఆదిలోనే తెలుగు రాష్ట్రాల నుంచి అభ్యంతరాలు వ్యక్తంఅయ్యాయి. బహుశా నదుల వారీగా ట్రిబ్యునల్స్ ఉండటం వల్లనే అభ్యంతరాలువస్తున్నాయన్న ఉద్దేశ్యంతోనే ఒకే ట్రిబ్యునల్ ప్రతిపాదనను కేంద్ర మంత్రి మేఘ్వాల్ ప్రస్తావించి ఉండవచ్చు. ఏ ప్రతిపాదన అయినా, పరీవాహక రాష్ట్రాల ఆమోదంతో చేస్తే సక్రమంగా, సజావుగా అమలు జరుగుతుంది.

మంచి మాట

మనిషి చర్యలను కొంతవరకు మార్చవచ్చు
కానీ, మనిషి స్వభావాన్ని మార్చడం
సాధ్యం కాదు.
-అబ్రహాం లింకన్

జైట్లీయే అసలు జెర్క్!



- పెంటపాటి పుల్లారావు
రాజకీయ విశ్లేషకులు, న్యూఢిల్లీ
ppr193@gmail.com

వారం రోజులు అంటే రాజకీయాల్లో చాలా ఎక్కువ సమయం.. యాభై ఏళ్ళ క్రితం బ్రిటిష్ ప్రధాన మంత్రి హెరాల్డ్ విల్సన్ అన్న మాట ఇది. కాల పరీక్షకు ఈ వ్యాఖ్య నిలబడింది. ఇందుకు అనుగుణంగానే అనూహితీతమైన పరిణామాలకూ ఒక సూత్రం ఉంది. మీరొక ఫలితాన్ని ఆశించి పనిచేస్తే.. అందుకు వ్యతిరేకమైన ఫలితం మీకు ఎదురుకావచ్చు. 2019 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గుజరాత్ ఎన్నికల ఫలితాల అనంతరం కొద్దిపాటి అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఫలితంగా ప్రతి పరిణామాన్నీ ఆసక్తిగా గమనించాల్సి వస్తోంది. నిర్ణయాలకు ఫలితాలు ఊహాతీతంగా ఎలా ఉంటాయోననే అంశాన్ని అనూహతీత పరిణామాల సూత్రాన్ని ఆపాదించుకోవచ్చు. రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఒకటి ఊహించి కార్యక్రమాలు చేపడతారు. ఫలితాలు మాత్రం అందుకు వ్యతిరేకంగా ఉండవచ్చు. 2018 జనవరి ఒకటో తేదీ నుంచి రాజకీయం చాలా వేగంగా మారిపోతోంది. బడ్జెట్ సమర్పించిన నాటి నుంచి ఉప ఎన్నికలు, గుక్కతిప్పుకోలేని రాజకీయ కార్యక్రమాలు, ఇలా ఊహలకు అందనంత వేగంగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

1) బడ్జెట్ సమావేశాలు: తాజా బడ్జెట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజాకర్షణీయంగా రూపొందిస్తారని ప్రతి ఒక్కరూ భావించారు. ఎన్నో రాయితీలు లభిస్తాయనీ, ముఖ్యమైన అంశాలను స్పృశిస్తారనీ, తప్పుడు విధానాలను సరిదిద్దుకుంటారనీ ఊహించారు. వీటిలో ఏ ఒక్కటీ కాలేదు. మెగా హెల్త్ పాలసీ ఒక్కటే అసాధారణమైన ప్రతిపాదనగా బడ్జెట్‌లో కనిపించింది. రైతులకు కనీస మద్దతు ధర అంశంలో కొన్ని రాయితీలను కల్పించింది. రైతులకు సంబంధించి పొలాల్లో సంక్షోభాన్ని పరిష్కరించే చర్యలు చేపట్టలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించారు. ఆ సమస్యలను గురించి చర్చించడానికి ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకూ నిపుణుల సమావేశాన్ని నిర్వహించారు. పునరాలోచించి, రైతులకు ఏం చేయగలమో మేథోమథనం చేయాలన్నారు. రైతుల అంశంలో బడ్జెట్ విఫలమైందని సంకేతమిచ్చారు. రాజకీయంగా అరుణ్‌జైట్లీ బడ్జెట్ ఎంత సంక్షోభాన్ని సృష్టించిందీ తెలుసుకోవడానికి ఇదొక సంకేతం మాత్రమే.

2) పార్లమెంటులో మోడీ: పార్లమెంటులో ప్రతిపక్షం ప్రధాని మోడీని ఎగతాళి చేసి, ఆయన ప్రతిష్టను తగ్గించాలని తీవ్రంగా ప్రయత్నించింది. ఎంపీలు ప్రధాన మంత్రిని దూషిస్తుంటే.. ఆ సన్నివేశాలను దేశమంతా చూస్తుంది. సహజంగానే అది ప్రధాని ప్రతిష్టను మసకబారుస్తుంది. ప్రసంగించడానికి నరేంద్ర మోడీ లేచి నిలబడినప్పుడు ఆయన్ను పదేపదే అడ్డుకున్నారు విపక్ష సభ్యులు. వారిపై ఆధిపత్యం సాధించడానికి మోడీ ప్రసంగించిన తీరు, కనబరిచిన ఆత్మ విశ్వాసం ఆయన ప్రతిష్టను పెంచాయి. ఆయన ప్రసంగించిన తీరు, ఆ మాటల్లో ప్రదర్శితమైన ఆత్మ విశ్వాసం 2019 ఎన్నికల్లో తమదే గెలుపన్న సంకేతాన్ని పంపింది. ఓ మహిళా ఎంపీ నవ్వు విని ప్రధాని గద్దిస్తూ ప్రతిస్పందించిన తీరు యావద్దేశాన్నీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆ సమయంలో ఆయన ఆ ఎంపీ ఎంతసేపు నవ్వితే అంతసేపు నవ్వేలా ఆమెను అనుమతించడంటూ రాజ్యసభ చైర్మన్‌ను మోడీ కోరారు. ఆ నవ్వు తనకు రామాయణం సీరియల్‌ను జ్ఞప్తికి తెస్తోందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజస్థాన్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమి పాలైనప్పటికీ పార్లమెంటులో మోడీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించుకున్నారు.

3) రిపబ్లిక్ డే ఉత్సవాలకు సాధారణంగా ఒక అతిథినే ఆహ్వానిస్తారు. ఈసారి మాత్రం అసాధారణంగా తొమ్మిది మంది ఆసియాన్ దేశాల అధినేతలను పిలిచారు. ఆ ఉత్సవం ఆసాంతం అత్యద్భుతంగా సాగింది. ఈ చర్య చైనాకు ఓ స్పష్టమైన సందేశాన్ని పంపింది. ఈ దేశాలన్నీ చైనాతో ఏదో ఒక రకంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నవే. ఈ దేశాలను గణతంత్ర దినోత్సవానికి ఆహ్వానించడం దేశానికి పెద్ద ఆశ్చర్యకరమైన పరిణామం.

4) బ్యాంకు కుంభకోణాలు, బడ్జెట్, ఆర్థిక మంత్రిత్వ శాఖ: భారత దేశానికి ఓ గొప్ప ఆర్థికవేత్త లేదా రాజకీయ పరిజ్ఞానమున్న నిపుణుడు దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖకు నేతృత్వం వహించాల్సిన అవసరముందని గడిచిన రెండు నెలల అనుభవం తెలియజేస్తోంది. గడిచిన కాలంలో ఈ శాఖకు ఎవరైనా సరిపోయేవారు. రక్షణ శాఖను అత్యంత కీలకంగా భావించేవారు. ప్రస్తుత తరుణంలో బ్యాంకులో నిల్వ, ఆర్థిక ప్రగతి అనే



రెండు అంశాలు మీకెన్ని ర్యాకెట్లున్నాయన్న దానికంటే ముఖ్యంగా మారాయి. డబ్బుంటే ఏ ఆయుధాన్నైనా కొనవచ్చు. ఎటువంటి భారీ సైన్యాన్నయినా సమకూర్చుకోవచ్చు. సౌదీ అరేబియాలో వేలాదిమందున్న పాకిస్తానీ, బంగ్లాదేశీ బృందాలు రక్షణకు ఉపయోగపడుతున్నాయి.

అవి ఆ దేశ రాజు, ప్రభుత్వానికి రక్షణగా నిలుస్తున్నాయి. బ్యాంకుల్లో కుంభకో ణాలూ, అధ్వాన్నంగా ఉన్న బడ్జెట్టూ, కొనసాగు తున్న రైతులసంక్షోభం, జిఎస్టీవైఫల్యాలు అరుణ్ జైట్లీ ఆ శాఖకు తగడనే అంటున్నాయి. జైట్లీ గొప్ప పార్లమెంటేరియనే కాక మంచి రాజకీయవేత్త కూడా. ఢిల్లీ రాజకీయాలలో ఎవరినైనా తోసి రాజనగలరు. భారత ఆర్థిక వ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్ళను ఆయన సమర్థంగా ఎదుర్కొనలేకపోతున్నారు. నరేంద్ర మోడీకి ఇదే పెద్ద బలహీనతగా పరిణ మించింది. ఈ అంశంలో జైట్లీ ప్రతిష్ట అత్యంత దారుణంగా పడిపోయింది.

5) ఆంధ్ర ప్రదేశ్‌లో చిక్కుముడి:

బడ్జెట్ అయిన వెంటనే బీజేపీ ప్రభుత్వం నుంచి తప్పుకోవాలనే ఒత్తిళ్ళు చంద్రబాబుపై పెరుగుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ అంశంలో తన అసంతృప్తిని బహిరంగంగానే ప్రకటించారు. తమ పార్టీ ఒక తీవ్రమైన అడుగు లేదా నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిక కూడా చేశారు. బీజేపీతో అనుబంధాన్ని తెంచుకుంటామని చెప్పడమే ఆ హెచ్చరిక సారాంశం. బాబు స్వరం మారిన తరువాత టీడీపీ ఎంపీలు పార్లమెంటులో గళమెత్తడమే కాక, నిరసనలు కూడా తెలియజేయడం ప్రారంభించారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలూ ఇస్తున్నారు. ఇది బీజేపీ ఆశ్చర్యం కలిగించిన అంశం. చంద్రబాబుకు తాము తప్ప ప్రత్యామ్నాయం లేదని బీజేపీ భావిస్తూ వచ్చింది. ఢిల్లీలో తననెవరూ పట్టించుకోకపోవడంతో తన ప్రాధాన్యత తగ్గిందని చంద్రబాబు గ్రహించారు. భారీ నిధులు తెచ్చుకుంటే తప్ప ఆయన ప్రస్తుత పరిస్థితుల్లో 2019 ఎన్నికలకు ప్రజల ముందుకు వెళ్ళలేరు. అందుకనే ఆయన మార్చి 5న హెచ్చరిక జారీ చేశారు. మోడీ ప్రభుత్వం నుంచి తనకు పనులు కావాలనీ, లేకుంటే తీవ్రమైన నిర్ణయం తీసుకుంటాననీ తేల్చిచెప్పారు. భారతీయ జనతా పార్టీతో అనుబంధాన్ని తెంచేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించుకున్నట్లే. ఏదో అద్భుతం చోటుచేసుకుంటే తప్ప, బాబు ఆ నిర్ణయం నుంచి వెనక్కి రారు.

6) బీజేపీకి ఏపీ నుంచి రాజకీయ సవాళ్ళు: తన పార్టీ ఎంపీలు సైతం ఏప్రిల్ 5న రాజీనామాలు చేస్తారని ప్రకటించి, వైయస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి వాతావరణాన్ని మరింత వేడెక్కించారు. ఆంధ్రప్రదేశ్‌కు రాయితీలు కల్పించాల్సిందేననీ, ప్రత్యేక హోదాను ప్రకటించాల్సిందేననీ ఆయన డిమాండ్ చేస్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డి విసిరిన ఈ సవాలు తెలుగుదేశం పార్టీకి సూటిగా తగిలింది. ఆ పార్టీ ఎంపీలు కూడా రాజీనామాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. టీడీపీ మార్చి 5వ తేదీన గడువుగా విధించడంతో వైయస్ఆర్ కాంగ్రెస్ మరో అడుగు ముందుకేసింది. మోడీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతానని వెల్లడించింది. టీడీపీకి ఈ అంశంలో ప్రతిపక్ష వైయస్ఆర్ కాంగ్రెస్‌తో కలవక తప్పని స్థితి కలిగింది. స్థూలంగా చూస్తే, బీజేపీ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ప్రధాన సమస్యగా నిలిచింది.

పరిణామాలెలా ఉంటాయి:


ఎ) నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే జోన్ ఇస్తున్నట్లు ప్రకటించడం, మరిన్ని నిధులు కేటాయించడం చేస్తే, టీడీపీని సందిగ్ధంలో పడేస్తుంది. ఇవి సరిపోతాయా లేదా అనేదే ఆ సందిగ్ధత. రాజకీయ పార్టీలన్నీ ప్రతిష్టగా భావిస్తున్న రైల్వే జోన్‌ను బీజేపీ ప్రభుత్వం మంజూరు చేస్తే ఆ పార్టీకి ఎంతో ఊరట కలిగినట్లే. ఇదే కనక వాస్తవ రూపం దాలిస్తే బీజేపీకి వ్యతిరేకంగా చేసిన హెచ్చరికలు నిష్ఫలంగా మారిపోతాయి.

బి) బీజేపీ తదుపరి సవాలు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు. కీలక నిర్ణయం తీసుకోవడానికి ఆ ఎన్నికల ఫలితాలు వచ్చే వరకూ తెలుగు దేశం పార్టీ వేచి ఉంటుంది. బీజేపీకి ఈ ఎన్నికలు కీలకమైనవి. 2013 ఎన్నికల్లో 224 స్థానాలకు బీజేపీ 40 మాత్రమే గెలుచుకోగలిగింది. ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకున్నా అంతకంటే ఎక్కువ స్థానాలలో తప్పనిసరిగా గెలుపొందాలి. కర్ణాటకలో బీజేపీ ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందా లేదా అనేది తేల్చుకోవడానికే టీడీపీ వేచి చూస్తోంది. బీజేపీ ఓడితే, పొత్తును టీడీపీ విడిచిపెడుతుంది.. గెలిస్తే కొనసాగుతుంది.

2014లో ఆంధ్ర ప్రదేశ్ అంశమే ఎన్నికల్లో ప్రధాన అంశమైంది. 2019లో సైతం అదే కాబోతోంది. ఆంధ్రప్రదేశ్ చిన్న రాష్ట్రమైనా పెద్ద అంశంగానే తెరపై ఉంటుంది. బీజేపీ తెలివిగా వ్యవహరించి, పావులు కదపకపోతే ఇబ్బందికరంగానే పరిణమిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ పురోగమనం

రాష్ట్రవిభజనతరువాత 16వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఎవరికీ అన్యాయం జరగకుండా తన పరిపాలనా అనుభవంతో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధివైపు ముందుకు తీసుకెళుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతోంది. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఉపాధి హామీ నిధులను ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న సబ్ ప్లాన్ నిధులు పంచాయితిరాజ్ శాఖ వద్దనున్న 14 న ఆర్థిక సంఘం, ఎస్.ఎఫ్.సి. నిధులతో అనుసంధానం చేసి పలు మౌలిక సదుపాయాలను కల్పించింది. ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 70 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. పెరిగిపోతున్న నగరీకరణ కారణంగా స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడమే గగనమైంది. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అధికారం చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు సురక్షిత నీటిని అందించాలనే దృఢ సంకల్పంతో సుజల స్రవంతిని ప్రారంభించారు. ఈ పథకం కింద స్వచ్ఛమైన నీటిని తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ సులభవంతంగా ఉండేందుకు గ్రామాలకు పటిష్టమైన రహదారులను నిర్మించి వైద్యవిద్య, వ్యాపార సంస్థలకు చేరటానికి సౌలభ్యంగా ఉండేందుకు రవాణా వ్యవస్థను మెరుగుపరచింది. పంచాయతీరాజ్ ఆధీనంలో బి, సీసీ రహదారులు 24,671 కిలోమీటర్లు, మెటల్ రహదారులు 10,129 కిలోమీటర్లు, గ్రావెల్, మెటల్ రహదారులు 44,278 కిలోమీటర్లు పూర్తయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత సిమెంటు రహదారులు 35767 కిలోమీటర్లు పూర్తయింది. 2014-17 రహదారులకు ఖర్చు పెట్టిన వ్యయం రూ.248 కోట్లు. నిర్మించిన రహదారుల పొడవు 4860 కిలోమీటర్లు దీని వల్ల 2381 గ్రామాలు లబ్ది పొందాయి. 2017-18 సంవత్సరం నందు రూ.2వేల కోట్లతో 6 వేల కిలోమీటర్ల సిమెంటు రహదారుల నిర్మించడమే లక్ష్యంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుంది. స్వచ్ఛ భారత్ యొక్క లక్ష్యాలను సాధించడానికి రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర మిషన్‌ను ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలను ప్రారంభించిన తరువాత 22.51 లక్షల కుటుంబాలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం



ద్వారానే ఇప్పటివరకు పారిశుద్ధ్య శాతం 31 శాతం నుండి 65 శాతానికి పెరిగింది. 4,950 గ్రామపంచాయతీలు 5,978 గ్రామాలను బహిరంగ మల విసర్జన రహిత పంచాయతీలు / గ్రామాలుగా ప్రకటించారు.

గ్రామీణ కుటుంబాలకు ఏడాదిలో కనీసం వంద రోజుల వేతన ఉపాధి హామీ మరియు సుస్థిర జీవనోపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి గ్రామాలుగా పెంపొందించడానికి రాష్ట్రగ్రామీణ అభివృద్ధి శాఖ చతుర్ముఖ వ్యూహం ద్వారా ముందుకు సాగుతోంది. ఈ పథకం ద్వారా 46 లక్షలకు పైగా కుటుంబాల్లోని 1.16 కోట్ల వేతన దారులు లబ్ధి పొందుతున్నారు. వీరిలో షెడ్యూల్డ్ కులాల వారు 24 శాతం, షెడ్యూల్డ్ తెగలవారు 11.7 శాతం 11.7 శాతం వెనుకబడిన తరగతులవారు 49.2 శాతం కాగా, మొత్తం వేతన దారుల్లో 54 శాతం మహిళలుండడం విశేషం. 2006లో ప్రవేశ పెట్టిన ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రూ.11886 కోట్ల వేతన రూపంలో రూ.4985 రియల్ మరియు పరిపాలనా రూపంలో మొత్తం రూ. 16871 కోట్లు ఖర్చు చేసినప్పటికీ రాష్ట్రంలో సుస్థిరమైన ఆస్తులను కల్పించలేకపోయారు. ఈ పథకాన్ని కేవలం ఉపాధి పథకంగా మాత్రమే ఉపయోగించుకొని చట్టంలో కల్పించబడిన అనుసంధాన ప్రక్రియపై (కాన్వెర్జన్స్) అవగాహన లేమితో ఈ పథకం ద్వారా ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా జరగాల్సిన పూర్తిస్థాయి అభివృద్ధిని విస్మరించారు. చట్టంలో వేతనాల రూపంలో చెల్లించే వ్యయంలో 2/3 వంతు సొమ్మును మెటీరియల్ రూపంలో అదనంగా వినియోగించుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ అవగాహనా రాహిత్యం వల్ల రూ.3216 కోట్లు నిధులను సద్వినియోగం చేసుకోవటంలో విఫలం చెంది తద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాలను నాటి ప్రభుత్వాలు కల్పించలేకపోయాయి. 8 సంవత్సరాలలో ఒక్క అంగన్‌వాడి భవనం కూడా నిర్మించలేదు. 2014లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిధులు లేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ చంద్రబాబు అపారమైన అనుభవంతో చట్టం ద్వారా కల్పించబడిన నిధులను పూర్తిగా వివిధ శాఖల అవసరాలకు అనుసంధాన ప్రక్రియలో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఈ మూడున్నర సంవత్సరాల్లో రూ.9622 కోట్ల ద్వారా నిధులు, వేతనాల రూపంలో రూ.7250 కోట్ల మెటీరియల్ మరియు పరిపాలన ఖర్చు రూపంలో మొత్తం 16878 నిధులను సమర్థవంతంగా వినియోగించుకోగలిగాం. గ్రామీణ మౌలిక వసతులను కల్పించుటలో దేశానికే తలమానికమయ్యాము. కేవలం మూడున్నర సంవత్సరాల్లోనే 3655 అంగన్‌వాడి భవనాలను పూర్తి చేశాం. అలాగే 1628 గ్రామపంచాయతీ భవనాలను పూర్తి అయ్యాయి. గ్రామీణ కుటుంబాల అభివృద్ధి కోసం ఇంటింట మరుగుదొడ్లు, పక్కా నివాస గృహాలు, ఇంకుడు గుంతలు, పెరటి మొక్కల పెంపకం, కంపోస్టు గుంతలు, పండ్ల తోటల పెంపకం, నైపుణ్య శిక్షణ వంటి ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో చేపట్టి దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. ఉపాధి హామీ పథకంలో వాడవాడలా చంద్రన్న బాట పేరుతో రాష్ట్రంలో 2013 -2014 వరకు 1111.8 కిలోమీటర్లు సిమెంటు రోడ్లు వేశారు. రూ.448.7 కోట్లు ఖర్చు పెట్టారు. 2014- 15 13,132 పూర్తికాగా, రూ.3149 కోట్లు ఖర్చైంది.

- అనగాని సత్యప్రసాద్
రేపల్లె ఎమ్మెల్యే

రెండో రాజధానిగా హైదరాబాద్

భారతదేశంలోని 29వ రాష్ట్రమైన తెలంగాణా రాజధాని హైదరాబాద్‌ను భారతదేశ 2వ రాజధానిగా కేంద్రం గుర్తించి, జూన్‌లో జరిగే వర్తకుల సమావేశాలు, డిసెంబర్‌లో జరిగే సమావేశాలను పార్లమెంట్ సభ్యులతో నిర్వహించాలి. భారత దేశంలోని 29 రాష్ట్రాల ప్రజలు హైదరాబాద్‌లో ఏ బాదరబందీ లేకుండా జీవిస్తుండడం, హైదరాబాద్‌లో దొరికే బిర్యాని ఘుమఘుమలు భారతదేశంలోని ఏ రాష్ట్రంలో దీని రుచి (ప్యారడైజ్) ముందు బలాదూర్. హైదరాబాద్‌లో ఫేమస్ చార్మినార్, ట్యాంక్‌బండ్, న్యూజెర్సీ (అమెరికా) రాష్ట్రంలాగా హైదరాబాద్ సిఎం గారి పరిపాలనలో మెరిసి స్వర్ణమైంది. హైదరాబాద్ మినీ ఇండియాగా దేశంలోనే పేరుగాంచింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ బొల్లారంలో రాష్ట్రపతి నిలయం, రవీంద్ర భారతి, ఆర్థిక పరంగా రిజర్వ్ బ్యాంక్ సైఫాబాద్‌లో ఉంది. మొగలుల కాలం నాటి చారిత్రక కట్టడాలతో హైదరాబాద్ బాగుంటుంది, రాష్ట్ర

విభజనపై కేంద్రం ఏర్పాట్లు చేసిన శ్రీకృష్ణ కమిషన్ సూచించిన ప్రతిపాదనల్లో రెండో రాజధానిగా హైదరాబాద్ పేరు రావడంపై దేశ ప్రధాని మోడీ గారు గత నవంబర్‌లో జరిగిన డబ్ల్యుటిఓ సదస్సులను కేంద్రం హైదరాబాద్‌లో నిర్వహించడం ద్వారా హైదరాబాద్ ప్రపంచ దేశాలకు పేరుగాంచింది. హైదరాబాద్‌లో తెలుగువారు 46 లక్షల మంది ఉంటే 72 లక్షల మంది ప్రజలు 29 రాష్ట్రాలవారు, ఇందులో విదేశీయులు ఉన్నారు. హైదరాబాద్ భారతదేశ 2వ రాజధానిగా చేస్తే ఎంపిలకు పార్లమెంటు సమావేశాలలో చలితో, వర్షాలతో వాతావరణం ఏ ఇబ్బంది లేకుండా ఉంటుంది. రాష్ట్రపతి గారు హైదరాబాద్‌ను 2వ రాజధానిగా గుర్తించాలని దేశ ప్రధాని మోడీగార్ని కోరుతున్నాను.

-కోలిపాక శ్రీను,
బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా

ఇబ్బంది పెట్టవద్దు

ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థులంతా బహుశ్రద్ధగా, పట్టుదలగా పాఠ్యాంశాలను పునర్విమర్శ చేసుకొనే సమయం, ఉదయం 4 గంటల నుండి రాత్రి వరకు ప్రణాళికలు వేసుకొని, తదనుగుణంగా పరీక్షకు చదువుకునే సమయం. ఈ సమయంలో విద్యుత్ కోతలు వద్దు. పరీక్షలు ముగిసేదాకా ప్రతిపల్లె, పట్టణం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేటట్లు చూడాలి. అలాగే తల్లిదండ్రులు పెద్దల బాధ్యత ఎంతోఉంది. విద్యార్థుల స్థాయిని మించి మరీ ఎక్కువ మార్కులు లేదా గ్రేడులు లక్ష్యాలుగా పెట్టి, రాకపోతే దండన ఉంటుందని హెచ్చరించి, అనవసరమైన ఒత్తిడి తేవద్దు. మంచి ప్రోత్సాహంతో చదివించాలి. పెద్దలు తాము రోజూ వీక్షించేటివి కార్యక్రమాలను త్యాగం చేసి, టివిల నోళ్ళు మూయించాలి. అనవసరమైన పనులు చెప్పవద్దు. వారి ఆహార విషయంలోనూ శ్రద్ధవహించాలి. శీతల పానీయాలు, జంక్‌ఫుడ్స్, అనారోగ్య కారకాలైన ఆహారానికి దూరంగా ఉంచాలి. ఆరోగ్యకరమైనవే తినిపించాలి. నిపుణుల సలహాలు, సూచనలతో తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు, గ్రేడులు తెచ్చుకునేలా చూడాలి.

-సరికొండ శ్రీనివాసరాజు
వనస్థలిపురం

చదువుల ఖజానా

ఏదైనా నేర్చుకోవాలన్న తపన మనిషిలో ఉంటే, ఆర్థిక పరిస్థితులు, సామాజిక స్థితిగతులు అడ్డురావనటానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నిలువెత్తు నిదర్శనం.కృషిఉంటే మనుషులు రుషులవుతారన్న నానుడి ఆయన విషయంలో అక్షరసత్యంఅయింది. బాల్యంలో పుస్తకాలు చదవాలనే పట్టుదలే ఆయన్ని విద్యాశాఖ మంత్రిని చేసిందని పలువురు అభిప్రాయపడుతుంటారు. అది కూడా దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా నియమితులు కావటం విశేషం. బాల్యంలో ఆయన బడికెళ్ళలేదు. తండ్రి వద్దనే విద్యనభ్యసించారు. పాఠశాల వైపు వెళ్ళని ఆ బాలుడు, ఖిలాఫత్ ఉద్యమంలో పాల్గొన్నారు. సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్న అతడు, కాలక్రమంలో గొప్ప స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపు పొందాడు. పరభాషలపై వ్యామోహంతో పర్షియన్, అరబిక్, ఉర్దూ భాషలు పుస్తకాలు కొనేవారు. వాటిని క్షుణ్ణంగా చదివేవారు. గణిత శాస్త్రం, యునానీ వైద్య శాస్త్రంతోపాటు, మతపరమైన గ్రంథాలు కూడా చదివి అవగాహన పెంచుకొన్నారు. పదిహేడవ ఏటనే లాల్ హిలాల్ (చంద్రవంక) అనే ఉర్దూ పత్రికను కూడా ప్రారంభించారు. ఆ పత్రిక ద్వారా స్వాతంత్ర్య భావాలను ప్రేరేపించటానికి, ప్రచారం చేయటానికి ప్రయత్నించారు. ప్రజలకు నచ్చే విధంగా, ప్రజలు మెచ్చే విధంగా

నేడు మౌలానా ఆజాద్ వర్ధంతి

లాల్ హిలాల్‌ను తీర్చిదిద్దారు. 1915లో ఆల్ బలఘ్ మరో కొత్త వారపత్రికను ప్రారంభించారు. ఆ పత్రిక కూడా ప్రభుత్వ నిషేధానికి బలైంది. అంతేకాదు, భారత రక్షణ చట్టం కింద ఆయన్ని అరెస్టు చేశారు. తొలిరోజుల్లో ముస్లింలీగ్‌కి కూడా ఆయన దూరంగానే ఉన్నారు. మహమ్మదీయులకు వ్యతిరేకులైన బెంగాలు తీవ్రవాదులతో కలిసి ఆయన పనిచేశారు కూడా. ఆల్ బలఘ్ మాత, అహమ్మద్ అరెస్టు విషయాలు మహాత్మాగాంధీ చెవిన పడ్డాయి. గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి రాకముందే అహమ్మద్ అరెస్టు జరిగింది. దేశంలోని రాజకీయ పరిస్థితులను గాంధీజీ ఆకళింపు చేసుకొంటున్న దశలో అహమ్మద్ విషయం గాంధీజీకి చేరింది. అహమ్మద్ విధి విధానాలు గాంధీజీకి నచ్చాయి. జైలుకెళ్ళి అహమ్మద్‌ను కలవటానికి కూడా సిద్ధమయ్యారు.. గాంధీ ఆయన్ని కలవటానికి గాంధీ ప్రయత్నాలు ఫలించలేదు. ఆతర్వాత గాంధీజీ మాటల పట్ల విశ్వాసం పెంచుకొన్న అహమ్మద్ క్రమక్రమంగా కాంగ్రెస్‌కి దగ్గరయ్యారు. భారత జాతీయ ఉద్యమ చరిత్రలో ప్రముఖ పాత్ర వహించారు. 1942లో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.

-దాసరి ఆళ్వారస్వామి
9393818199

కమల్ కొత్తపార్టీ

● నాయకుడిని కాను..కార్యకర్తను ● చంద్రబాబు నా హీరో ● పార్టీ పేరు.. పతాకం ఆవిష్కరించిన కమల్



మదురై, తమిళనాడు: అభిమాన జనసందోహం మధ్య నటుడు కమల్‌హాసన్ మక్కల్ నీది మయ్యమ్(ప్రజా న్యాయ వేదిక) రాజకీయ పార్టీని బుధవారం ఇక్కడ ప్రారంభించారు. అలాగే ఏకతా శక్తిని ప్రతిబింబించే పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నేను మీ నాయకుడిని కాను. మీ ఉపకరణాన్ని... ఈ సమూహం నాయకుల సమూహం అని పార్టీ పేరును ప్రకటించడానికి కొద్ది క్షణాల ముందు సభికులను ఉద్దేశించి కమల్‌హాసన్ అన్నారు. ఈ పార్టీ పుట్టింది మీకోసం.. ప్రజల కోసం అని అభిమానుల కోలాహలం మధ్య తెలిపారు. ఇది ఒక్క రోజు వేడుక కాదు. ఇది మనందరికి ఒక జీవన పథంగా మారనుంది. ఈ విషయాన్ని మనమందరం గుర్తుంచుకోవాలి అని ఆయన అన్నారు. మీపై అతి పెద్ద బాధ్యత ఉంది. మీరు పథ నిర్ణేతలుగా అవతరించాలి అని అనుచరులను ఉద్దేశించి కమల్ హాసన్ పిలుపునిచ్చారు. నేను సలహాలు ఇచ్చే నాయకుడిని కాను. మీ సలహా వినే ఒక కార్యకర్తను అని ఆయన అన్నారు.పార్టీ పేరు ప్రకటించిన తర్వాత కొద్దిసేపటి తర్వాత జన సందోహం హర్షధ్వానాల మధ్య పార్టీ పతాకం అత్యంత నాటకీయంగా ఆవిష్కృతమైంది.

తెలుపు రంగు నేపథ్యంగా కలిగిన పతాకంపై ఆరు చేతులు కలిసికట్టుగా ఉన్నాయి. వాటిలో మూడు చేతులపై ఎరుపురంగు ఛాయామాత్రంగా ఉంది. మిగిలిన మూడు చేతులు తెలుపు వర్ణాన్ని సంతరించుకున్నాయి. వాటి మధ్య నక్షత్రాన్ని పోలిన నలుపు రంగు నేపథ్యంలో ఒక నక్షత్రం ఉంది. తమిళనాడులో తెలుపు, నలుపు రంగులకు రాజకీయ ప్రాముఖ్యత ఉంది. ఆ వర్ణాలు రాష్ట్రంలో అతిపెద్ద పార్టీలైన అన్నాడిఎంకె, డిఎంకె పతాకాల్లో ఉన్నాయి. ఛాయామాత్రంగా ఉన్న వర్ణాలను ద్రవిడ భావజాలానికి ఒక సూచికగా చూడవచ్చు.

తెల్ల చొక్కా, నల్ల ప్యాంటు ధరించిన కమల్ హాసన్ చిరునవ్వుతో అభిమానుల వైపు బొటనవేలును విజయ చిహ్నంగా చూపుతూ వేదిక మీదకు వచ్చారు. ఆయన మద్దతుదారులు ఆయన సినిమాల్లో ఒకటైన నమ్మవరే(మనవాడు) అని రాసి ఉన్న బ్యానర్లను, నాళై నమదే(రేపు మనదే) అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. పార్టీ పేరు ప్రకటనకు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నేత సోమనాథ్ భారతి, రైతు నాయకుడు పి.ఆర్.పాండియన్, తదితరులు వేదికను అలంకరించిన వారిలో ఉన్నారు.

కమల్‌కు ఓటెయ్యండి:కేజ్రీవాల్

కమల్‌హాసన్ కొత్త పార్టీకి ఓటు వేయడం ద్వారా అవినీతికర అన్నాడిఎంకె, డిఎంకె పార్టీలను విసిరివేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తమిళనాడు ప్రజలకు పిలుపునిచ్చారు. కమల్ పార్టీ ఆవిర్భావ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమిళనాడు ప్రజలు డిఎంకె, అన్నాడిఎంకె పార్టీలను అవతలకు పారేసి కమల్ హాసన్‌ను అధికారంలోకి తీసుకురావడాన్ని నేను చూస్తాను అని ఆయన అన్నారు. అవినీతి కావాలనుకుంటే డిఎంకె, అన్నాడిఎంకె పార్టీలకు ఓటెయ్యండి. పాఠశాలలు, ఆసుపత్రులు, నీరు, కరెంటు కావాలనుకుంటే కమల్ హాసన్‌కు ఓటెయ్యండి అని ఢిల్లీ సీఎం సూచించారు.తమిళనాడు ప్రజలకు రికార్డు బద్దలు కొట్టి కమల్‌హాసన్‌కు ఓటు వేసే అవకాశం ఇప్పుడు వచ్చిందని కేజ్రీవాల్ అన్నారు.ఆంగ్లంలో క్లుప్తంగా సాగిన ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని సభికుల సౌకర్యార్థం నిర్వాహకులు అక్కడికక్కడే తమిళంలోకి అనువదించి వినిపించారు.

కేరళ సిఎం వీడియో సందేశం

కమల్ హాసన్ ప్రారంభించిన పార్టీ లౌకికవాదం, ప్రజాస్వామ్యం, బహుత్వవాద సమాజ విలువలను నిలబెట్టాలని కేరళ ముఖ్య మంత్రి పినరయి విజయన్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశాన్ని సభలో ప్రదర్శించారు. కమల్ రాజకీయ అరంగేట్రం రాష్ట్ర రాజకీయ వేదికను సుసంపన్నం చేస్తుందని కేరళ సిఎం ఆకాంక్షించారు.కమల్ హాసన్ మరికొద్ది గంటల్లో సభాస్థలికి చేరుకుంటారనగా అక్కడే ఏర్పాటు చేసిన అతిపెద్ద ఎల్ఇడి స్క్రీన్ పెనుగాలులకు కుప్ప కూలిపోయింది. అయితే ఘటనలో ఎవ్వరూ గాయపడలేదని పోలీసులు తెలిపారు.

కలామ్ నివాసంలో కమల్

గొప్పదనం నిరాడంబరమైన ఆరంభాల నుంచి వస్తుంది అని నటుడు కమల్ హాసన్ అన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ నివాసాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి కుటుంబ సభ్యులు కమల్‌కు సాదర స్వాగతం పలికారు. కలామ్ సోదరుడు మహమ్మద్ ముత్తుమీరన్ లెబ్బాయి మరియు క్కయర్‌తో కమల్ క్లుప్తంగా ముచ్చటించారు. పెయికరుంబు వద్ద కలామ్ స్మారకం వద్ద ఆయన నివాళులర్పించారు.

చంద్రబాబు నా హీరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రి తనకు ఫోన్ చేసి మాట్లాడారని కమల్ హాసన్ తెలిపారు. విధానాల వెల్లడికి బదులుగా ప్రజా సంక్షేమ పథకాల జాబితాను రూపొందించాలని తనకు సూచించారని చెప్పారు. రాజకీయాల్లో తాను అభిమానించే హీరోల్లో చంద్రబాబు ఒకరని తెలిపారు.

కమల్‌కు చంద్రబాబు అభినందన

తమిళనాడులో రాజకీయ పార్టీని స్థాపించిన ప్రసిద్ధ సినీ నటుడు కమల్‌హాసన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ మేరకు ఆయన బుధవారం కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. ప్రజాసేవలో సమర్థవంతంగా రాణించాలని పేర్కొన్నారు. ప్రజాసేవలోకి రావాలని కమల్ హాసన్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని చంద్రబాబు పేర్కొన్నారు.

హవాయి చెప్పులవాళ్లు కూడా... ఆకాశయానం చేయాలి

● బుందేల్‌ఖండ్‌కు ప్రధాని వరాలు ● 20వేల కోట్లతో రక్షణ కారిడార్ ● 2.5 లక్షల ఉద్యోగాల కల్పన ● యూపీ పెట్టుబడుల సదస్సులో మోడీ



లక్నో: ఉత్తర్ ప్రదేశ్‌కు ప్రధాని మోడీ భారీ నజరానా ప్రకటించారు. అత్యంత వెనకబడిన ప్రాంతమైన బుందేల్ ఖండ్ అభివృద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయన్నారు. బుదేంల్ ఖండ్ అభివృద్ధి కోసం రూ. 20వేల కోట్లతో రక్షణ పరిశ్రమ కారిడార్‌ను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఈ పరిశ్రమ ద్వారా బుందేల్ ఖండ్ లోని 2.5 లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఉత్తర్ ప్రదేశ్ పెట్టుబడిదారుల సదస్సు -2018 ను ప్రారంభించిన ప్రధాని... యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి బాటలో పయనిస్తోందని కితాబిచ్చారు.ఉత్తర్ ప్రదేశ్ డిఫెన్స్ కారిడార్‌ను ఆగ్రా, అలహాబాద్,లక్నో,కాన్పూర్,ఝాన్సీ, చిత్రకూట్‌ల మీదుగా విస్తరించనున్నట్లు ప్రధాని స్పష్టం చేశారు. లక్నోలో రెండు రోజుల పాటు జరగనున్న పెట్టుబడుల సదస్సు ద్వారా ఉత్తర్ ప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులు రాబట్టాలని అక్కడి ప్రభుత్వం యోచిస్తోంది. వివిధ కంపెనీలతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా యూపీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కూడా పెంచవచ్చని భావిస్తోంది. యూపీలో ఉన్న వనరులు పెట్టుబడులకు ఎంతో అనుకూలమని ప్రధాని గుర్తు చేశారు. యోగి విధానాలు,ప్రణాళికలు, పనితీరు యూపీ ప్రజల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడతాయన్నారు.

యోగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రతికూలతలు తొలగిపోయాయని.. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే తమ జీవితాలు మరింతగా బాగుపడతాయని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. యోగి ప్రభుత్వం వచ్చిన తర్వాత యూపీలో ఎన్నో మార్పులు వచ్చాయి.. ఆ మార్పులన్నీ కళ్లకు కనిపిస్తున్నాయి. విలువలు పాటించే ప్రభుత్వం సద్గుణమైన పాలన ఎంతో ముఖ్యమైనది. పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోంది.యూపీ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈలు ఎంతో కీలకం. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్నది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలే. యూపీలో సుమారు 50 లక్షల ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి. ఇటీవల కాలంలో మహారాష్ట్రతో ఉత్తర్ ప్రదేశ్ వ్యాపార, వాణిజ్య రంగాల్లో పోటీపడుతోంది. ట్రిలియన్ డాలర్లే లక్ష్యంగా రెండు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఇలాంటి పోటీ తత్వం ఉద్యోగ,ఉపాధి అవకాశాలను మరింతగా పెంచుతుంది. ఇలాంటి వాతావరణం వల్ల సహకార సమాఖ్య వ్యవస్థ ప్రేరణతో ముందుకుసాగుతోంది. యూపీలో ఇథనాల్, బయోఫ్యూయల్ ల శాతం ఎక్కువ కాబట్టి ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో క్లీన్ ఎనర్జీ సమస్యకు చక్కని పరిష్కారం లభిస్తుంది. యూపీలో టూరిజం రంగం ఆర్థికాభివృద్ధిలో ఎంతో కీలకం.

పెట్టుబడులకు టూరిజం అనుకూలం

యూపీ ప్రకటించిన నూతన టూరిజం పాలసీ ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నా.ఎకో టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని... బాత్ రూమ్ స్లిప్పర్లు వేసుకునే వారు కూడా విమానాల్లో ప్రయాణించాలన్నదే తన కోరిక అని మోడీ చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి 11 నూతన విమానాశ్రయాలను తీసుకువచ్చేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని.. పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే.. బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే ద్వారా ఆయా ప్రాంతాలు చాలా తక్కువ కాలంలో అభివృద్ధి చెందుతాయన్నారు.కేంద్ర బడ్జెట్ లో పేర్కొన్నట్లుగా దేశంలో నెలకొల్పే రెండురక్షణ పరిశ్రమ కారిడార్లలో ఒకటి చెన్నై - బెంగళూరు మధ్య నెలకొల్పనున్నట్లు ఈ నెల ప్రారంభంలో ప్రకటించిన కేంద్రం..మరో కారిడార్‌ను బుందేల్‌ఖండ్‌లో ఏర్పాటుచేయ నుంది. చెన్నై- బెంగళూరు మధ్య ఏర్పాటు చేయబోయే డిఫెన్స్ కారిడార్ కోయంబత్తూర్ మీదుగా సాగనుంది. ఇందులో పలు ఇండస్ట్రియల్ క్లస్టర్లను కూడా ఏర్పాటు చేస్తారు.

నేడు ఈశాన్య రాష్ట్రాల్లో మోడీ ప్రచారం

మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దగ్గరపడుతున్న వేళ బీజేపీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఇప్పటికే బీజేపీ కీలక నాయకులంతా ఈశాన్యా రాష్ట్రాల్లో ను చుట్టేస్తున్నారు. ఈనెల 27న ఈ రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కమల వికాసం కోసం మోడీ ప్రయత్నాలు చేస్తున్నారు. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్ రాష్ట్రాల్లో అధికార పీఠాన్ని అధిష్టించిన బీజేపీ నాగా లాండ్, మేఘాలయలోనూ అదే దూకుడును ప్రదర్శించేందుకు తహతహలాడుతోంది.

నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. నాగా లాండ్ రాజధాని కొహిమాకు 360 కి.మీ దూరంలో ఉన్న ట్యూన్‌సాంగ్‌లో బీజేపీ నిర్వహించే ఎన్నికల ర్యాలీలో మోడీ పాల్గొంటారు. ట్యూన్‌సాంగ్ జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్న నేపథ్యంలో వాటన్నింటినీ తమ ఖాతాలో వేసుకోవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోం ది.

గారడీల మోడీ... ప్రజలకు బురిడీ!

● 'మన్‌కీబాత్'లో స్కామ్‌లపై మనసు విప్పండి ● ప్రధానిపై రాహుల్ తీవ్ర విమర్శలు



బీజేపీ, మోడీయే లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్న రాహుల్..కేంద్రంలోని బీజేపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. మేఘాలయ ఎన్నికల్లో గెలుపుకోసం బీజేపీ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తుంటే తాము ప్రజలనే నమ్ముకున్నామన్నారు.

జొవాయ్/ షిల్లాంగ్: కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మ్యుజీషియన్ మోడీ ప్రజా స్వామ్యాన్ని మాయం చేస్తునారని విమర్శలు చేశారు. నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వాళ్లు బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన విదేశాలకు పారిపోతుంటే మోడీ వాటిని కంటితుడుపుగా భావిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ గొప్ప గారడీ ఇమేజ్ తో బతుకుతున్నారు. తన గారడీలతో ఉన్నవి లేనట్లుగా..లేనివి ఉన్నట్లుగా మార్చేస్తున్నారు. ఇలా చాలా గారడీలు చేశారు. విజయ్ మాల్యా, లలిత్ మోడీ, నీరవ్ మోడీ లాంటి మోసగాళ్లు బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి భారత్ నుంచి మాయమై విదేశాల్లో ప్రత్యక్షమౌతున్నారు. భారత దేశ చట్టాలను తుంగలో తొక్కి పారిపోతున్నారు. మోడీజీ కూడా త్వరలో తన గారడీతో భారత్ నుంచి ప్రజాస్వామ్యాన్ని కూడా మాయం చేస్తారు. అని మేఘాలయలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మోడీపై విమర్శలు గుప్పించారు.మూడుసార్లు మేఘాలయలో అధికారాన్ని కైవశం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మరోమారు విజయం కోసం తహతహలాడుతోంది.ఈనెల 27న మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రం మొత్తాన్ని చుట్టేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో

ఆ స్కామ్‌లపై మన్‌కీ బాత్‌లోనైనా మాట్లాడండి


పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కాం, రాఫెల్ ఒప్పందంపై తాను ఎన్ని విమర్శలు చేసినా ప్రధాని మోడీ స్పందించడం లేదని రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ప్రతీ నెల చివరి ఆదివారం తన మనసులోని భావాలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమంలోనైనా ఆ స్కాంలపై ప్రధాని నోరు విప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. గత నెల తాను ఇచ్చిన సలహాను మోడీ మరిచారని..కనీసం ఈనెలలో నిర్వహించే మన్ కీ బాత్‌లోనైనా ..నీరవ్ మోడీ 22వేల కోట్ల బ్యాంక్ లూటీ, 58వేల కోట్ల రాఫెల్ ఒప్పందంపై మాట్లాడాలని అన్నారు. ఈ స్కాంల గురించి ప్రధాని నోటినుంచి వెలువడే మాటల కోసం దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని రాహుల్ గుర్తు చేశారు.

24 నుంచి రాహుల్ కర్నాటక పర్యటన

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలోనూ రాహుల్ గాంధీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. బస్సుయాత్రతో ఇప్పటికే కేడర్ లో నూతనోత్తేజాన్ని నింపి..ప్రజలకు చేరువైన రాహుల్... మరోసారి అధికారమే లక్ష్యంగా ఈనెల 24 నుంచి మూడ్రోజుల పాటు కర్నాటకలో పర్యటించనున్నారు. బెల్గాం, విజయపుర, బగల్‌కోట్, ధావాడ్ జిల్లాల్లో రాహుల్ పర్యటన కొనసాగనుంది. ముంబై- కర్నాటక ప్రాంతాల్లోనే రాహుల్ మూడ్రోజుల పర్యటన సాగుతుందని ఏఐసీసీ కార్యదర్శి మాణిక్యం టాగూర్ తెలిపారు. ఈ జిల్లాల్లోనూ రాహుల్ బస్సు యాత్ర నిర్వహించే అవకాశముందన్నారు.

రోబో 'సోఫియా' మాటలకు

షారుఖ్ ఫిదా



ముంబై : బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ రోబో హ్యూమనియోడ్ సోఫియా మాటలకు ఫిదా అయి పోయాడు. షారుఖ్ అభిమానుల జాబితాలో సోఫియా కూడా చేరిపో యింది. హ్యూమనియోడ్ ప్రతీ అక్షరం, పదం అచ్చం తనలాగే అను కరిస్తున్నదని చెప్పుకొచ్చారు. హైదరా బాద్‌లో జరుగుతున్న వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (డబ్ల్యుసీఐటీ)లో నిర్వహించిన ప్రశ్నావళిలో సోఫియా, తన ఫేవరెట్ హీరో షారుఖ్‌ఖాన్ అని చెప్పుకొచ్చింది. హాంకాంగ్‌కు చెందిన హన్సన్ రోబొటిక్ కంపెనీ సోఫియాకు ప్రాణం పోసింది. తన అభిమానుల ఖాతాలో సోఫియా కూడా చేరిపోవడంతో బాలీవుడ్ బాద్‌షా ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఓ మహిళ, అందులో రోబో ఇండియాలో రావడం ఎంతో ఆనందంగా ఉంది. అచ్చం నాలాగే మాట్లాడటం ఆశ్చర్యం కల్గిస్తున్నది అని షారుఖ్‌ఖాన్ చెప్పారు.

అప్పడాలు అమ్మిన

బాలీవుడ్ స్టార్



జైపూర్: ఏ పాత్రను పండిచాలనుకున్నా ఆయనకి ఆయనే సాటి. ఆయన ఎంచుకున్న పాత్రకు వందశాతం న్యాయం చేయడం అతనివల్లే సాధ్యం అవుతుంది. అతడే. బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్. జైపూర్‌లోని కూడలల్లో సైకిల్ మీద అప్పడాలబుట్ట పెట్టుకొని.. వీధి, వీధి తిరిగి అమ్మాడు. సైకిల్ మీద అప్పడాలు అమ్ముతూ అతను వీధుల్లో తిరిగినా ఎవరూ గుర్తుపట్టలేదు. తాజాగా సోషల్ మీడియాలో లీకైన ఈ ఫొటోలు హల్‌చల్ చేస్తున్నాయి. బీహార్‌కు చెందిన ప్రముఖ గణిత ఉపాధ్యాయుడు ఆనందకుమార్ జీవిత చరిత్ర ఆధారంగా వికాస్‌బల్ సూపర్-30 పేరుతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా హృతిక్ ఇలా ఎవరూ గుర్తుపట్టనంతగా మారిపోయాడు. ఈ ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి..

'తాజ్‌మహల్ సమాధే..

శివాలయం కాదు

ఆగ్రా: తాజ్‌మహల్ ఒక సమాధి అని ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) తేల్చేసింది. తాజ్‌మహల్ శివాలయం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆగ్రా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తాజ్‌మహల్ షాజహాన్, ఆయన భార్య ముంతాజ్ మహల్‌ల సమాధి అని పేర్కొంటూ, గతంలో తాజ్‌మహల్ స్థానంలో శివాలయం ఉండేదంటూ వచ్చిన వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టింది.

రామమందిరం నమూనాలో

అయోధ్య రైల్వేస్టేషన్

కేంద్ర మంత్రి మనోజ్ సిన్హా

ఘజియాబాద్: అయోధ్య రైల్వే స్టేషన్‌ను రామమందిరం నమూనాలో పునర్నిర్మించనున్నట్లు కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా చెప్పారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌కు ఒక ప్రతిపాదనను సమర్పించినట్లు ఆయన తెలిపారు. 80 కోట్ల రూపాయిల వ్యయంతో అయోధ్య రైల్వే స్టేషన్ పునర్నిర్మాణంతో సహ మొత్తం 200 కోట్ల రూపాయిలతో వివిధ ప్రాజెక్టులకు మనోజ్ సిన్హా శంకుస్థాపన చేశారు. రామమందిరానికి ప్రతిరూపం మాదిరిగా అయోధ్య రైల్వే స్టేషన్‌ను పునర్నించాలని భావిస్తున్నామని, దీనికి సం బంధించిన ప్రతిపాదనలు కేంద్ర మంత్రివర్గానికి సమర్పించామని మనోజ్ సిన్హా అన్నారు.

బలగాల ఉపసంహరణకు

సుప్రీం గడువు

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్‌లో మోహరించిన నాలుగు కంపెనీల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) బలగాలను మార్చి 8 తరువాత ఉప సంహరించుకోవాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ నేపథ్యంలో మరో నాలుగు వారాలు బలగాలను అక్కడే ఉంచడానికి అనుమతి ఇచ్చినట్టు సుప్రీం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా తెలిపారు. గోర్ఖా జన్‌ముక్తి మోర్చా ఆందోళనల నేపథ్యంలో డార్జిలింగ్‌లో సీఏపీఎఫ్ బలగాలను మోహరించడంతో కేంద్రం, రాష్ట్రం మధ్య విభేదాలు వస్తాయని సుప్రీం తెలిపింది. అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ నేతృత్వంలో పని చేస్తున్న బలగాలను ఉపసంహరిం చుకోవాలని సుప్రీం జస్టిస్ ఏఎం ఖన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచుడ్ ఆదేశించారు.

'ఎయిర్ ఇండియా'పై తేలని వాటా

మంత్రి అశోక్ గజపతిరాజు



న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా వాటా అమ్మకంపై ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని ఆ శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు బుధవారంనాడు వెల్లడించారు. ఎయిర్ ఇండియా ప్రైవేటైజేషన్‌కు గత ఏడాది కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, అయితే దీంట్లో ప్రభుత్వం, ప్రైవేటుదార్లను వాటాదార్లుగా చేర్చుకొనేందుకు అంగీకరించిందని, ఈ విషయాన్ని నిర్ణయించడానికి కొందరు మంత్రులను నియమించిన విషయం విదితమే. అయితే, ఇంకా వారు ఫైనల్ నిర్ణయానికి రాలేదని, కొన్ని సందేహాలు, సూచనలు కొందరు మంత్రుల నుంచి వెలువడుతున్నాయని, ఎయిర్ ఇండియాకు వాటా ఎందుకని ఇంకొందరు అంటున్నారని, విమానయాన సంస్థలకు మార్కెట్ బాగానే ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో అప్పులు పూడ్చుకోవచ్చని అంటున్నారు. వారి సలహా, సూచనలను స్వాగతిస్తున్నామని మంత్రి రాజు విలేకరుల సమావేశంలో వివరించారు. ఎంత శాతం అమ్మకం వాటా అనేది ఇంకా చర్చల్లోనే ఉందని, ఇంకా ఓ నిర్ణయానికి రాలేదని తెలిపారు. ప్రైవేటు సంస్థలకు 51 శాతం కంటే ఎక్కువ వాటా ఇవ్వచ్చని ఫిబ్రవరి నెల మొదట్లో మరో విమానయాన మంత్రి జయంత్ సిన్హా పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీజేపీ ఎమ్మెల్యే మృతి

లక్నో: ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో బీజేపీ ఎమ్మెల్యే ఒకరు మృతి చెందారు. బిజ్నూర్‌లోని నూర్పూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే లోకేంద్రసింగ్ నేటి ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని పోలీసులు చెప్పారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు సీతాపూర్‌లో ఒక ట్రక్కును ఢీకొనడంతో ఎమ్మెల్యే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే గన్‌మెన్లు ఇద్దరు మరణించారు.

ఇళ్లపైకి దూసుకెళ్లిన లారీ

ఆరుగురు మృతి... జబల్‌పూర్‌లో ఘటన

భోపాల్ : 16 చక్రాల లారీ జబల్‌పూర్‌లో బీభత్సం సృష్టించింది. ఐరన్ రాడ్‌ల లోడ్‌తో వెళ్తున్న ఈ లారీ బరేలా గ్రామ సమీపంలోని నాలుగు ఇళ్లపైకి దూసుకెళ్లింది. దీంతో ఆరుగురు చనిపోయారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బరేలా గ్రామం జబల్‌పూర్ జిల్లా కేంద్రం నుండి 15 కి.మీ దూరంలో ఉంది. ఈ ఘటన జబల్‌పూర్-మండ్లా రోడ్డుపై చోటు చేసుకుంది. దీంతో భద్రతా దళాలు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయని జబల్‌పూర్ డీఐజీ బీఎస్ చౌహాన్ తెలిపారు. దీంతో గ్రామస్తులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. లారీపై రాళ్ల వర్షం కురిపించారు. ఈ లారీ ఛత్తీస్‌ఘఢ్ నుండి వస్తోందని, గ్రామస్తులు దాడి చేయడంతో ట్రాక్ చాలా పాడైందని వివరించారు. లారీ డ్రైవర్‌ను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చౌహాన్ వివరించారు.

ప్రియా వారియర్‌కు ఊరట

● క్రిమినల్ కేసుల నమోదుపై సుప్రీం స్టే
● తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులకు నోటీసులు

న్యూఢిల్లీ : కేరళ నటి ప్రియా ప్రకాశ్ వారి యర్‌కు సుప్రీం కోర్టు తీపు కబురు అందించ్చింది. ప్రియా నటించిన మలయాళ సిని మా 'ఒరు ఆదార్ లవ్'లోని పాటపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పోలీసు కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆమెకు వ్యతిరేకంగా తెలంగాణ, మహారాష్ట్రల్లో నమోదైన కేసులపై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎఎం ఖన్విల్కర్, డీవై చంద్రచౌద్ బుధవారం స్టే విధిం చారు. పాట విషయమై దేశంలో ఏ రాష్ట్రంలో కూడా నటి ప్రియ, సినీ దర్శకుడు, నిర్మాతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది. అలాగే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులకు సుప్రీం నోటీసులు జారీ చేసింది. ఈ కేసుల విషయంలో క్రిమినల్ చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలంటూ ప్రియా ప్రకాశ్ తన న్యాయవాది పల్లవి ప్రతాప్‌తో సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయ స్థానం బుధవారం స్టే విధించడంతో ప్రియాకు భారీ ఊరట లభించినట్టయింది.

సీఈసీ రక్షణ పిల్‌పై మీ స్పందన ఏమిటీ?

ప్రభుత్వాన్ని కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్‌లోని సభ్యుల తొలగింపు తరువాత వారికి రాజ్యాంగ రక్షణను ప్రభుత్వం పొడగించబోదని రెండు దశాబ్దాల కిందే సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ తరపున ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు రాజ్యాంగ రక్షణ కోరుతూ పిల్‌పై స్పందనేంటో తెలియజేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని కోరింది. కానీ ఆర్టికల్ 324(5) ప్రకారం.. చీఫ్ ఎన్నికల అధికారిని తొలగించిన, ముందులాగే రక్షణ, భద్రత కల్పించాలనే నిబంధన ఉంటుంది. ఎన్నికల కమిషనర్లకు సమానమైన రక్షణ కల్పించడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) సవరించడానికి ముందు రాజకీయ పరిమితి అవసరం కావాల్సి ఉంటుందని, ఇది న్యాయ మంత్రిత్వ శాఖ గుర్తురెగాలని అధికారులు వివరించారు. ఒక్కసారి ఎన్ని కల కమిషనర్‌ను అపాయింట్ చేసిన తరువాత అతని పదవీ కాలం ముగిసే వరకు (సీఈసీ సిఫార్సు కాకుండా) రక్షణ విషయమై సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని ఓ సీనియర్ ఎన్నికల అధికారి వివరించారు.

Andhraprabha business 2018
బిజినెస్
BUSINESS

రెండేళ్ల క్రితమే రొటొమాక్ రుణం
మొండిబకాయిల ఖాతాల్లోకి...



న్యూఢిల్లీ :ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ ఇండియా రొటొమాక్ గ్రూపుకంపెనీలకు మంజూరు చేసిన రుణాలు 2015-16 సంవత్సరంలోనే మొండిబకాయిల పద్దుల్లోకి రాసుకున్నామని బ్యాంకు బుధవారం ప్రకటించింది. ఇప్పటికే బ్యాంకు 100 శాతం కేటాయింపులు కూడా చేసేసిందని తెలిపింది. అయితే బ్యాంకు రొటొమాక్ గ్రూపునకు ఎంత మొత్తం రుణం అందజేసిందనే వివరాలు మాత్రం వెల్లడించలేదు. రొటొమాక్ యాజమాని బ్యాంకుల నుంచి రూ.800 కోట్ల రుణం తీసుకొని దేశం నుంచి పరా రయ్యాడన్న వార్తలు వెలువడిన వెంటనే స్టాక్ ఎక్స్ఛేంజీలు బ్యాంకులను వివరణ కోరడంతో బ్యాంకు ఆఫ్ ఇండియా స్పందించింది. రొటొమాక్ గ్రూపు ఆఫ్ కంపెనీలు నిబంధనల ప్రకారం రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాయని.. కన్సార్షియం ఒప్పందం కింది రొటొమాక్‌కు రుణాలు మంజూరు చేసినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. కాగా మంగళవారం నాడు ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు స్టాక్ ఎక్స్ఛేంజీలకు వివరణ ఇచ్చుకున్నాయి.

ఖాతాదారులకు
పీఎన్‌బీ అభయం!



న్యూఢిల్లీ : పీకల్లోతు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతాదారులతో పాటు కస్టమర్లకు అభయం ఇచ్చింది. రూ.11,400 కోట్ల మోసం జరిగిన తట్టుకొని నిలబడే సత్తా బ్యాంకు ఉందని స్పష్టం చేసింది. పీఎన్‌బీ వద్ద సరిపడేంత మూలధనం ఉంది. దీంతో పాటు సావరిన్ అండ (ప్రభుత్వం మద్దతులు)న్నాయని పేర్కొంది. ఖాతాదారులకు తాము భరోసా ఇస్తున్నామని ప్రస్తుతం మీ బ్యాంకింగ్ లావాదేవీలు యధావిధిగా కొనసాగుతున్నా యని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఒక ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉండగా పీఎన్‌బీ విత్‌డ్రాయల్స్‌పై ఆంక్షలు విధించినట్లు మీడియాలో వస్తున్న వార్తలను కొట్టిపారేసిం ది. ఇవన్నీ ఒట్టి పుకార్లేనని.. తమకు బలమైన సావరిన్ మద్దతు... ప్రభుత్వం అండదండలున్నాయని స్పష్టం చేసింది. స్పష్టంగా చెప్పాలంటే బ్యాంకు బ్రాండ్ తమకు పెద్ద ఆస్తి అని.. 123 సంవత్సరాల నుంచి బ్యాంకిగ్ లావాదేవీలు నిర్వహిస్తున్నామని, దీంతో పాటు బలమైన కరెంట్, సేవింగ్స్ ఖాతా బేస్ ఉందని, స్థిరమైన ఆస్తులున్నాయని.. డిజిటైజేషన్ శరవేగంగా పూర్తి చేస్తున్నామని పీఎన్‌బీఐ ఒక ప్రకటనలో వివరించింది. ఇదిలా ఉండగా ఈ నెల ప్రారంభంలో వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీతో పాటు మెహుల్ చోక్సీలు మోసపూ రితంగా 177 కోట్ల డాలర్ల లెటర్ ఆఫ్ అండర్‌స్టాండిం గ్(ఎల్‌ఓయూ)ను దక్కించుకొని విదేశీ బ్యాంకుల నుంచి వేలాదికోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారని ప్రకటించి దేశ ప్రజలను అవాక్కయ్యేలా చేసింది. దీనిపై సీబీఐతో పాటు ఈడీలో విస్తృతస్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ఎలాంటి పరిస్థితి ఎదరైనా ఎదుర్కొరేందుకు తమ బ్యాంకు సిద్దంగా ఉందని సంస్థ ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చిం ది. టెలివిజన్ చానల్స్‌లో కొన్ని మీడియాలో పీఎన్‌బీ విత్‌డ్రాయల్స్‌పై ఆంక్షలు విధిస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, కొన్ని దుష్ట శక్తులు కావాలని ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేయిస్తు న్నాయని.. ఇవి పూర్తి అర్థంపర్థం లేనివని పీఎన్‌బీఐ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా బీఎస్ఈలో దీని షేరు ఫ్లాట్‌గా ముగిసింది.

రేటింగ్‌కు గండం ! :

ఇదిలా ఉండగా అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఇన్వెస్టర్ సర్వీసెస్ పాటు ఫిచ్‌రేటింగ్‌లు మం గళవారం నాడు పీఎన్‌బీ రేటింగ్‌ను కుదిస్తామని హెచ్చరించింది. నికర విలువ కరిగిపోవడంతో బ్యాంకు నష్టా లు మరింత పెరిగిపోతాయని పేర్కొంది. రేటింగ్‌ను కుదించ డానికి దా రి తేసే పరిణామాల గురించి ప్రస్తావిస్తూ.. మోసం ద్వారా బ్యాంకుపై పడే ఆర్థిక భారం, బ్యాంకు యాజమా న్యం మూలధనం మెరుగుప ర చుకో వడానికి తీసుకునే చర్య లు, బ్యాంకుపై నియంత్ర ణా సంస్థలు తీసుకునే కఠిన చర్యల ఆధారంగానే రేటింగ్ ఆధా రపడి ఉంటుందని రేటింగ్ ఏజెన్సీలు వివరించా యి.

- సరిపడేంత మూలధనం ఉంది
- ప్రభుత్వం అండ ఉంది
- విత్‌డ్రాయల్స్‌పై ఆంక్షలు లేవు
- బ్రాండే పెద్ద ఆస్తి
- ఆందోళన వద్దు..



బ్యాంకుల స్కామ్‌ల భారం ప్రతి భారతీయుడిపై
రూ.7,000

పీఎస్‌యు బ్యాంకులు మోసగాళ్లకు అడ్డాగా మారిపోయాయి. సమాజంలో బడా పారిశ్రామికవేత్త లేదా.. పెద్ద వ్యాపారి అయితే బ్యాంకులు కళ్లు మూసుకొని కోట్లాది రూపాయల రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.11,400కోట్ల స్కాం బయటపడ్డంతో పాటు దేశంలోని పీఎస్‌యు బ్యాంకులు కాన్పూర్‌కు చెందిన రొటొమాక్ పెన్ యాజమాని విక్రమ్ కొఠారికి రూ.3,965 కోట్ల వరకు రుణాలు ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నాయి. దేశంలోని ఆమ్‌ఆద్మీని నుంచి ప్రతి ఒక్కరూ దీనిపై చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం పీఎన్‌బీ భారీ ఎత్తున నష్టపోయినా.. ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి మళ్లీ సాధారణ పౌరుడే వీటిని పూడ్చాల్సి వస్తోంది. బ్యాంకు నష్టం ఎంత పెద్దదైతే ఆ మొత్తం సామాన్యుడిపై మరింత పెరుగుతూ వస్తుంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం బ్యాంకు స్కాం సుమారు రూ.20వేల కోట్ల వరకు ఉందనుకుంటే ....దీనిపై పక్కా లెక్కిస్తే... బ్యాంకు షేరు ఎంత క్షీణించిందో లెక్కగట్టి చివరకు చివరకు వచ్చే అంకె చూస్తే మతి పోయే పరిస్థితి ఉంటుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఒక తప్పు చేస్తే మరో జాతీయ బ్యాంకు మరో తప్పు చేసి బ్యాంకులు భారీ మొత్తంలో చేతులు కాల్చుకుంటున్నాయి. బ్యాంకుల్లో స్కాంలు ఏర్పడ్డానికి ప్రధాన కారణం బ్యాంకు టాప్ మేనేజ్‌మెంట్ పటిష్టమైన నిర్ణయాలు తీసుకోవడం విఫలం కావడమే కారణం. ఉదాహ.రణకు దేశం రూ.7,34,000 కోట్లు నష్టపోయింది అనుకుందాం.. వీటిని పూడ్చడానికి కోట్లాది రూపాయిలు కావాల్సి ఉంటుంది. ఈ లోటును పూడ్చడానికి దేశంలోని 130 కోట్ల మంది ఆ భారాన్ని మోయాల్సి వస్తుంది. తలా ఒక్కొక్కరి నెత్తిపై రూ.5,600 భారం పడుతుంది. జాతీయ బ్యాంకులో స్కాం ఎందుకు ఏర్పడుతుందంటే.. దానికి బ్యాంకు టాప్ మేనేజ్‌మెంట్ లేదా యాజమాన్యం తీసుకొనే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. బ్యాంకుల్లో ఏర్పడిన లోటును పూడ్చడానికి మళ్లీ సామాన్యుడి చెల్లించే పన్నులే దిక్కు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తలసమచారం ప్రకారం గత 11 సంవల్సరాల నుంచి దివాలా తీసిన లేదా ఖాయిలాపడిన బ్యాంకులకు ప్రభుత్వం సుమారు రూ.2,60,000 కోట్లు సమకూర్చింది. దీన్ని బట్టి చూస్తే ప్రతి భారతీయుడి జేబు నుంచి ఈ బ్యాంకులకు రూ.2,000 సర్దుబాటు చేసిందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఒకపక్క దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తామని ప్రకటనలు గుప్పిస్తోంది.. దీంతో సామాన్యుడి చేతికి డబ్బు రావాలి.. కానీ వాస్తవంగా చూస్తే ఇక్కడ పరిస్థితులు పూర్తి వ్యతిరేకంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం బ్యాంకుల వైఫల్యమే. దీంతో సామాన్యుడు నష్టపోతున్నాడు. బ్యాంకులకు తిరిగి మూలధనం సమకూర్చడానికి తిరిగి పన్ను చెల్లింపుదారుడి సొమ్మే కావాల్సి వస్తోంది.


1నుంచి స్కోడాకార్ల ధరకు రెక్కలు

- రూ. 35వేల వరకు పెంపు

న్యూఢిల్లీ : స్కోడా ఇండియా అన్నీ మోడల్స్ కార్ల ధరలను మార్చి 1 నుంచి గరిష్ఠంగా రూ.35వేల వరకు పెంచుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్రబడ్జెట్లో ప్రభు త్వం కస్టమ్స్ సుంకా న్ని పెంచినందుకు ధర లు పెంచు తు న్నట్లు కంపెనీ ప్రకట నలో వివరించింది. దశల వారీగా ధరలను పెంచుతున్నామని దీని వల్ల వినియోగ దారు డిపై పెద్ద భారం పడకుండా చూస్తామని పే ర్కొంది. స్కో డా ఇండి యా ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుం కంలో ఒక శాతం మాత్రమే వినియోగదారుడిపై మోపుతు న్నట్లు తెలిపింది. దీంతో కార్ల ధరలు రూ.10వేల నుంచి రూ.35వేల వరకు అన్నీ మోడల్స్‌పై పెరుగుతాయని స్కోడా ఆటో ఇండియా ఒక ప్రకట నలో తెలిపింది. అయితే కంపెనీ చెందిన వివిధ రకాల మోడ ల్స్‌ను బట్టి ధరలు 3 నుంచి నాలుగు శాతం వరకు పెరుగుదల ఉంటుందని తెలిపింది. కాగా స్కో డా ఆటో వివిధ రకాల వాహనాల ను విక్రయిస్తోం ది. వాటిలో మిడ్ సైజ్ సెడాన్ ర్యాపి డ్ రూ.8.32 లక్షల నుంచి ఎస్ యూ వీ కొడియాక్ రూ. 34.5 లక్షలవరకు విక్రయిస్తోంది. క స్టమర్లు మరో స్కో డా ప్రొడక్టును కొనుగోలు చేస్తే రూ.50వేల లాయల్టీ బోనస్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా 2018-19 బడ్జెట్‌లో ఆర్థికమం త్రి అరుణ్‌జైట్లీ సీకెడీ (కంప్లీట్ లీ నాక్డ్ డౌన్) సీకెడీ దిగుమ తి చేసుకొనే మోటార్ వాహనాలపై ... మోటా ర్ కార్స్, మోటార్‌సైకి ల్ పై ఎక్సైజ్ సుంకాన్ని పది నుంచి 15 శాతా నికి పెం చింది. అదే సీబీయు (కం ప్లీట్లీ బిల్ట్ యూ నిట్స్) దిగుమతి చేసుకొనే మోటార్ వెహికిల్స్ (ట్రక్కులు, బస్సులపై) ఎక్సైజ్‌సుంకాన్ని 20 నుంచి 25 శాతానికి పెంచింది.



మధ్యకాలికానికి వృద్ధిరేటు 7శాతం



న్యూఢిల్లీ: భారత జీడీపీ వృద్ధిరేటు మధ్యకా లికానికి ఏడు శాతంపైనే సాధించే సత్తా ఉందని గ్లోబ ల్ ఫైనాన్సియల్ దిగ్గజం యూబీఎస్ ఒక నివేదికలో ప్రకటించింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీ సుకొస్తున్న సంస్కరణలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం వృద్ధి రేటుస్థిరంగా ఉన్నందు వల్ల పెద్దమొ త్తంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపింది. అభి వృద్ధి చెందుతున్న ఇతర మార్కెట్లు బ్రెజిల్, రష్యా, ఇండోనేషియా, చైనాలతో పోల్చుకుంటే మధ్య కాలా కానికి వృద్ధిరేటు భారత్‌దే అధికంగా ఉంటుందని తెలిపింది. బ్రెజిల్ విషయానికి వస్తే మధ్య కాలికానికి 2.2 నుంచి 2.8 శాతానికి రష్యా విషయానికి వస్తే 1. 52 శాతం నుంచి 2.0 శాతానికి ఇండోనేషియా 5.4 శాతం నుంచి 5.8 శాతానికి చైనా 5.5 నుంచి 6.0 శాతం మ ధ్యలో ఉంటుందని తెలిపింది.


వృద్ధిరేటు స్థిరంగా ముం దుకు పోవాలనుకుంటే ప్రభుత్వం మౌలికరం గంపై పెట్టు బడులు కొనసాగించాలని, కార్మిక సంస్కరణలతో పాటు విద్య, ఆరోగ్యం రంగాల్లో సంస్కరణలతో పాటు నియం త్రణా సంస్థ నిబంధనలు సడలించాలిస్తే మధ్య కాలికానికి వృద్ధి రేటు జోరందుకుంటుందని పేర్కొంది.

అయితే పెట్టుబడులు మందగమనం లో కొనసాగినా వచ్చే రెండు మూడు సంవత్సరాల వరకు వృద్ధిరేటు 8 శా తం వరకు సాధించే సత్తా భారత్‌కు కలి గి ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా భారత్ జీడీపీ వృద్ధిరేటు 2003-08 వరకు సరా సరి 7.6 శాతం నుంచి 20 14-15 నాటికి 6.7 శాతానికి దిగి వచ్చింది. దీనికి కారణం పెట్టుబడులు తగ్గడంతో పాటు సంస్కరణల జోరు తగ్గడమేనని పేర్కొంది. గత నాలుగు సంవత్సరాల నుంచి చూస్తే భారత్ వృద్ధిరేటు గతంతో పో ల్చుకుంటే స్వల్పంగా మెరుగుపడి 2016-17 నాటికి 7 శా తం దాటిపోయిందని యూబీఎస్ తెలి పింది. కేంద్రంలో ని నరేంద్రమోడీ సర్కార్ ఇప్పటికే పలు సంస్కరణలు జీఎస్టీ అమల్లోకి తెచ్చిందని, దీం తో పాటు బ్యాంక్‌ర ప్టసీకోడ్, ఫైనాన్షియల్ ఇంక్లూషన్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, నల్ల ధనం వెలికి తీయడానికి చర్యలు తీసుకుంది. డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించిందని గుర్తు చేసింది.

ముంజాల్ యూనివర్సిటీకి
అసోచామ్ అవార్డు

హైదరాబాద్ : బీఎంఎల్ ముంజాల్ యూనివర్శిటీస్ స్కూల్ ఆఫ్ ఇంజినీ రింగ్ అండ్ టెక్నాలజీ ప్రతిష్టాత్మకమైన 'మోస్ట్ అప్‌కమింగ్ ఇంజినీరింగ్ కాలేజీ' అవార్డును అసోసియేటెడ్ చాంబర్ ఆఫ్‌కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (అసోచామ్) నుంచి దక్కించుకుంది. బీఎంఎల్ ముంజాల్‌యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ బీఎస్ సత్యనారాయణ ఇటీవల జరిగిన ఒక సదస్సులో ఉన్నత విద్య సహాయమంత్రి సత్యపాల్ సింగ్ చేతుల మీదుగా స్వీకరించారు.

కార్ ఆఫ్ ది ఇయర్ నెక్స్‌జెన్ వెర్నా



హైదరాబాద్: హ్యుందాయ్ మోటార్ ఇండియాకు చెందిన నెక్స్ జెన్ వెర్నాకు బుధవారం ప్రతిష్టాత్మకమైన కార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ల భించింది. దీనిపై కం పెనీ ఎండీ, సీఈవో వైకె కూ మాట్లాడుతూ.. నెక్స్‌జెన్ వెర్నా కు అత్యాధునిక టెక్నాలజీని వినియోగిం చామని, దీంతొ పాటు అత్యుద్భమైన ఇంజి నీరింగ్‌ను అందుబాటులోకి తెచ్చా మని, వెర్నాతో మిడ్‌సైజ్‌సెడాన్ విభాగంలో విప్లవాత్మకమైన మార్పులు చూస్తా మని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మకమైన మీడియా హౌజ్ ఐకోటి 2018 కూడా అవార్డుకు ఎంపిక చేసిందని చెప్పారు.

స్పైస్‌జెట్‌లో 10లక్షల షేర్లు

- కొనుగోలు చేసిన ఝున్‌ఝున్ వాలా



న్యూఢిల్లీ: ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. దీంతో ప్రముఖ ఇన్వెస్టర్ రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా విమానయాన రంగానికి చెందిన మూడు లిస్టెడ్ కంపెనీల షేర్లను పెద్దె మొత్తంలో కొనుగోలు చేశారు.. గత వారం పది ల క్షల స్పైజ్‌జెట్ షేర్లు కొనుగోలు చేసినట్లు మీడి యా లో వార్తలు వచ్చాయి. నవంబర్ 28, 2014న ఝున్‌ఝున్‌వాలాకు చెందిన రేర్ ఎంటర్ ప్రైజెస్ స్పైస్‌జెట్‌లో 1.4 శాతం వాటాలు సుమారు 75 లక్షల షేర్లను సరాసరి రూ. 17.88కు కొనుగోలు చేశారు. కాగా మంగళవారం నాడు స్పైస్‌జెట్ రూ.141.10 వద్ద ముగిసింది. సోమవారంతో పోల్చుకుంటే 1.64 శాతం క్షీణించింది.

పెట్టుబడుల ఉపసంహరణ కోసం
ఖాయిలా పీఎస్‌యూ యూనిట్ల జాబితా



న్యూఢిల్లీ : నీతి ఆయోగ్ ఖాయి లాపడ్డ కంపెనీ జాబితాను తయారు చేస్తోంది. ఈ కంపెనీలను త్వర లోనే ప్రైవేట్ పరం చేయబోతోందని నీతిఆయోగ్ సీఈవో అమితా బ్‌కాంగ్ బుధ వారం నాడు ఇక్కడ చెప్పారు. ప్రధా నమంత్రి కార్యాలయం నీతిఆయో గ్‌ను పిలిపిం చుకొని ప్రభు త్వరంగానికి చెందిన ఖాయిలా పరిశ్రమల జాబితాను సిద్దం చేయాలని కోరింది. కాగా నీతి ఆయోగ్ ఇప్పటికి సు మారు ప్రభుత్వరంగానికి చెందిన 40 ఖాయిలా పరిశ్రమల జాబితాను అందజేసి, ఈ కంపెనీల నుంచి పెట్టుబడులు ఉపసంహరించాలని సిఫా రసు చేసింది. ఈ కంపెనీలపై పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపం)పెట్టు బడల ఉపసంహరణపై కస రత్తు చేస్తోంది. ఇప్పటికే నాలుగు ఖాయిలాపడ్డ కంపెనీల జాబితాను ప్రభు త్వా నికి అంద జేశా మని.. ఐదు కంపె నీపై కసర త్తు చేస్తున్నామని, త్వరలో ఆరు, ఏడవ కం పెనీ జాబితాను సిద్దం చేస్తామని కాంత్ అన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరం పీఎస్‌యు కంపెనీల నుచి రూ.80000 కోట్ల పెట్టుబడులు వ సూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. . 2017-18 బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రభు త్వరంగానికి చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.72,500 కోట్లు నిర్ణయించింది. వాటిలో రూ.45,500 కోట్లు వ్యూహాత్మక పెట్టు బడుల ఉపసంహరణ రూ.15వేల కోట్లు, బీమా కంపెనీల నుంచి రూ.11వేల కోట్లు పెట్టుబడులు ఉపసంహంచి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

6 రోజుల్లో 56శాతం క్షీణించిన
గీతాంజలి జెమ్స్ షేరు



న్యూఢిల్లీ : గీతాంజలి జెమ్స్ షేరు బుధవారం నాడు మరో పదిశాతం క్షీణించింది. గత వారం రోజుల నుంచి దీని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.419 కోట్లు ఆవిరయింది. బుధవారం నాడు బీఎస్ఈలో దీని షేరు 9.85 శాతం క్షీణించి రూ. 27.45 వద్ద ముగిసింది. మొత్తం ఆరు ట్రేడింగ్ సెషన్‌లలో షేరు విలువ 56 శాతం నష్టపోయింది. ఫిబ్రవరి 14వ తేదీన పంజాబ్ నేషనల్ బ్యాంకు నీరవ్‌మోడీకి చెందిన కంపెనీ రూ.11,346 కోట్లు మోసం చేసిందని ప్రకటించింది. అయితే నీవర్‌మోడీకి కంపెనీ నేరుగా మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్‌తో ఎలాంటి సంబంధం లేదు. నీరవ్‌కు చోక్సీ మామ అవుతారు. ఆయన కూడా ప్రస్తుతం దేశం వదలిపారిపోయారు.

జోరు తగ్గిన ఎఫ్‌డీఐ


- ఏప్రిల్-డిసెంబర్‌లో కేవలం 0.27శాతం వృద్ధి



న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) కేవలం 0.27 శాతం వృద్ధితో 3584 కోట్ల డాలర్లు మాత్రమే వచ్చాయని డిఐపీపీ గణాంకాలు తెలియజేస్తున్నాయి. రూపాయి ప్రాతిపదికన చూస్తే నెగెటివ్ వృద్ధి కనిపించింది. నాలుగు శాతం క్షీణించి రూ.231,457 కోట్లకు దిగివచ్చిందని పారిశ్రామిక విధానం ప్రోత్సాహక శాఖ బోర్డు విడుదల చేసిన గణాంకాలను బట్టి తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులు ఎక్కువగా వచ్చిన రంగాల విషయానికి వస్తే సేవల రంగంలోకి 462 కోట్ల డాలర్లు, టెలికమ్యూనికేషన్స్ రంగానికి 613 కోట్ల డాలర్లు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ అండ్ హార్డ్‌వేర్ 515 కోట్ల డాలర్లు, నిర్మాణరంగంలోకి 250 కోట్ల డాలర్లు పెట్టుబడులు వచ్చాయి. విదేశీ ప్రత్యక్షపెట్టుబడులు దేశంలోకి పెద్దమొత్తంలో వచ్చిన దేశాల విషయానికి వస్తే సింగపూర్, మారిషస్, నెదర్లాండ్స్, జపాన్‌ల నుంచి ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలంలో గరిష్ఠంగా మారిషస్ నుంచి 1334 కోట్ల డార్లు వస్తే, సింగపూర్ నుంచి 921 కోట్ల డాలర్లు, నెదర్లాండ్స్ నుంచి 238 కోట్ల డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశంలోకి వచ్చాయి. కాగా ప్రస్తుతం దేశానికి పెద్దమొత్తంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు చాలా అవసరం ఎందుకంటే మౌలికరంగాలకు ఉదాహరణకు ఓడరేవులు, విమానాశ్రయాలు, జాతీయ రహదారులపై పెద్దెత్తున పెట్టబడులు పెట్టాలనుకుంటున్న నేపథ్యంలో బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు అవసరం అవుతాయి. దేశంలోకి పెట్టుబడులు ఇబ్బడిముబ్బడి వస్తే.. దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుంది. విదేశీ మారకద్రవ్యం సరిపడేంత ఉంటే బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ కూడా బలోపేతం అవుతుంది. డాలర మారకంతో రూపాయి బలపడుతుంది. కాగా డీఐపీపీ ప్రస్తుతం వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధీనంలో పనిచేస్తోంది.

మార్కెట్ నవ్వింది !

- 3 రోజుల తర్వాత ఊపిరి పీల్చుకున్న ఇన్వెస్టర్
- సెన్సెక్స్ 141పాయింట్ల వృద్ధి
- ఐటీ షేర్లలో కొనుగోళ్ల జోరు
- కోలుకున్న పీఎస్‌యూ షేర్లు



ముంబై: ఎట్టకేలకు మూడు రోజుల నష్టాల తర్వాత మార్కెట్ లాభాల రుచిని చూసింది. ఇన్వెస్టర్ ముఖంలో నువ్వు కనిపించింది. సెన్సెక్స్ 141 పాయింట్ల లాభ పడింది. మదుపరులు ఐటి రంగానికి చెందిన షేర్లతో పాటు పీఎస్‌యు బ్యాంకు షేర్లలో కొనుగోళ్లు చేశారు. ఐటితో పాటు ఎఫ్‌ఎంసీజీ, చమురు సహజవాయువు రంగానికి చెందిన షేర్లు లాభపడి మార్కెట్‌లో ర్యాలీ ఏర్పడ్డానికి కారణమైంది. ఆసియా మార్కెట్లు స్థిరంగా ట్రేడ్ కావడంతో పాటు ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గడం మార్కెట్లకు లాభాలను పంచిపెట్టింది. ఫిబ్రవరి ఎఫ్‌అండ్‌ఓ గురువారంతో ముగియనుండటంతో మదుపరులు షార్ట్ కవరింగ్ పాల్పడ్డారు. ఇంట్రాడేలో సెన్సెక్స్ 33,911.36 పాయింట్ల గరిష్టానికి ఎగబాకింది. దీంతో మదుపరులు లాభాల స్వీకరణకు పాల్పడ్డంతో తిరిగి 33,702.50 పాయింట్ల దిగువనకు వచ్చింది. మార్కెట్లు ముగిసే నాటికి సెన్సెక్స్ 141.27 పాయింట్లు లాభపడి 33,844.86 వద్ద ముగిసింది. వరుసగా గత మూడు ట్రేడింగ్ సెషన్‌లలో సూచి 593.88 పాయింట్ల వరకు నష్టపోయింది. విదేశీ ఇన్వెస్టర్ల పెద్దమొత్తంలో పెట్టుబడులు ఉపసంహరించడంతో పాటు డాలర్ మారకంతో రూపాయి బక్కచిక్కడం కూడా మార్కెట్లు నష్టపోవడానికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. నిఫ్టీ విషయానికి వస్తే 37. 05 పాయింట్లు క్షీణించి 10,397.45 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 10,426.10 నుంచి 10,349.60 మధ్య ఊగిసలా డింది. దేశీయ సంస్థాగత మదుపరులు రూ. 1437.24 కోట్ల షేర్లు కొనుగోలు చేస్తే విదేశీ పోర్టు పోలియో ఇన్వెస్టర్లు మంగ ళవా రం నాడు రూ. 850. 36 కోట్ల షేర్లు కొనుగోలు చేసినట్లు స్టాక్ మార్కెట్ గణాం కాలు తెలియ జేస్తున్నాయి. ఐటి రంగానికి చెందిన నాస్కామ్ ఈ ఏడాది ఐటి రంగా నికి పెద్దెత్తున ఆర్డర్లు వస్తాయన ప్రకటించడంతో ఐటి షేర్లు కళకళ లాడా యి. టీసీఎస్ షేరు 3.33 శాతం, ఐటీసీ 2 శాతం ఓఎన్‌జీసీ 1.66 శాతం వరకు లా భపడ్డాయి. లాభాలను మూటగట్టుకున్న షేర్ల విషయానికి వస్తే.. ఎస్‌బీఐ, ఇన్ఫో సిస్, రిల్, కొటక్ మహీం ద్రా బ్యాంకు, ఎస్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్, యాక్సి స్ బ్యాంకు, మారుతి సుజుకి, ఐసీఐసీఐ, భారతి ఎయిర్‌టెల్, విప్రో, డాక్టర్ రెడ్డీస్, కోల్ ఇండియా షేర్లు 1.28 శాతం వరకు పెరిగాయి. గీతాంజలి షేర్లు 10 శాతం క్షీణిం చి రూ.27.46 మా ర్కుకుకు దిగివచ్చాయి. కంపెనీని మూసివేస్తున్నట్లు కంపెనీ ఉద్యోగులకు సమా చారం ఇచ్చిందని మీడియాలో వార్తలు వచ్చాయి. పీఎన్ బీఐలో మోసం జరిగి నట్లు వార్తలు వెలువడిన వెంటనే దీని షేరు 5 రోజుల్లో ఐదు శాతం క్షీణించింది. నష్టపోయిన షేర్ల విషయానికి వస్తే సన్‌ఫార్మా, ఇండస్‌ఇం డ్‌బ్యాంకు, టాటాస్టీల్, టాటామోటార్స్, బజాజ్‌ఆటో, ఎన్‌టీపీసీ,ఎల్‌అండ్‌టి, హె చ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, హెచ్‌యూఎల్, పవర్‌గ్రిడ్ ఏషియన్ పెయింట్స్, ఎంఅం డ్‌ఎం లున్నాయి.

హోదా ఇవ్వాల్సిందే!





(మొదటిపేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు, దుష్పరిమాణాలు, వాస్తవిక పరిస్థితిపై ప్రధానిమోడీతో సహాకేంద్రంలోని పెద్దలకు ఎనిమిది శ్వేత పత్రాలు అందించామన్నారు. అంతే కాకుండా తానే స్వయంగా 29 సార్లు ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీతో పాటు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశానన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల వల్ల ప్రత్యేక హోదా ఇవ్వలేమని అంతకుమించిన ప్రత్యేక ప్యాకేజీని ఇస్తామన్నారు. అయితే ఇప్పటి వరకు అరకొర సాయమే అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి పాలకుల వల్ల జరిగిన తప్పున సరిదిద్దాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. అయితే కేంద్రం ఎలాంటి సాయం చేయకున్న ఈ మూడున్నరేళ్లలో ప్రజలు, అధికారుల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నిలిపామన్నారు. కట్టుబట్టలతో, పుట్టెడు అప్పుతో రాజధాని లేకుండా వచ్చి మూడున్నరేళ్లు నిరంతరంగా శ్రమించి ఒక దశకు వచ్చామన్నారు. అయితే కేంద్రం ఈ అంశాలన్నింటిని పరిశీలించి రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్నదే ఐదు కోట్ల ఆంధ్రుల మనోగతమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. నూట ఇరవైఐదు సంవత్సరాల చరిత్రకలిగిన కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించిన ఆంధ్రుల కసి తనకి తెలుసన్నారు. ఆ కసిని కృషిగా మలిచుకుని రాష్ట్రాభివృద్ధికి మహ సంకల్పం చేశామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని తెల్చి చెప్పారు. కేంద్రం సహయం చేసేదాకా వదులుపెట్టమని ఒక్క వైపు పోరాటం చేస్తేనే మరోవైపు రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు.

నాలుగు లక్షల సాధికార మిత్రలే నా సైన్యం

రాష్ట్రంలోని నాలు లక్షల మంది సాధికార మిత్రలే తన సైన్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. వీరంతా సమిష్టిగా పనిచేస్తే రాష్ట్రంలో, ఏ గ్రామంలో సమస్యలే ఉండవన్నారు. ఒక్కొక్క సాధికార మిత్ర 35 కుటుంబాలను చైతన్య పరిచేబాధ్యత తీసుకోవాలని, బాధ్యత తీసుకోవడంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి చర్యలు, ఇంకా ఏం చేయాలో అన్న అంశాలపై ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈనాడు ఇక్కడ సమావేశంలో అయ్యామని, జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఏ విధంగా విజయవంతం చేశారో .. అదే తరహాలో సాధికార మిత్రలు పనిచేసి ప్రజల మన్ననలను పొందాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉన్నారని, మహిళలు తనకు అండగా ఉన్నారని చెప్పారు. మహిళలకు సమాజంలో సముచితమైన స్థానం దక్కాలన్న ఉద్దేశ్యంతోనే ఆనాడు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు జీవితంలో ఏ దశలోను మరొకరిపై ఆధారపడి జీవించే పరిస్థితి ఉండకూడదన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సాధికారమిత్ర ..

సాధికార మిత్రలు ప్రజలకు , ప్రభుత్వానికి వారిదిగా, సమన్వయ కర్తలుగా సాధికార మిత్రులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి దిశా నిర్దేశం చేశారు. మనిషి జీవించేది కేవలం తిండికోసమే కాదని, పేరుప్రతిష్టలకోసమని గుర్తుంచుకోవలన్నారు. ఈ రోజు నుంచి నెల రోజుల పాటు సాధికార మిత్రులకు అవసరమైన శిక్షణ ఇస్తామని తెలిపారు. ఒక సంకల్పం, పట్టుదల, ఉంటే ఎదైనా సాధించవచ్చు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

గోదావరి, కష్ణ నదుల అనుసంధానం అనంతపురంలో కరువును ఏవిధంగా ఎదుర్కొంకున్న అంశాన్ని ఉదారించారు. ప్రతి సాధికార మిత్ర తన చుట్టూ ప్రక్కల ఉన్న కుటుంబాలను చైతన్య పరిచే బాధ్యతను తీసుకొవల్నారు. ఫించన్లు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సరిగా అందుతున్నయే లేవో తెలుసుకుని అసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ప్రభుత్వ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా 1100 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి చెప్తే వెంటనే పరిష్కారం అయ్యేలా చూసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మీఅందరికి అండగా ఉంటానని అందరం కలిసి సమిష్టిగా రాష్ట్రాభివృద్ధి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు, డ్వాక్రా మహిళలు గ్రామాల్లో స్వచ్చంధ్ర కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలన్నారు. ప్రజలల్లో చైతన్యం, ఒక స్పూర్తిని తీసుకురావల్సిన బాధ్యత సాధికార మిత్రలదేనని స్పష్టం చేశారు. నిరంతరం కొత్త విషయాన్ని నేర్చుకుంటూ సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. మహిళల కుటుంబ ఆదాయం పెంచుకునే దిశగా ఆలోచన చేయాలని చెప్పారు. ప్రతి కుటుంబ ఆదాయం పదివేలు ఉండేలా సాధికార మిత్రులు కృషిచేయాలన్నారు. మాతా శిశుమరణాలపై దృష్టిసారించాలని కోరారు. చిన్నారులలో పోషకాహార లోపాలను గుర్తించి పప్పు, చిరుధాన్యాలను అందేలా చూడాలన్నారు. ప్రతి మహిళఒక ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఆలోచనలకు ఆకాశమే హద్దుని గుర్తుంచుకోవాలన్నారు. మనం ఏస్థాయిలో ఉన్న కన్న తల్లిని, జన్మభూమిని మరవద్దని హితవు పలికారు. నిరంతర శ్రమ ఆలోచనతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేద్దామనిపిలుపునిచ్చారు. ఖాళీ సమయంలో టివి సిరియల్, ఇతర వ్యాపకాలు వద్దని హితవు పలికారు. ఈ సమయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొవడం , విద్యార్జనకు కేటాయించాలని దిశా నిర్దేశం చేశారు.

కోటి కుటుంబాలతో ఒకే సారి వీడియో కాన్ఫరెన్స్ అవకాశం

కోటి కుటుంబాలతో ఒకే సారి వీడియో కాన్పరెన్సనిర్వహించే అవకాశం ఒక ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. కేవలం రూ.149 లకే ఫైబర్ గ్రిడ్ ద్వారా, టివి, ఫోన్, వీడియో కాన్పరెన్స్ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. టెక్నాలజీని వినియోగించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామన్నారు. చివరికి పంట పోలాలకు డ్రోన్‌ల సహాయంతో క్రిమిసంహారక మందులు చల్లించే పరిస్థితి వచ్చిందన్నారు. బయోమెట్రిక్ అన్నిప్రభుత్వ కార్యలయంలో ఏర్పాటు చేసి ఉద్యోగుల హాజరును ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు.

రాష్ట్రంలో రౌడీ అన్న మాట వినపడకూడదు.

రాష్ట్రంలో రౌడీ అనే మాట వినపడకూడదని, ఎక్కడ ఉండటానికి వీల్లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రౌడిషీటర్ ఫోటోలను అన్‌లైన్‌లో పెడతామని తెలిపారు. ఆడపిల్లల పట్ల ఆసభ్యంగా ప్రవర్తించిన, ర్యాగింగ్ చేసిన తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. భూకబ్జాలు, సైబర్ నేరాలు పెరిగిన నేపధ్యంలో రాష్ట్రం వ్యాప్తంగా సిసి కెమెరాలో నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇష్టానుసారంగా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టం ప్ర కారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆడపిల్లలు రాష్ట్రంలో ధైర్యంగా తిరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో మంత్రులు పరిటాల సునీత, పి. నారాయణ, లోకేష్, దేవినేని ఉమా, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి, కమిషనర్‌రామాంజనేయులు, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి కరికాల వలవన్, సెర్ప్ సిఈవో కృష్ణమోహన్, సునీత తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే రాజీనామా చేస్తా

• పొత్తులను, పార్టీలను వెంట్రుకతో పోల్చడం తప్పు
• 2019లో టీడీపీతో కలిసే పోటీ చేస్తాం • మంత్రి కామినేని శ్రీనివాస్

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్రవైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నేత కామినేని శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యాలు చేశారు. బుధవారం మంగళగిరి మార్కెట్ యార్డు నూతన చైర్మన్ వల్లభనేని సాయిప్రసాద్, వైస్ చైర్మన్ గుత్తికొండ ధనుంజయరావులకు నిర్వహించిన అభినందన సభకు రాష్ట్ర మంత్రులు పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబులతో కలిసి కామినేని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో తెలుగుదేశం తెగతెంపులు చేసుకుంటుందనే పుకార్లు ఒట్టి భూటకమని కొట్టిపారేశారు. నవ్యాంధ్రకు కేంద్రం నిధులను మంజూరు విషయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు చెప్పిన మాటలు నూటికి నూరుశాతం నిజమని తెలిపారు. టీడీపీ, బీజేపీ పొత్తులపై రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి, తమ పార్టీ సహచరుడు మాణిక్యాలరావు వెంట్రుకతో పోల్చడం ప్రజాస్వామ్యంలో సరియైన విధానం కాదని తప్పుపట్టారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడా గతంలో వలే అధికార టీడీపీతో కలిసి బీజేపీ పోటీ చేస్తుందనే నమ్మకం తనకుందని కామినేని తెలిపారు.

నేటికీ మిత్రపక్షాలే : మంత్రి పత్తిపాటి పుల్లారావు..

అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, టీడీపీలు నేటికి కూడా మిత్రపక్షాలుగానే ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో పలు రాజకీయ పార్టీ నేతలు అవిశ్వాస తీర్మాణం కేంద్రంపై పెట్టాలని వ్యాఖ్యానిస్తున్నారని, అయితే అవిశ్వాసం అనేది ఆఖరి అస్త్రంగా ప్రయోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి తాము మిత్ర పక్షంగానే పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. మరో మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ విభజన కష్టనష్టాలతో ఏర్పడిన నవ్యాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గంజి చిరంజీవి, పోతినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్యాకేజీ అడగలేదు

• ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర

అమరావతి, ఆంధ్రప్రభ: కేంద్రాన్ని ప్యాకేజీ కావాలని కోరలేదనీ, ప్రత్యేక హోదా అనవసరమని తామెప్పుడూ చెప్పలేదని టీడీపీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర అన్నారు. బుధవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2017 నుంచి ప్రత్యేక హోదా క్యాటగిరి కల్పించలేమని, ఏ రాష్ట్రానికి ప్రత్యేక రాయితీలు ఉండవని హోదాకు ధీటుగా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ స్పష్టం చేయడంతో టీడీపీ అంగీకరించిందన్నారు. అరుణ్ జైట్లీ చెప్పిన మాటలకు కట్టుబడి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇది తెలుగుదేశం పార్టీకి, బీజేపీకి మధ్య వివాదం కాదని ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రంపై పోరాటం సాగిస్తున్నట్లు తెలిపారు.

హోదా కోసం

ఢిల్లీకి సైకిల్ యాత్ర



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని కోరుతూ తిరుపతికి చెందిన కోళ్ల వెంకట్ అనే యువకుడు ఢిల్లీ సైకిల్ యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసేందుకు సచివాలయం చేరుకున్నాడు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఐదు అక్షరాల పదం కాదు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదం అన్నారు. దీనిని సైకిల్ ముందు బోర్డు పెట్టుకుని యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14న తిరుపతి నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించాననీ, 18న సంకల్పయాత్రలో ఉన్న ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌ను ప్రకాశం జిల్లా, కందుకూరులో కలిసినట్లు పేర్కొన్నారు. యాత్రలో భాగంగా హైదరాబాద్‌లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను కలవనున్నట్లు వెల్లడించారు. మార్చి 15 నాటికి ఢిల్లీలోని ఆంధ్ర భవన్‌కు చేరుకోనున్నట్లు వివరించారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని కలిసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని కోరనున్నట్లు వెంకట్ పేర్కొన్నారు. కాగా సచివాలయంలో సీఎం లేకపోవడంతో ఉండవల్లి సీఎం నివాస గృహానికి వెళ్లి కలవనున్నట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఫారం .VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శక చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19 సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఆర్.సి. జి1.47/2017, తేది: 20-02-2018 AP State Gazette No.:31/KST/2018 **తేది: 20-02-2018**

ఈ దిగువపేర్కొన్న షెడ్యూల్ దాఖలా భూములను కృష్ణాజిల్లా, **గుడ్లవల్లేరు** మండలం, **అంగలూరు** గ్రామము నందు ప్రజా ప్రయోజనాల నిమిత్తము అనగా **"దక్షిణ మధ్య రైల్వే వారు గుడివాడ-మచిలీపట్నం - డబ్లింగ్ రైల్వే లైన్** నిమిత్తము అవసరమని కృష్ణాజిల్లా కలెక్టరు వారు భావించినందున 2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శక చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీ చేయటమైనది.

సదరు భూసేకరణ వలన 38 మంది భూ యజమానులు మాత్రమే ప్రభావితము కాగలరు. నిర్వాసితులు లేరు.

కావున పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 12 అనుసారము సంక్రమించిన అధికారముల అనుసారము కృష్ణాజిల్లా కలెక్టరు వారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, గుడివాడ వారు, వారి సిబ్బంది మరియు వారి పనివారలను, ఆ భూములు భూసేకరణకై, పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి జిల్లా కలెక్టరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము / కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయటమైనది.

పై చట్టములోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏవేని అభ్యంతరములు / ఆక్షేపణలు వున్న యెడల, సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీనుండి **60** రోజులలోపు భూసేకరణ అధికారి / రెవిన్యూ డివిజనల్ అధికారి, గుడివాడ వారికి అభ్యంతరములు దాఖలు చేయవచ్చును.

షెడ్యూలు

ప్రాజెక్టు పేరు: "దక్షిణ మధ్య రైల్వే వారు గుడివాడ - మచిలీపట్నం డబ్లింగ్ రైల్వే లైన్ విత్ ఎలక్ట్రిఫికేషను - శ్రీ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ వారు ఏర్పాటు చేయుటకు

జిల్లా : కృష్ణా | **మండలము : గుడ్లవల్లేరు** | **గ్రామము : అంగలూరు**

క్రమ సంఖ్య	సర్వే నెం. సబ్ డివిజన్ నెం.	మొత్తం విస్తీర్ణము ఎ. సెం.	భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ. సెం.	భూమి యొక్క వివరణ మాగాణి / మెట్ట	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు				చెట్లు మరియు కట్టడముల వివరాలు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	2	3	4	5	6	7	8	9	10	11
1	351-1	0.73	0.05	మెట్ట	పామర్తి వెంకటేశ్వరమ్మ	విఎన్. 79	352	350	విఎన్. 79	-
2	352-1	2.66	0.02	మాగాణి	పంది సత్యనారాయణ మరియు ఇతరులు	351	362	363	353	ఈత చెట్లు-13
3	362-1ఎ	0.90	0.03	మాగాణి	శొంటి నాగేశ్వరమ్మ	363	358	361	352	-
4	362-3ఎ	0.24	0.03	మాగాణి	జొన్నలగడ్డ వెంకటేశ్వర రావు	363	358	362/1ఎ	362/2	-
5	362-3బి	0.62	0.05	మాగాణి	ఈడే సుబ్బారావు	363	362/3డి	361	362/2	ఈత చెట్లు -4
6	361-1	0.04	0.02	మాగాణి	గౌరిపర్తి రంగారావు	363	361/2	363	362	జామాయిల్ -3
7	361-2	0.98	0.05	మాగాణి	మేరుగుమాల కృష్ణానందం	363	361/8	363	362	-
8	361-3	0.08	0.03	మాగాణి	శ్రీ కంచి కామాక్షి అమ్మవారు	372	361/4	372	361/2	-
9	361-4	0.65	0.05	మాగాణి	ఈడే నాగ శిరోమణి	372	361/10	372	361/8	ఈత చెట్లు-3
10	361-10	1.39	0.04	మాగాణి	గౌరిపర్తి ఝాన్సీరాణి	361/4	361/7, 9	372	361/5	ఈత చెట్లు-5
11	373-2	1.43	0.04	మాగాణి	పొలగాని వెంకటేశ్వర రావు	372	375	370	361	-
12	374-1	2.18	0.06	మాగాణి	పొలగాని నరసింహా రావు మరియు సంజీవరావు	370	375	374/2	373	-
13	374-2	1.42	0.08	మాగాణి	శొంటి శ్రీధర్ మరియు నాగలక్ష్మి	370	375	370	374/1	-
14	374-3	0.67	0.03	మాగాణి	బొర్రా రామయ్య	374/2	375	370	374/2	-
15	406-1	2.97	0.12	మెట్ట	ఈడే హరీష్, ఈడే బుచ్చిబాబు, మేరుగుమాల సుబ్రహ్మణ్యం	370	405	407	376	ఈత చెట్టు-1
16	406-2	0.10	0.06	మాగాణి	మేరుగుమాల సుబ్రహ్మణ్యం	407	405	407	406/1	-
17	570-1	0.75	0.06	మాగాణి	గద్దె రామ తులసమ్మ	567	విఎన్. 86	566	567	-
18	570-2	2.54	0.03	మాగాణి	గవిర్నేని బాబు శ్రీకర్	570/1	విఎన్. 86	570/3	569	-
19	570-3	0.30	0.04	మాగాణి	గవిర్నేని బాబు శ్రీకర్	571	విఎన్. 86	570/4	570/2	-
20	570-5	0.06	0.05	మెట్ట	వల్లభనేని చైతన్య కృష్ణ	571	విఎన్. 86	571	570/4	-
21	567-2	2.15	0.04	మాగాణి	కాసరనేని పద్మప్రియ	561	570	560	567/1	-
22	561-1	4.50	0.20	మెట్ట	మండవ ఆషాప్రియ	557	567	558, 560	557, 562	-
23	557-1	4.06	0.12	మెట్ట	తుమ్మల నాగేంద్రబాబు	554	561	558	556	-
24	554-1	3.45	0.08	మాగాణి	తుమ్మల రాజేంద్రబాబు	552	557	558	555	-
25	552-1	0.36	0.01	మాగాణి	దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్	554	552/2	551	553	ఈతచెట్టు-1
26	552-2	1.54	0.05	మాగాణి	దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్	552/1	552/4	551	553	ఈతచెట్లు-3 ఈతచెట్టు-1
27	552-3	0.06	0.03	మాగాణి	త్రిపురనేని తులసి	551	552/4	551	552/2	ఈతచెట్టు-1
28	552-4	2.54	0.10	మాగాణి	ఈడే మునేశ్వరరావు ఈడే రవికృష్ణ	552/3	554	551	553	-
29	540	4.45	0.06	మాగాణి	త్రిపురనేని రాధారాణి	542	539	543	541	-
30	542	3.90	0.13	మెట్ట	శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం	540	541	543	464	-
31	440-1	0.11	0.05	మాగాణి	దుగ్గిరాల ఆనంద మోహన్ బోస్	434	440/2	434	441	ఈతచెట్టు-1
32	440-2	6.19	0.34	మాగాణి	నందిగామ మురళీకృష్ణ, మండల వెంకట శేషు	440/1	542	434, 439	441	-
33	433-1	3.63	0.01	మాగాణి	పొలగాని సాంబశివరావు	432	443	431	433/2	-
34	404-1బి	1.27	0.05	మాగాణి	డొక్కు వెంకట్రామయ్య	405	404/1డి	418	404/1ఎ	-
35	404-2	0.71	0.08	మాగాణి	అంకెం మహాలక్ష్మి	418	402	432	404/1బి, 1డి	ఈతచెట్టు-1
36	432-1	0.98	0.13	మాగాణి	బొర్రా శ్రీనివాసరావు	418	432/3	432/2	404	-
37	432-2	0.28	0.10	మాగాణి	బొర్రా ఆంజనేయులు	418	432/3,4	431	432/1	-
38	432-5	0.38	0.01	మాగాణి	బొర్రా కోటేశ్వరరావు	431	432/8	432/6	432/3	-
39	432-6	0.14	0.06	మాగాణి	బొర్రా కోటేశ్వరరావు	431	432/7	431	432/5	-
40	432-7	0.06	0.01	మాగాణి	పొలగాని నరసింహా రావు	432/6	432/8	431	432/3	-
41	432-8	1.12	0.08	మాగాణి	పొలగాని నరసింహా రావు పొలగాని సాంబశివరావు	432/3,7	433	431	432/4	-
	మొత్తం		2.68							

సం/- **బి.లక్ష్మీకాంతం** IAS, కలెక్టరు, కృష్ణా, మచిలీపట్నం

స్వేచ్ఛగా ప్రభుత్వ దర్యాప్తు

• గాడి తప్పితే కోర్టు జోక్యం • ప్రచారం కోసం పిల్ వేయవద్దు • కోర్టులో ప్రసంగాలు చేయవద్దు
• పిఎన్‌బీ కుంభకోణంపై సుప్రీం కోర్టు • సిట్ ఏర్పాటుపై కేంద్రం వ్యతిరేకత

న్యూఢిల్లీ: పిఎన్‌బీ కుంభకోణం దర్యాప్తును ప్రభుత్వం సర్వ స్వతంత్రంగా చేపట్టాలని సుప్రీం కోర్టు పేర్కొంది. ఏజెన్సీలు దర్యాప్తును సక్రమంగా చేయని పరిస్థితుల్లో మాత్రమే తాము రంగంలోకి దిగుతామని చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎ.ఎం.ఖన్‌విల్కర్, డి.వై.చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం తెలిపింది. కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు దిశగా కేంద్రాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ న్యాయవాది వినీత్ ధండా దాఖలు చేసిన ఒక ప్రజాప్రయోజనవ్యాజ్యాన్ని(పిల్) కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ కె.కె.వేణుగోపాల్ నిర్ద్వంద్వంగా వ్యతిరేకించారు. కుంభకోణంపై దర్యాప్తు మొదలైందని, ఎఫ్ఐఆర్ దాఖలైందని ఆయన తెలిపారు. ప్రభుత్వం కావాలసినవి చేయని పక్షంలో అప్పుడు మీరు(పిటిషనర్) రావొచ్చు. అలాగని ప్రభుత్వ ఏజెన్సీలు చర్యకు ఉపక్రమించలేదని కాదు అని ధర్మాసనం పేర్కొంది. విజయ్ మాల్యాకు సంబంధించి ఇలాంటి ఒక కేసులో ప్రభుత్వం ఏమీ చేయకపోవడంతో యావత్ దేశం ఏం జరుగుతుందాని ఆసక్తిగా తిలకిస్తున్న తరుణంలో కేంద్రానికి ఒక నోటీసు జారీ చేయడం లేదా ఒక నివేదిక ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ ధండా కోరారు. ప్రసంగాలు కోర్టుపై ఎలాంటి ప్రభావం చూపవు. మేము న్యాయపరమైన అంశాన్నే తప్ప భావోద్వేగ పూరితమైన కోణాన్ని వినము. మీరు ఒక పిటిషన్‌పై వాదించాల్సిన పద్ధతి ఇది కాదు. ప్రచారం పొందడానికే అన్నట్టుగా ఉంది అని పిటిషనర్‌ను ఉద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రం వైఖరిని వేణుగోపాల్ ప్రవేశపెడుతున్న తరుణంలో ధండా జోక్యం చేసుకోవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇవి ప్రచారానికి ఉద్దేశించిన వ్యాజ్యాలు అని ధర్మాసనం ఆక్షేపించింది. ఇవాల్టికి మేం ఏమీ చెప్పడంలేదు అని పేర్కొన్న తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. అదే రోజున పిటిషన్‌పై అటార్నీ జనరల్ అభ్యంతరాలను వింటామని తెలిపింది. సదరు పిల్ పంజాబ్ నేషనల్ బ్యాంక్, భారతీయ రిజర్వు బ్యాంకు, ఆర్థిక, న్యాయ మంత్రిత్వ శాఖలను కక్షిదారులను చేసింది. బ్యాంకు కుంభకోణంలో ప్రమేయం ఉన్నట్టుగా అభియోగాలు ఎదుర్కొంటున్న నీరవ్ మోడీ, తదితరులను దేశానికి రప్పించే ప్రక్రియను రెండు మాసాల్లో చేపట్టేలా కేంద్రాన్ని ఆదేశించాలని పిల్ అభ్యర్థించింది.

పిఎన్‌బి జిఎం అరెస్ట్

న్యూఢిల్లీ: పిఎన్‌బి కుంభకోణానికి సంబంధించి ఇక్కడి పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్(క్రెడిట్) గా పనిచేస్తున్న రాజేశ్ జిందాల్‌ను సిబిఐ అధికారులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. కుంభకోణానికి కీలకంగా మారిన ముంబైలోని బ్రాడీ హౌస్ బ్రాంచ్‌కు రాజేశ్ జిందాల్ 2009-11 మధ్య కాలంలో హెడ్‌గా పనిచేశారు. వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ కంపెనీలకు రూ.11,400 కోట్ల విలువైన లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్(ఎల్ఓయులు) జారీ రాజేశ్ జిందాల్ హయాంలోనే జరిగిందని అభియోగం.

డొల్ల కంపెనీలపై ఈడీ దాడులు

ముంబై/న్యూఢిల్లీ: పిఎన్‌బి కుంభకోణంలో మనీ లాండరింగ్‌కు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ముంబైలో నాలుగు డొల్ల కంపెనీలు సహా దేశవ్యాప్తంగా మొత్తం 17 చోట్ల బుధవారం దాడులు జరిపింది. ముంబైలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన మేనమామ, గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ మెహుల్ చోక్సీ, తదితరులకు చెందినట్టుగా భావిస్తున్న నాలుగు డొల్ల కంపెనీలపై దాడులు జరిపింది. సదరు డొల్ల కంపెనీలు ముంబైలోని ఒపెరా హౌస్, పెద్దార్ రోడ్, గోరేగావ్(ఈస్ట్). పొవాయి ప్రాంతాల్లో ఉన్నాయి.

రానున్న రోజుల్లో మరికొన్ని డొల్లకంపెనీలపై దాడులు జరుగుతాయని ఈడీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఏజెన్సీ ఇప్పటిదాకా రూ.5,726 కోట్ల విలువైన వజ్రాలు, స్వర్ణాభరణాలను జప్తు చేసింది. జప్తు చేసిన వాటిని స్వతంత్రంగా విలువ కట్టిస్తామని తెలిపింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద రానున్న రోజుల్లో దాదాపు మూడు డజన్ల ఆస్తులను ఈడీ జప్తు చేస్తుందని ఓ అంచనా. ముంబై జోనల్ కార్యాలయం ఎదుట ఈ వారం హాజరు కావాలని నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీలకు ఈడీ సమన్లు జారీ చేసింది. పిఎన్‌బి ఉన్నతాధికారులను విచారిస్తున్న ఈడీ, ఎల్ఓయూల జారీ, ఇతర బ్యాంకు కార్యకలాపాలు ఎలా చేపట్టారనే దానిపై వారి వివరణలను రికార్డు చేస్తున్నట్టు ఏజెన్సీ వర్గాలు వెల్లడించాయి.

ఐటి సోదాల్లో రూ.145 కోట్లు జప్తు



ముంబై/న్యూఢిల్లీ : పిఎన్‌బి కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) బుధవారం ముంబైలో నాలుగు డొల్ల కంపెనీలను కలుపుకొని దేశవ్యాప్తంగా 17 చోట్ల దాడులు జరిపింది. రూ.10 కోట్ల విలువైన వజ్ర, స్వర్ణాభరణాలను స్వాధీనం చేసుకుంది. దీంతో ఇప్పటిదాకా ఈడీ స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.5,736 కోట్లకు చేరుకుంది. నీరవ్ మోడీ గ్రూప్‌నకు చెందిన మొత్తం 141 బ్యాంకు ఖాతాలను, రూ.145.74 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను జప్తు చేసినట్టు ఆదాయపన్ను శాఖ తెలిపింది.

సిబిఐ ప్రధాన కార్యాలయంలో కొఠారీ విచారణ

న్యూఢిల్లీ: రొటోమాక్ యజమాని విక్రమ్ కొఠారీని సిబిఐ బుధవారం ప్రశ్నించింది. ఏడు జాతీయ బ్యాంకుల కన్సోర్టియమ్‌కు రూ.3,695 కోట్ల రుణం ఎగవేత అభియోగానికి సంబంధించి ఇక్కడి సిబిఐ ప్రధాన కార్యాలయం వద్ద కొఠారీని ప్రశ్నించడం ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. అంతకు మునుపు ఆయన కంపెనీ, నివాసం ఉన్న కాన్పూర్‌లో కొఠారీని ప్రశ్నించినట్టు వారు చెప్పారు. సిబిఐ అధికారులు ఆయన్ను ఇక్కడి ప్రధాన కార్యాలయానికి పిలిపించుకొని ప్రశ్నించారు. అయితే దీనివెనుక ఎలాంటి కారణాలను చూపలేదు.

పిఎన్‌బి చెల్లింపులపై ఆర్థిక శాఖ భేటీ

న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రిత్వ శాఖ పిఎన్‌బి, ఇతర బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులతో త్వరలో సమావేశం కానుంది. బ్యాంకు జారీ చేసిన ఎల్ఓయూలను వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, అతడి సహచరులు మోసపూరితంగా వినియోగించుకొని ఇతర బ్యాంకుల నుంచి రూ.11,400 కోట్ల మేరకు రుణాల పొందారని అభియోగం. ఈ నేపథ్యంలో సంబంధిత బ్యాంకులకు రుణాల తిరిగి చెల్లింపు అంశంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగనుంది. సదరు బ్యాంకులు, పిఎన్‌బీ మధ్య చెల్లింపు అంశంపై ఒక సామరస్యపూర్వకమైన పరిష్కారానికి ఆర్థిక సేవల విభాగం త్వరలో ఒక సమావేశం నిర్వహించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

కుంభకోణాలు... కుబేర బంధుత్వాలు

(మొదటిపేజీ తరువాయి)

దిగ్గజం ముఖేష్ అంబానీకి దగ్గరి బంధుత్వం వుంది. అది ఎలాగో వివరంగా పరిశీలిద్దాం. ముఖేష్- అనిల్ అంబానీల ముద్దుల సోదరి దీప్తి సల్గాన్కర్. ఈమె కూతురు ఇషితా సల్గాన్కర్. ఇషితాను నీరవ్ మోడీ సోదరుడు నీషల్ మోడీ వివాహం చేసుకున్నాడు. గోవాలో సల్గాన్కర్ కుటుంబం సంపన్నమైనది. సొంత మైనింగ్, ఫైవ్ స్టార్ హోటళ్లు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీతో మంచి సంబంధాలు ఉన్నాయి. పీఎన్‌బీ కుంభకోణంలోనే అరెస్టయి ఊచలు లెక్కబెడుతున్న మరో కీలక వ్యక్తి విపుల్ అంబానీ. ఇతను ధీరూబాయ్ అంబానీ అన్న నాథూబాయ్ అంబానీకి స్వయానా కొడుకు. అంటే.. ముఖేష్ అంబానీ కజిన్ బ్రదర్. నీరవ్‌మోడీ డైమండ్స్ వ్యాపార ఆర్థిక వ్యవహారాలన్నీ విపుల్ అంబానీయే పర్యవేక్షిస్తున్నాడు. ఇదీ వరస.

కొఠారి- అదానీ అనుబంధం..

ఇక ఐదు బ్యాంకులకు రూ. 800 కోట్లు కుచ్చుటోపీ పెట్టిన రొటొమాక్ పెన్నుల కంపెనీ అధిపతి విక్రమ్ కొఠారీది ఇంకొక కీలక బంధుత్వం. ప్రధానమంత్రికి అత్యంత సన్నిహితుడైన అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీకి కొఠారి దగ్గరి బంధువు. ఎలాగంటే.. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ. వినోద్‌కు కృపా అదానీ, ప్రణవ్ అదానీ అనే ఇద్దరు కొడుకులు. విక్రమ్ కొఠారీ కూతురు నమ్రతను ప్రణవ్ అదానీ వివాహం చేసుకున్నాడు. అంటే.. ఐదు బ్యాంకులకు కన్నమేసిన రొటోమాక్ యజమాని విక్రమ్ కొఠారీ.. గౌతమ్ ఆదానీకి వియ్యంకుడి వరస అవుతారు. ఇదన్నమాట అసలు విషయం. ఇదేమాదిరి మరో వజ్రాలవ్యాపారి, బ్యాంకురుణాల ఎగవేత దారు, విన్‌సమ్ డైమండ్ అధినేత జితిన్ మెహతాకు కూడా అదానీ కుటుంబంతో బంధుత్వం ఉంది. మెహతా కుమారుడు సూరజ్, గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ శాంతిలాల్ అదానీ కుమార్తె కృపను వివాహం చేసుకున్నాడు. మోడీ ప్రభుత్వం కొమ్ముకాసే పారిశ్రామిక వేత్తలకు, వేల కోట్ల కుంభకోణాలకు పాల్పడిన ఉద్దండులకు దగ్గరి సంబంధాలు ఉన్నాయన్నమాట. ఇదండీ పెద్దోళ్ల వ్యవహారం.

శాస్త్రిగారి కారుకి పీఎన్‌బీలో రుణం!

(మొదటిపేజీ తరువాయి)

చెల్లించారు. ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్న లాల్ బహదూర్ శాస్త్రికి స్వంత కారు లేదు. కుటుంబ సభ్యులు కారు కొనాలని పదేపదే అడుగుతుండటంతో... ఆయన కారు కొనుక్కోవాలని నిర్ణయించుకున్నారు. కారు ఖరీదు ఎంత ఉంటుందో తెలుసుకోవాలని తన కార్యదర్శిని ఆదేశించారు. అప్పట్లో ఫియట్ కారు ఖరీదు 12 వేల రూపాయిలు. లాల్ బహదూర్ బ్యాంకు అకౌంట్‌లో 7 వేల రూపాయిలే ఉన్నాయి. మరొక 5 వేల రూపాయిల కోసం పంజాబ్ నేషనల్ బ్యాంకును రుణమివ్వాల్సిందిగా కోరారు. లాల్ బహదూర్ శాస్త్రి దరఖాస్తు చేసుకున్న రెండు గంటల్లోనే రుణం మంజూరైంది. వెంటనే బ్యాంకు అధికారులను ఆయన తన ఇంటికి పిలిచి సాధారణ ప్రజానీకానికి కూడా ఇంత త్వరగా రుణాలు మంజూరు చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. బ్యాంకు ఖాతాదారుల అవసరాలను తీర్చడంలో ప్రాంప్ట్‌గా వ్యవహరించాలని లాల్ బహదూర్ శాస్త్రి బ్యాంకు అధికారులకు సూచించారు. కారు అప్పు తీరకుండానే లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్‌లో మృతి చెందారు. ఆయన సతీమణి లలిత తనకు వచ్చే పెన్షన్‌లో నుంచి బ్యాంకు అప్పు పూర్తిగా తీర్చివేశారు. మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారక మందిరంలో 1964 మోడల్‌కు చెందిన ఆ ఫియట్ కారును ప్రదర్శనకు ఉంచారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ట్విట్టర్‌లో బయటపెట్టడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

అధికారుల అలసత్వంతో అంచనాలు తడిసి మోపెడు

• పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయండి • పీఏసీ సమావేశంలో సభ్యుల వినతి



అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన పీఏసీ సమావేశంలో చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు

అమరావతి, ఆంధ్రప్రభ; అధికారుల అలసత్వం వల్ల వివిధ పథకాల అంచనాలు తడిసి మోపెడవుతున్నాయంటూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ మండిపడింది. కొన్ని పథకాలు అయితే పదేళ్లు గడిచినా పూర్తి కాకపోవడాన్ని తప్పుపట్టింది. బుధవారం పీఏసీ సమావేశం చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాలులో జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. ప్రత్యేకించి ప్రకాశం, విజయనగరం జిల్లాలకు సంబంధించిన తాగునీటి, ఇతర పథకాలపై చర్చించారు. వివిధ దశల్లో ఉండి అసంపూర్తిగా మారిన ప్రాజెక్టులపై చైర్మన్‌తో పాటు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయనగరం పట్టణానికి తాగునీటి ప్రాజెక్టుల విషయంలో తాటిపూడి రిజర్వాయర్ నుంచి 0.48 టీఎంసీల నీళ్ల పథకం ఇంత వరకు పూర్తి కాకపోవడాన్ని అధికారులను ప్రశ్నించడం జరిగింది. ఇంత వరకు భూసేకరణ కూడా పూర్తి కాలేదని, దీనిని 2012లోనే ప్రతిపాదించడం జరిగిందని, కాగ్ కూడా ఈ విషయమై తప్పుపట్టిందని పేర్కొన్నారు. అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడం వల్ల ప్రాజెక్టు అలస్యమవుతుందని పేర్కొన్నారు. 2009లో రూ.38 కోట్లు మంజూరైనందు వల్ల ఇప్పటికే ఆయన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆడిట్ అధికారులు ఈ పథకం పొడిగింపుపై అభ్యంతరం కూడా వ్యక్తం చేశారని అన్నారు. అదే విధంగా గాజులరేగకు నీటి కోసం 84.45లక్షల రూపాయలు, విజయనగరం నీటి ట్యాంకు కోసం 71.14 లక్షలు, బాలాజీనగర్ కోసం 117.33 లక్షలు కేటాయించడం జరిగిందని ఇందులో బాలాజీనగర్ ట్యాంకు సామర్థ్యం వంద కిలో లీటర్లు అని పేర్కొన్నారు. అయితే ఈ పథకంలో భాగంగా నాణ్యత లేని పైపులు వేయడాన్ని ఆడిట్ శాఖ తప్పుపట్టిందని అంతే కాకుండా 13.43 లక్షల రూపాయలు రికవరీ చేయాలంటూ ఆడిట్ శాఖ కోరిన విషయాన్ని సమావేశంలో పీఏసీ సభ్యులు ప్రస్తావించారు. 2017లో 25.63 కోట్లు ఈ పథకాలకు సంబంధించి మంజూరైనందు వల్ల త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లాలోని కందుకూరు, మార్కాపురం మున్సిపాలిటీల్లో కాంట్రాక్టరు నుంచి పెద్ద మొత్తంలో రికవరీని చేపట్టకపోవడంపై కూడా పీఏసీ సభ్యులు ప్రస్తావించారు. కాంట్రాక్టరు దగ్గర 1.57 కోట్ల రూపాయలు ఎందుకు రికవరీ చేయలేదని పీఏసీ సభ్యుడు విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. వేరే కాంట్రాక్టరుకు పనులు అప్పగించాలని సభ్యులు ఆదేశించారు. కందుకూరు మున్సిపాలిటీల్లో నీటి శుద్ధి ప్లాంటు నిర్మాణానికి రూ.2.36 కోట్లు, మార్కాపురం మున్సిపాలిటీల్లో మరో నీటి శుద్ధి ప్లాంటు నిర్మాణానికి 1.97 కోట్లు మంజూరైనప్పటికి పనులు పూర్తి కాలేదని ఇప్పటికే ఆయన దిద్దుబాటు చర్యలు తీసుకొని అధికారులు పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని పీఏసీ అధికారులను కోరింది. ఈ సమావేశంలో చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌తో పాటు కేఏ.నాయుడు, పి.విష్ణు కుమార్ రాజు, ఆది మూలపు సురేష్, పిల్లి సుభాష్ చంద్రబోస్, బీద రవిచంద్ర, అధికారులు పాల్గొన్నారు.

మూడో జోన్‌కు నీళ్ళు వదలండి

• తెలంగాణ ప్రభుత్వానికి కేఆర్ ఎంబీ ఆదేశాలు • ప్రత్యేక నిఘా సిబ్బంది పర్యవేక్షణలో నీటి సరఫరా చేయాలి: ఏపీ సాగునీటి సంఘాల ప్రతినిధుల వినతి



అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని 3వ జోన్‌కు సత్వరమే సాగర్ జలాలను విడుదల చేయాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు చైర్మన్ వై.కె.శర్మ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, ఎన్ఎస్‌పీ ఎడమ కాలువ సాగునీటి సంఘాల కమిటీ చైర్మన్ వై.పల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ నాదెళ్ల చెన్నకేశవరావు తెలిపారు. బుధవారం స్థానిక జలవనరుల శాఖ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఏపీలోని సాగర్ ఎడమ కాలువ పరిధిలోని 3వ జోన్‌కు సాగు నీరందక పంట పొలాలు ఎండిపోతుండడంతో తాము కృష్ణా నది యాజమాన్య బోర్డు సభ్య కార్యదర్శి ఎ.పరమేశం, చైర్మన్ వై.కె.శర్మను కలిసి, ఆంధ్రా రైతుల పరిస్థితి వివరించగా, వారు సానుకూలంగా స్పందించి ఈమేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ మురళీధర్‌కు మెమో నెం. 540 ద్వారా నీటి విడుదలకు ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చేసిన విశేష కృషి ఫలితంగా సాగర్ ఎడమ కాలువ 2, 3జోన్‌లలో ఇప్పటికే 3.60 లక్షల ఎకరాల ఆయకట్టులో సాగు చేసిన మిర్చి, మొక్కజొన్న, పత్తి, మామిడి తదితర ఆరుతడి పంటలకు నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు నాలుగు విడతలుగా 14.427 టీఎంసీలు కేటాయించారని చెప్పారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రా సరిహద్దుకు ఇప్పటివరకు నీటి నష్టాలతో కలిపి 8. 96 టీఎంసీలు మాత్రమే విడుదల చేసిందని తెలిపారు. ఎన్ఎస్‌పి హెడ్ రెగ్యులేటర్ నుంచి 280 కిలోమీటర్ దూరం ప్రయాణించి ఆంధ్రా బోర్డర్‌కు సాగు నీరు రావాల్సి ఉన్నందున కెఆర్ఎంబీ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా సిబ్బందిని ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్ రైతులకు న్యాయం చేయాలని కోరారు.

కేఆర్ఎంబీ నీటి విడుదల ఉత్తర్వులు ఇచ్చినా ఆంధ్రా బోర్డర్‌లోని 102 కిలోమీటర్ దగ్గరకు సరాసరి 900 క్యూసెక్కులు మించి రావడం లేదన్నారు. ఎగువ ప్రాంతంలోని నీటి నష్టాలను కూడా ఆంధ్రప్రదేశ్ భరించాలని తెలంగాణ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. దీనిని కేఆర్ఎంబీ మార్గదర్శక సూత్రాల ప్రకారం లెక్క కట్టాలని వారు కోరారు. కేఆర్ఎంబీ ఇచ్చిన ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం సక్రమంగా అమలు జరిపేలా చర్యలు తీసుకోవాలని కేఆర్ఎంబీ చైర్మన్ శర్మను కోరారు.

'హోదాపై మాటమార్చిన బాబు'



మీడియాతో మాట్లాడుతున్న రామచంద్రయ్య

తిరుపతి, ప్రభ న్యూస్ బ్యూరో : ప్రత్యేక హోదా విషయంలో జరిగిన మోసంపై రాష్ట్ర ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహాన్ని గమనించి నందుననే తాను కూడా అదే డిమాండ్ చేస్తూ చంద్రబాబు ప్లేటు ఫిరాయించి నాటకాలు ఆడుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సి రామచంద్రయ్య అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్ లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలి నుంచి ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు ఏర్పాటు చేసేవారికి మాత్రమే ఉపయోగమని, అదే ప్రత్యేక ప్యాకేజి అయితే నేరుగా నిధులు తన చేతికే వస్తాయని ప్యాకేజికి మద్దతు ప్రకటించారన్నారు. ఆ దశలో ప్రత్యేక హోదా సంజీవని కాదని అనడమే కాక ఆనాటి కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని అంటే వంత పాడారన్నారు. అటువంటి వ్యక్తి ఇప్పుడు అన్ని పార్టీలు ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేయడం, దానికి తగినట్టుగా రాష్ట్ర ప్రజలు ప్రత్యేక హోదాకు మద్దతు తెలపడంతో చంద్రబాబు ప్లేటు ఫిరాయించారన్నారు. ఒక పథకం ప్రకారం బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ ప్రత్యేక హోదా డిమాండ్‌ను తనదిగా చేసుకోవడం ద్వారా ప్రజలను మోసం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని రామచంద్రయ్య విమర్శించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ప్రతిపక్షాలను విమర్శించడం, కేంద్ర, రాష్ట్ర నిధుల లెక్కల వెంట పడడం మానేసి స్పష్టమైన పంథాను ప్రకటించాలని రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా విషయంలో 22వ తేది చిత్తూరు ఆర్డీవో కార్యాలయం వద్ద తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘు వీరారెడ్డి చేపట్టే ఆంధ్రుల ఆత్మ గౌరవ దీక్షను విజయవంతం చేయాలని రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలకల మల్లికార్జున్, ప్రమీలమ్మ, నైనారు శ్రీనివాసులు, నరసింహులు, శాంతిలు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిపై ఐఏఎస్ సంఘం ఆగ్రహం

అమరావతి, ఆంధ్రప్రభ: వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్రపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. అధికారులపై రాజకీయ పార్టీలు అసత్య ఆరోపణలు చేయడం, రాజకీయాలు అంటగట్టడం తగదని సంఘ ప్రతినిధులు హితవు పలికారు. అధికారులను దూషించడం, వారు మానసిక వేదనకు గురైయ్యేలా విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. పరిపాలన సజావుగా సాగేందుకు అధికారులు కృషిచేస్తుంటే వారికి రాజకీయాలు ఆపాదించడం సరికాదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసే ముందు వారి విధి నిర్వహణ రికార్డులు పరిశీలించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టుతో విచారణ జరిపించాలి

ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్షు ప్రకాశ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఐఏఎస్ సంఘం పేర్కొంది. అన్షు ప్రకాశ్‌పై ఢిల్లీ ఎమ్మెల్యేలు దాడిచేశారని, ఈ ఘటన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సమక్షంలో జరగటం దారుణమన్నారు. ఈదాడి ప్రధాన కార్యదర్శి మీద జరిగిన దాడిమాత్రమే కాదని ప్రజాస్వామ్యం, సమానత్వంపై జరిగిన దాడిగా సంఘ ప్రతినిధులు మండిపడ్డారు. ఈవిషయంలో ఢిల్లీ ఐఏఎస్ అసోసియేషన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని, ఈఘటనలోని నిధుతులను వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు.

'చంద్రబాబు వ్యాఖ్యలపై పవన్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేయాలి'

అమరావతి, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న వాఖ్యలు, మారుస్తున్న మాటలపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఫ్యాక్ట్‌ఫైండింగ్ కమిటీ వేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, మాజీ మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక హోదా అంశంలో ప్రజలను అత్యంత దారుణంగా మోసం చేసి నెంబర్ వన్ విలన్‌గా చంద్రబాబు తయారయ్యారన్నారు. ఆనాడు కాంగ్రెస్, ఈనాడు బీజేపీ అన్యాయం చేసినా అప్పుడూ, ఇప్పుడూ రాష్ట్రానికి జరిగిన అన్యాయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ప్రధాన భూమిక పోషించారన్నారు. రాష్ట్ర విభజనకు లేఖ రాసింది చంద్రబాబేనన్న సంగతి అందరికీ తెలుసన్నారు. ఈనాడు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నా రన్నారు. ఈ దేశంలో తానే సీనియర్ అని ఆయన చాలా గొప్పగా చెప్పుకుంటున్నారని, కానీ ఆయన వయస్సులో సీనియర్‌గానీ విశ్వసనీయతలో అథముడని మండిపడ్డా రు. ముఖ్యమంత్రికి సిగ్గు ఉంటే ఒక్క రోజుకూడా సీఎం సీట్లో కూర్చోకూడదన్నారు. వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఓ సినీ నిర్మాత ఇంటిపై కేంద్ర జీఎస్‌టీ అధికారుల దాడి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలుగు సినీ రంగంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న ఒక నిర్మాతకు చెందిన ఇళ్ళు, కార్యాలయంపై కేంద్ర జిఎస్‌టి అధికారులు దాడులు నిర్వహించారు. సినిమాలను తీసే సమయంలో పాల్గొనే నటీనటులు, ఇతర సిబ్బందికి డబ్బులు చెల్లించిన నిర్మాత నిబంధనల మేరకు జిఎస్‌టిని తగ్గించి చెల్లింపులు జరిపారు. ఇలా జిఎస్‌టి పేరుతో చెల్లింపులలో తగ్గించిన నిర్మాత ప్రభుత్వానికి చెల్లించకుండా తప్పించుకోవడం ప్రారంభించాడు. ఈయన నిర్మించిన కొన్ని సినిమాలు హిట్ కూడా అయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర జిఎస్‌టి అధికారులు వారం రోజుల క్రితం నిర్మాత ఇళ్ళు, కార్యాలయంపై దాడి చేసి సోదాలను నిర్వహించి కొన్ని ఫైళ్ళకు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని పరిశీలించగా జిఎస్‌టి పేరుతో ఏడు కోట్లను చెల్లింపులలో తగ్గించి నప్పటికీ ఒక్క పైసా కూడా చెల్లించలేదని గుర్తిం చారు. దీనిపై జిఎస్‌టి అధికారులు నోటీసులు జారీ చేయగా రూ. 2 కోట్లను చెల్లించిన నిర్మాత మిగతా అయిదు కోట్ల రూపాయలను వారం రోజుల్లో చెల్లిస్తానని లిఖిత పూర్వకంగా ఇచ్చి కేసు నుంచి తప్పించుకున్నారు.

ఆంధ్రాకు తాకిన జీఎస్టీ సెగ వర్మపై మహిళా సంఘాల కన్నెర

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జీఎస్టీపై మహిళా సంఘాలు కన్నెర్రజేస్తున్నాయి. ఆంధ్రాకు జీఎస్టీ సెగ తాకింది. మహిళా సంఘాలు ఇచ్చిన ఫిర్యాదుతో తెలం గాణలో జీఎస్టీ తీసిన రామ్ గోపాల్‌వర్మపై కేసు నమోదైంది. ఆంధ్రాలో వర్మపై కేసు ఎందుకు నమోదు చేయడం లేదని మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. పోలీసులను పెట్టి ట్రాఫిక్‌ని నియంత్రించినట్లే నిపుణుల సాయంతో పోర్న్‌సైట్‌లను కూడా నియంత్రించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై ఎఫ్ఐఆర్‌లు, అరెస్ట్‌లతో తాము సరిపెట్టుకునేది లేదని వర్మకు శిక్ష పడేంత వరకూ పోరాటం కొనసాగిస్తామని మహిళా సంఘాలు పేర్కొన్నాయి. క్షమాపణ చెబితే సరిపోదని తేల్చి చెప్పాయి. పోర్న్ ప్రమోషన్ వల్ల మహిళల హక్కులకు భంగం కలుగుతుం దన్నారు. మహిళల ప్రయోజనాలు దెబ్బతిన్నాయన్నారు. పోరాటాలు తమకు కొత్తకాదని ఏది చేయాలో అది చేస్తామని హెచ్చరించాయి. స్త్రీలను అంగడి వస్తువులను చేసి అంగాంగ ప్రదర్శన చేస్తామంటే తాము ఒప్పుకోమన్నారు. మార్చి 8 మహిళా దినోత్సవం సాక్షిగా తమ పోరాటం ఉధృతం చేస్తామన్నారు.

బెంగళూరు సిటీ బస్సులో ఆంధ్రా యువకుడి హత్య

హైదరాబాద్, ఆంధ్రప్రభ: బెంగళూరు నగరంలో ప్రతినిత్యం సంచరించే బీఎంటీసీ సిటీ బస్సులో పట్టపగలు ప్రయాణీకులు అందరూ చూస్తుండగా యువకుడిని వేటకొడవళ్లతో అతి కిరాతకంగా నరికి చంపేశారు. ప్రత్యర్థి చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత హంతకులు దర్జాగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. హత్యకు గురైంది ఆంధ్రా యువకుడని, హంతకులు రాయలసీమ యాసలో మాట్లాడని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బుధవారం తమిళనాడు శివార్లలోని అనేకల్ నుంచి బెంగళూరులోని మెజిస్టిక్‌కు బీఎంటీసీ బస్సు బయల్దేరింది. మార్గ మధ్యలో ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని కూనప్పన అగ్రహారం వద్ద బస్సు డ్రైవర్ కొంత వేగం తగ్గించాడు. బస్సు మెల్లిగా వెళుతున్న సమయంలో ఓ యువకుడు (32) పరుగు పరుగున వచ్చి బస్సులోకి ఎక్కాడు. అదే సమయంలో యువకుడిని వెంటాడిన ముగ్గురు అదే బీఎంటీసీ బస్సులో ఎక్కారు. చేతిలో వున్న వేట కొడవళ్లతో యువకుడి మీద ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. యువకుడి మీద వేటకొడవళ్లతో దాడి చేస్తున్న సమయంలో డ్రైవర్ బస్సును నిలిపేశాడు. ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కిందకు పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. హంతకుల్లో 60 ఏళ్ల వృద్ధుడు, 30 ఏళ్లు వయసు ఉన్న ఇద్దరు యువకులు ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారని పోలీసులు తెలిపారు. బీఎంటీసీ బస్సులో యువకుడిని హత్య చేసిన ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని, రాయలసీమ యాసలో మాట్లాడారని ప్రత్యక్ష సాక్షులు సమాచారం ఇచ్చారని పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని విక్టోరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వర్మపై కేసు నమోదు చేయాలి

సీఎంకు మధు లేఖ

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ వ్యాఖ్యలు మహిళల హక్కులు, గౌరవాన్ని భంగపర్చే విధంగా ఉన్నాయని, వెంటనే వర్మపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలియజేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఒక టీవీ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా రాం గోపాల్ వర్మ అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం(ఐద్వా) విశాఖపట్టణం సహాయ కార్యదర్శి పి.మణితోపాటు హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త పి.దేవిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారన్నారు. యావత్ మహిళా లోకాన్ని కించపరిచేలా నీచమైన పదాలను ఉపయోగించారని మండిపడ్డారు. బహిరంగంగానే ఇటువంటి వ్యాఖ్యలు చేసిన రామ్‌గోపాల్ వర్మపై పోలీసులు చర్యలు తీసుకోలే దని, పి.మణి జనవరి 20న వ్రాతపూర్వకంగా విశాఖ సిటీ పోలీసు కమిషనర్‌కు, డీజీపీకి ఫిర్యాదు చేసినా ఇంత వరకూ కేసు నమోదు చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జోక్యం చేసుకొని మహిళలపట్ల అసభ్యంగా మాట్లా డిన రామ్‌గోపాల్ వర్మపై కేసు నమోదు చేసి అరెస్టునకు తగు ఆదేశా లను ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఏసీబీ దూకుడుకు సర్కారు సై

• కొత్తగా 350 ఉద్యోగాలు
• మంత్రి మండలిలో నిర్ణయం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఏసీబీని బలోపేతం చేయాలనే ఆ శాఖ ఉన్నతాధికారుల ప్రయత్నాలకు ప్రభుత్వపరంగా మద్దతు దొరికింది. ఏసీబీలో 350 ఉద్యోగాల భర్తీకి బుధవారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆమోదం లభించింది. ఇందులో 300 ఉద్యోగాలు శాశ్వత ప్రాతిపదికన, మరో 50 ఉద్యోగాలు ఔటు సోర్సింగ్ విధానంలో భర్తీ చేసుకునేందుకు ఆమోదిస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అవినీతిపరుల ఆట కట్టించడంలో దూకుడుగా వెళుతున్న ఏసీబీ ప్రభుత్వ పరంగా లభించిన భరోసాతో మరింత దూకుడు పెంచే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర బడ్జెట్ నేపథ్యంలో ఏసీబీలో మౌళిక సదుపాయాల కల్పన, అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ తదితర అవసరాల కోసం రూ.50కోట్లు కేటాయించాలంటూ ఏసీబీ డీజీ ఆర్.పి.ఠాకూర్ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ క్రమంలోనే ఏసీబీలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అమరావతి రాజధాని సహా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అవినీతికి ఆస్కారం లేకుండా చూసినప్పుడే అభివృద్ధి వేగంగా సాగుతుందని తరుచూ సీఎం చంద్రబాబు నాయుడు చెపుతుంటారు. ఈ క్రమంలోనే సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఆ శాఖ డీజీ ఆర్.పి.ఠాకూర్‌నేతృత్వంలో అక్రమార్కుల ఆట కట్టించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఇటీవల కాలంలో చర్చనీయాంశంగా మారాయి. పని చేస్తున్న శాఖల్లో తిష్టవేసిన కొందరు రూ.కోట్లు కొల్లగొడుతున్న వైనాన్ని ఇటీవల ఏసీబీ అధికారులు రట్టు చేశారు. ఏడాది కాలంలోనే పట్టణ ప్రణాళిక, మున్సిపల్, రవాణా, పంచాయితీరాజ్, విద్యాశాఖ సహా పలు ప్రభుత్వ శాఖల్లో రూ.2500 కోట్లకు పైగా అక్రమాస్తులను గుర్తించారు. రాష్ట్రస్థాయి అధికారులు తమ హోదాను అడ్డుపెట్టుకొని చేస్తున్న అక్రమాలను కూకటి వేళ్లతో సహా పెకిలించేందుకు ఏసీబీ నిరంతరం ప్రయత్నిస్తోంది. ఇదే సమయంలో తరుచూ లంచం తీసుకుంటున్న అవినీతి ఉద్యోగులను కటకటాల్లోకి నెడుతున్నారు. ఇదే సమయంలో అన్ని జిల్లాల్లో ఏసీబీ జిల్లా కార్యాలయాలను నిర్మిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భవనాలను ప్రారంభించగా ఈ ఏడాది జూన్ నాటికి అన్ని భవనాలు సిద్ధం కానున్నాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాంతాల్లో ఏసీబీ ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందిని, న్యాయమూర్తులను సైతం నియమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. ఏసీబీ అధికారుల పనితీరు మెరుగు పరిచేందుకు ఎంపిక చేసిన వారిని శిక్షణకు పంపారు.

దేశంలోని పేరొందిన సంస్థల్లో వీరు శిక్షణ పొందుతున్నారు. ఓ వైపు శిక్షణ ఇప్పిస్తూనే మరోవైపు సాంకేతికంగా అభివృద్ధి చెందేందుకు డీజీ ఠాకూర్ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇక సిబ్బంది నియామకాలకు కూడా ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో పనితీరు మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఏసీబీలో మెజారిటీ అధికారులు డెప్యుటేషన్‌పై వచ్చి పని చేస్తుంటారు. అయితే క్షేత్రస్థాయి సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకొని నేరుగా నియామకాల కోసం ప్రభుత్వం అనుమతిచ్చినట్లు అధికారులు చెపుతున్నారు. వీలైనంత తొందరలోనే ఇది పూర్తి చేసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు.

రాజధాని రహదారుల కాంట్రాక్టర్‌పై లక్ష్మీపార్థసారథి ఆగ్రహం

అమరావతి ఆంధ్రప్రభ: రాజధాని నిర్మాణ పనుల్లో ప్రధాన భాగంగా ఉన్న రోడ్ల నిర్మాణాలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజువారీ ప్రగతిని సమీక్షిస్తున్న సందర్భంలో అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) అధికారులు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షించాలని, మొత్తం పనులు అన్నింటిని డ్రోన్ల ద్వారా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల్లో భాగంగా ఏడీసీ అధికారులు ముఖ్యంగా సంస్థ సీఎండీ లక్ష్మీపార్థసారథి ప్రతిరోజు ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్లు, వంతెనల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా లక్ష్మీపార్థసారథి, అధికారుల బృందం బుధవారం ప్యాకేజీ 12 పనులను పరిశీలించారు. ఇ 7, ఇ 9, ఇ 11 పనులకు సంబంధించి పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని ఆమె గమనించారు. నవులూరు, కురగల్లు, శాఖమూరు, ఐనవోలు, అనంతవరం గ్రామాల్లో మెగా ఇన్‌ఫ్రా సంస్థ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టింది. అయితే సంస్థకు రోడ్ల నిర్మాణాలకు, అందుకు అనుసంధానంగా నిర్మించాల్సిన వంతెనల నిర్మాణాలకు గాను అవసరమైన యంత్రసామాగ్రి అందుబాటులో లేకపోవడాన్ని లక్ష్మీపార్థసారథి గమనించారు. వెంటనే కాంట్రాక్ట్ సంస్థ మెగా ఇన్‌ఫ్రా బాధ్యుల కోసం సంప్రదించగా అక్కడ కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే ఉండడంతో కాంట్రాక్ట్ సంస్థ తీరుపై ఆమె మండిపడ్డారు. నిర్మాణాలకు అవసరమైన యంత్రాలు లేకుండా పనులు ఎలా సాగిస్తున్నారంటు సంస్థ తీరుపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో కాంట్రాక్ట్ సంస్థ పనితీరుని మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు. ఏడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ మోజెస్ కుమార్ తదితర అధికారులు సిఎండి ఆకస్మిక పరిశీలనలో పాల్గొన్నారు.

డీఏ విడుదలపై ఉద్యోగుల హర్షం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి ఉన్న డీఏలలో ఒక విడత డిఏను విడుదల చేస్తూ రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగుల పక్షాన సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఏపీఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్ బాబు ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు విడతల కరువు భత్యం మంజూరు చేయవలసి ఉందని, ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని భత్యాన్ని విడుదల చేయాలని, పీఆర్సీ ఎరియర్స్ మంజూరు, నూతన పీఆర్సీ నియామకం చేయాలని మంగళారం సీఎంని కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నామన్నారు. పెంచిన 2.092 శాతం డి.ఎ.ను ఏప్రిల్ జీతంతో కలిపి పొందుతారని, మిగిలిన 16నెలల డి.ఎ. ఎరియర్స్ జీపీఎఫ్ ఖాతాలో జమచేస్తారన్నారు. ఉద్యోగులకు సంబంధించి నూతన పీఆర్సీ కమిటీ నియామకం, పీఆర్సీ బకాయిల విడుదలపై కూడా ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో సానకూల ప్రకటన విడుదల చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

అధికారులను నిధించడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నాం

ఇటీవల కాలంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులను నిందించడం పరిపాటిగా మారిందని, ఇది ఎంతమాత్రం మంచి పద్దతి కాదని అశోక్ బాబు అన్నారు. అధికారులు నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటారని, వాటిని కాదని అవసరమైన రీతిలో నిర్ణయాలు తీసుకునే అధికారం అధికార పార్టీకి ఉంటుందన్నారు.

ఇందుకు అమీర్‌పేట అర్బన్ ల్యాండ్ సీలింగ్‌భూముల వ్యవహారమే నిదర్శనమని, అప్పటి సీఎం కె.రోశయ్య అమీర్‌పేట భూములపై అధికారుల నిర్ణయాన్ని కాదని ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అదేవిధంగా మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉండగా క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను సీబీఐ తప్పుపట్టి అధికారులు అరెస్టులైన సంఘటనలు ఉన్నాయన్నారు.


అధికారులను అరెస్టు చేయడాన్ని హైకోర్టు త్రోసిపుచ్చిందన్నారు. రాజకీయ వ్యవస్థదే తుది అధికారమని, వాటిని అమలు చేసే అధికారులది ఎటువంటి తప్పుకాదని గుర్తించుకోవాలన్నారు. అపార రాజకీయ, పరిపాలన అనుభవం ఉన్న విజయసాయిరెడ్డి లాంటి వారు అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని, దీనిని ఉద్యోగ సంఘాల పక్షాన తీవ్రంగా నిరసిస్తున్నామని అశోక్ బాబు, ఉద్యోగ సంఘ నేత విద్యాసాగర్‌లు తెలిపారు.

కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మె... ట్రాన్స్‌కో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

• ఏజెన్సీల ద్వారా సిబ్బందిని తీసుకోవాలని ఆదేశం • ఏపీ ట్రాన్స్‌కో జేఎండీలు దినేష్ పరుచూరి, పి.ఉమాపతి

అమరావతి, ఆంధ్రప్రభ : విద్యుత్ వ్యవస్థలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మె నేపథ్యంలో రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులు, ప్రజలకు విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఏపీ ట్రాన్స్‌కో జేఎండీలు దినేష్ పరుచూరి, పి.ఉమాపతి తెలిపారు. సమ్మె నేపథ్యంలో ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ సౌధ నుంచి రాష్ట్రంలోని అందరు సీఈలు, ఎస్ఈలతో ట్రాన్స్‌కో జేయండీలు విద్యుత్ సరఫరాకు సంబంధించి విద్యుత్ యంత్రాంగం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రత్యామ్నయ ఏర్పాట్లపై టెలీకాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. సమ్మె కారణంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది విధులకు గైర్హాజరైన చోట్ల అవసరమైన సిబ్బందిని ఏజెన్సీల ద్వారా తక్షణం నియమించుకోవాలని, సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ సమ్మె నేపథ్యంలో పవర్ జాయింట్ యాక్షన్ కమిటీ, గుర్తింపు పొందిన యూనియన్ల ప్రతినిధులు, అవుట్ సోర్సింగ్ ప్రతినిధులతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావు చర్చలు జరిపి, సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. రాబోయే నూతన ఆర్థిక సంవత్సరంలో అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి సానుకూల చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెప్పినప్పటికి, సిబ్బంది సమ్మెకు దిగడం పట్ల బాధ కలిగిందని జేయండీ దినేష్ పరుచూరి పేర్కొన్నారు. సమ్మె నేపథ్యంలో విద్యుత్ సరఫరాతో పాటు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలన్నింటిని తీసుకోవాలన్నారు. రిటైర్డు ఇంజనీర్లు, రిటైర్డు సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితి ఎదురైతే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా నైపుణ్యం కలిగిన సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సబ్ స్టేషన్లలో అవసరమైన విద్యుత్ పరికరాలు, పవర్ గ్రిడ్, సోలార్, విండ్ విభాగాల్లో ప్రైవేట్ సంస్థల్లో పని చేస్తున్న నైపుణ్యం కలిగిన సిబ్బంది సేవలను వినియోగించుకునేందుకు ప్రైవేట్ విద్యుత్ కంపెనీల సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఏపి ట్రాన్స్‌కో విజిలెన్స్ జేఎండీ పి.ఉమాపతి మాట్లాడు తూ ఎస్.ఈలు, సీఈలు జిల్లా స్థాయిలో ఎస్పీలతో మాట్లాడి సబ్ స్టేషన్ల వద్ద ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. టెలికాన్ఫరెన్సులో అడిషనల్ సెక్రటరీ సత్యవాణి, సీఈ ట్రాన్స్‌మిషన్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల ఆందోళన వాయిదా



అమరావతి, ఆంధ్రప్రభ: ఏపీఎస్ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు అపరిష్కృత సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రవాణా శాఖా మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చినట్లు ఏపీఎస్ ఆర్టీసీ గుర్తింపు సంఘం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య బుధవారం విలేకరులకు తెలిపారు. దీంతో గురువారం తలపెట్టిన ముట్టడి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నామని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, చైర్మన్ ఆర్.వి.ఎస్.డి.ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ పీవీరమణారెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షులు డిఎస్‌పీరావు తదితరులు పాల్గొన్నారు.

వాతావరణంలో మార్పుల వల్లే
వడగాలుల తీవ్రత...

●గాలిలో తేమపైనా ప్రభావం ●జాతీయ స్థాయి సదస్సులో నిపుణుల అభిప్రాయం



అమరావతి ఆంధ్రప్రభ: వాతావరణంలో అప్పటికపుడు ఏర్పడే మార్పుల వల్ల వడగాలుల తీవ్రత ప్రభావం ఉంటుందని, ఇది గాలిలో తేమపై క రాడా ప్రభావం చూపుతుందని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. వడగాలులపై సంసిద్ధత, ఉపశమన చర్యలు అనే అంశంపై విజయవాడ బందరురోడ్ లోని ఒక హోటల్‌లో బుధవారం సదస్సు జరిగింది. జాతీయ విపత్తుల నివారణ సంస్థ సభ్యుడు ఆర్‌కె జైన్ సదదస్సును ప్రారంభించారు. ఈ సదస్సుకు 17 రాష్ట్రాల నుంచి వాతావరణశాఖ నిపుణులు, విపత్తుల నివారణ సంస్థ బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌కె జైన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంభవించే వడగాలులు, ముందస్తు ఉపశమన చర్యలపై తీసుకోవాల్సిన చర్యలను అధ్యయనం చేసి వాటి ఉత్తమ విధానాలు దేశంలో అమలు చేయడానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగపడ తాయని తెలిపారు. ప్రపంచ దేశాలలో వడగాలులపై అవలంభిస్తున్న విధానాలను పరిశీలించి మన దేశంలో అవలంభించే కార్యాచరణను తగిన విధంగా అమలు పరచాలన్న ఉద్దేశ్యంతో ఈ రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా దేశంలో వడగాలుల తీవ్రత ఏ విధంగా ఉంది దానికి ముందస్తుగా అవలంభించాల్సిన విధానాలు, సాంకేతిక అంశాలు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. జాతీయ విపత్తుల నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్‌వి.తిరుప్పుగ మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల వడగాలుల తీవ్రత ఆధారపడి ఉంటుందని తెలిపారు.


రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వి.శేషగిరిబాబు ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ వాతావరణంలోని చోటు చేసుకున్న మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. ఉష్ణోగ్రతల్లో మారు ప్పలు, వడగాలులపై సంసిద్ధత, ఉపశమన చర్యలపై రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించిందన్నారు. శాఖల వారీగా అమలు చేయాల్సిన ప్రణాళికలు ఈ యాక్షన్ ప్లాన్‌లో ఉన్నట్లు చెప్పారు. ఈ సదస్సులో పాల్గొన్న వారి సలహాలు, సూచనలతో వడగాలులతో సంభవించే నష్టాన్ని తగ్గించడానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1168 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్స్ ద్వారా రోజు వారి, తదుపరి రెండు రోజుల ముందుగానే ఉష్ణోగ్రతల వివరాలను సంబంధిత జిల్లాల కలెక్టర్లకు, అధికారులకు తెలియజేస్తున్నామన్నారు. ప్రారంభ సదస్సు అనంతరం వడగాల్పులపై నిర్వహించిన టెక్నికల్ సదస్సులో నేషనల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రతినిధి అంజలి జైశ్వాల్ వడగాల్పులపై వివరిస్తూ వివిధ దేశాలలో సంభవించిన విపత్తులు, ఇబ్బందులను సోదాహరణంగా వివరించారు. నాగపూర్‌కు చెందిన విశ్వేశ్వరయ్య నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశ్రీ కోటారి వడగాల్పులపై వివరిస్తూ వాతావరణంలో మార్పుల వల్ల విపత్తులు స్వల్పకాలిక, దీర్ఘకాలికంగా ఇబ్బందులు వస్తున్నాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వడగాల్పులు సంభవించడంలో వ్యత్యాసాలు ఉంటున్నా యన్నారు. సాయంత్రం నిర్వహించిన సెషన్‌లో భారత వాతావరణ సంస్థకు చెందిన సైంటిస్టులు డాక్టర్ ఎం.మహాపాత్ర, కమల్ కిషోర్‌లు వడగాల్పులపై ముందస్తు కార్యాచరణను వివరించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వడగాల్పుల తీవ్రతకు సంబంధించి పరిణామాలను ఇందులో చర్చించారు. వడగాలులపై సంసిద్ధత, ఉపశమన చర్యల రెండు రోజుల సదస్సులో రాష్ట్ర, జాతీయ విపత్తుల నివారణ సంస్థ సభ్యులు, 17 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, వివిధ యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా హాజరయ్యారు.

ముందే వచ్చిన వేసవి!

తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఎండలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలుగు రాష్ట్రాల్లో వేసవి తాపం ప్రారంభమైంది. ప్రారంభ దశలోనే మండుటెండలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. 38 నుంచి 40 డిగ్రీల మధ్య నమోదవుతున్న గరిష్ట ఉష్ణోగ్రతల తీవ్రతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాత్రి వేళల్లోనూ ఉష్ణోగ్రతలు 26 డిగ్రీలు దాటుతున్నాయి. దీంతో ఉక్కపోత పెరుగుతోంది. కూల్‌గా ఉండాల్సిన సమయంలో వాతావరణం ఊహించని విధంగా వేడెక్కుతోంది. గత రెండు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతోంది. మధ్యాహ్న సమయాల్లో ఎండలు నడి వేసవిని తలపిస్తున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతల్లో 88 సంవత్సరాల నాటి పరిస్థితులు ఈ ఏడాది పునరావృతమైనట్లు పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. బుధవారం రెండు రాష్ట్రాల్లో ఎండల తీవ్రతను పరిశీలిస్తే సరాసరిగా 38 డిగ్రీలుగా నమోదైంది. ప్రస్తుత సమయానికి ఈ ఉష్ణోగ్రత సాధారణం కన్నా 6 డిగ్రీలు అధికమన్నమాట. శీతాకాలం ఆఖరు సమయం... చలిగా ఉండాల్సిన సమయంలో వాతావరణం వేడెక్కడం పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

పగటిపూటే కాదు, రాత్రివేళల్లోనూ ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఉష్ణోగ్రతల తీవ్రత మరో వారం రోజులపాటు కొనసాగే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రెవెన్యూ విపత్తుల నిర్వహణశాఖ అధికార యంత్రాంగం వాతావరణ స్థితిగతులను నమోదు చేసే అనేక ప్రాంతాల్లో 36 నుంచి 38 డిగ్రీల వరకు, కొన్ని ప్రాంతాల్లో 40 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు 26 నుంచి 28 డిగ్రీలుగా నమోదయ్యాయి. వాతావరణ శాఖ వద్ద ఉన్న అధికారిక లెక్కల ప్రకారం గత మూడేళ్ళ రికార్డును బద్ధలుకొట్టే విధంగా ఈ ఏడాది ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గాలిలో తేమ 70



నుంచి 85శాతం వరకు రికార్డవుతోంది. వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్న అంచనాల ప్రకారం సాధారణంగా శీతాకాలంలోనూ గరిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు దాటకూడదు. అదేవిధంగా గాలిలో తేమశాతం 50 నుంచి 60 మధ్య ఉండాలి. కానీ ప్రతియేటా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు, అకాల వర్షాలతో వాతావరణం సమతుల్యత కోల్పోతున్న కారణంగా ఇలాంటి దుష్ప్రభావాలు సంభవిస్తాయని వాతావరణ నిపుణులు, అధికారులు చెబుతున్నారు.

గతంలో ఏనాడూ ప్రస్తుత సమయానికి ఇంతటి వేడెక్కిన వాతావరణం చూడలేదని పర్యావరణవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఈ విధమైన వింత వాతావరణంపై శాస్త్రవేత్తలు సైతం స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. ఈ విపరీత వాతావరణం సమీప భవిష్యత్తులో ఎలాంటి భయంకర పరిస్థితులకు దారితీస్తుందో అర్థం కావడంలేదు. ఇదిలా ఉంటే, పెరుగుతున్న ఎండలు అన్ని వర్గాల ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా నిత్యకూలీలు, నిర్మాణరంగ కార్మికులు, చిరు వ్యాపారులు, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అనేక రకాలుగా కష్టనష్టాలు ఎదుర్కొనవలసి వస్తోంది.

ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవిస్తుండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అనేక మందికి జలుబు, జ్వరాలు వస్తున్నాయి. వ్యవసాయ కార్మికులు, నిత్య కూలీలు మధ్యాహ్న సమయాల్లో తగు జాగ్రత్తలు పాటించకపోతే జబ్బుల బారిన పడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

భారత వాతావరణ శాఖ తెలిపిన లెక్కల ప్రకారం బుధవారం తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్

ప్రాంతం	ఉష్ణోగ్రత (డిగ్రీలలో)
కాకినాడ	34.0
కళింగపట్నం	33.0
కావలి	37.0
నందిగామ	38.0
నెల్లూరు	38.0
ఒంగోలు	37.5
రెంటచింతల	38.0
తుని	35.0
విశాఖపట్నం	35.0
కర్నూలు	39.0
కడప	37.0
తిరుపతి	37.5
అనంతపురం	38.5

తెలంగాణ

ప్రాంతం	ఉష్ణోగ్రత (డిగ్రీలలో)
హైదరాబాద్	38.0
నిజామాబాద్	37.0
ఆదిలాబాద్	38.0
హన్మకొండ	36.5
మెదక్	38.0
నల్గొండ	38.5
రామగుండం	38.0

హిందూయేతరులను
ఉద్యోగాల నుంచి తొలగించొద్దు

తితిదేకు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) పరిధిలోని దేవాలయాల వెలుపల విధులు నిర్వహిస్తున్న హిందూయేతరులను ఉద్యోగాల నుంచి తొలగించొద్దని తితిదే ను హైకోర్టు తితిదే ను ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఇతర మతాలకు చెందిన వారిని ఉద్యోగాల్లో కొనసాగించాలని తితిదే కార్యనిర్వహణాధికారి(ఈవో)ను ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. తితిదే జారీ చేసిన షోకాజ్ నోటీసులకు వివరణ ఇవ్వాలని ఆ ఉద్యోగులను ఆదేశించిన హైకోర్టు వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించింది. అయితే తితిదే ఈవో జారీ చేసిన షోకాజ్ నోటీసుల చట్టబద్ధతను తర్వాత పరీక్షిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ప్రతివాదులందరినీ ఆదేశించింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ కె.విజయలక్ష్మి తో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని దేవాలయాల్లో హిందూయేతరులు ఉద్యోగం చేయడానికి వీల్లేదనే కారణంతో తమను ఉద్యోగం నుంచి తొలగించేందుకు తితిదే ఈవో జారీ చేసిన షోకాజ్ నోటీసులను కొట్టివేయాలని అభ్యర్థిస్తూ పలువురు ముస్లిం, క్రైస్తవ ఉద్యోగులు హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే. తితిదే జారీ చేసిన షోకాజ్ నోటీసు సమర్ధించేదిగా లేదని ధర్మాసనం ప్రాథమికంగా అభిప్రాయపడింది. అయితే తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు పిటిషనర్లను ఉద్యోగాల నుంచి తొలగించరాదని పేర్కొంటూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది.

పీఈటీ ప్రశ్నపత్రాన్ని తెలుగు, ఆంగ్లంలో ఇవ్వండి

ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ)వ్యవహారంలో పీఈటీ అభ్యర్థులకు ప్రశ్నపత్రాన్ని తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో భాషలో కూడా ముద్రించి ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎస్ పీఎస్సీ) ను హైకోర్టు ఆదేశించింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎమ్మెస్ రామచంద్రరావు బుధవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 28న నిర్వహించనున్న టీఆర్‌టీ పరీక్షలో పీఈటీ తెలుగు మీడియం అభ్యర్థులకు తెలుగుతో పాటు ఇంగ్లీషులో కూడా ప్రశ్నపత్రం ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ నల్గొండ జిల్లాకు చెందిన కె.వెంకటరమణ తోపాటు మరో ముగ్గురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున న్యాయవాది బి.రమేశ్ వాదనలు వినిపిస్తూ ..పీఈటీ సిలబస్ ఆంగ్లంలో ఉందన్నారు. ప్రశ్నలను తెలుగు భాషలో మాత్రమే ఇస్తే అర్థం చేసుకోవడానికి అభ్యర్థులు ఇబ్బందులు పడే అవకాశముందన్నారు. గతంలో నిర్వహించిన పరీక్షల్లో ప్రశ్న పత్రాన్ని రెండు భాషల్లో ముద్రించి ఇచ్చారని తెలిపారు. న్యాయవాది తెలిపిన వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి పీఈటీ ప్రశ్నపత్రాన్ని రెండు భాషల్లో ముద్రించి ఇచ్చేలా చూడాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

విశాఖ సదస్సుకు పకడ్బందీ ఏర్పాట్లు

●మొత్తం 10 కమిటీలు ఏర్పాటు ●ముఖ్యమంత్రి చైర్మన్‌గా స్టీరింగ్ కమిటీ ●ఆర్థిక మంత్రి చైర్మన్‌గా వర్కింగ్ కమిటీ

అమరావతి, ఆంధ్రప్రభ : కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక భాగస్వామ్య సదస్సుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి అతిథ్య రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా పూర్తి స్థాయిలో సహకరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఆటోమొబైల్, టెక్స్‌టైల్, బయోటెక్నాలజీ, ఏరో స్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, విద్యుత్, లెదర్, లైఫ్ సైన్సెస్, మినరల్, పెట్రో కెమికల్ వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలతో పాటు అమరావతికి పెట్టుబడులు ఆకర్షించే దిశగా సదస్సులో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే మొత్తం పది కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సదస్సు మూడు రోజుల పాటు సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలు చర్యలు తీసుకుంటాయి. వీటిలో ప్రధానమైన స్టీరింగ్ కమిటీకి చైర్మన్‌గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యవహరిస్తున్నారు. సభ్యులుగా ఆర్థిక, పరిశ్రమల, పంచాయతీరాజ్, మున్సిపల్, మానవ వనరుల అభివృద్ధి, సమాచార, కార్మిక ఉపాధి, న్యాయ శాఖ మంత్రులు యనమల రామకృష్ణుడు, ఎన్.అమర్నాథ్ రెడ్డి, నారా లోకేష్, పొంగూరు నారాయణ, గంటా శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసులు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్రలతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, సీఎం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, విద్యుత్, ఐటీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, టూరిజం, పరిశ్రమల శాఖ కార్యదర్శులు, ఏపీ ఎకనమిక్ బోర్డు సీఈవో, పరిశ్రమల శాఖ కమిషనర్ సీఐఐకు చెందిన డైరెక్టర్ జనరల్ మరో నలుగురు సభ్యులుగా ఉంటారు.

వర్కింగ్ కమిటీ..

వర్కింగ్ కమిటీని 22 మందితో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు చైర్మన్‌గా, కన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సదరన్ రీజియన్ డిప్యూటి చైర్మన్ కో-చైర్మన్‌గా, పరిశ్రమల శాఖ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్, విద్యుత్, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, ఆర్థిక, టూరిజం, జీఏడీ పొలిటికల్ కార్యదర్శులు, ఏపీ ఈడీబీ సీఈవో, పరిశ్రమల కమిషనర్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్, విశాఖపట్నం కలెక్టర్, వుడా వైస్ చైర్మన్, జీవిఎంసీ కమిషనర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్, వైజాగ్ పోలీస్ కమిషనర్, హైదరాబాద్, విశాఖపట్నం కస్టమ్స్ చీఫ్ కమిషనర్, వైజాగ్ ఎయిర్‌పోర్టు డైరెక్టర్, సీఐఐ నుంచి మరో నలుగురు సభ్యులుగా ఉంటారు.

సెక్యూరిటీ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కమిటీ ..

శాంతి, భద్రతల విభాగం అడిషనల్ డైరెక్టర్ జనరల్ చైర్మన్‌గా విశాఖపట్నం పోలీసు కమిషనర్, కన్వీనర్‌గా, సెక్యూరిటీ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో విశాఖపట్నం కలెక్టర్, ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఐఐ నుంచి ఇద్దరు ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. దీంతోపాటు సిటీ బ్యూటిఫికేషన్ కమిటీ, కల్చరల్ కమిటీ, ఎగ్జిబిషన్ కమిటీ, మీడియా పబ్లిసిటీ కమిటీ.ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ .. బిజినెస్ అలయెన్సెస్ డెవలప్‌మెంట్ కమిటీ .. ప్రోటోకాల్ కమిటీలను ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు మూడు రోజుల భాగస్వామ్య సదస్సు నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయాలను మంజూరు చేసింది. కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీకి ఆంధ్రప్రదేశ్ వాటాగా, అతిథ్య రాష్ట్రం తరుపున ఈ మొత్తాన్ని వెచ్చించడం జరుగుతుంది.

టీటీడీ అధికారిపై సభ్యుల మండిపాటు

●ప్రజాప్రతినిధుల హక్కులను హరించారని ఆవేదన ●ప్రభుత్వానికి ఫిర్యాదు చేసే యోచన

అమరావతి, ఆంధ్రప్రభ : టీటీడీ అధికారులు శాసన సభ్యుల పట్ల అనుసరించిన వైఖరిని అసెంబ్లీ కమిటీ సభ్యులు తప్పుబడుతున్నారు. అసెంబ్లీ కమిటీ సభ్యుల హక్కులను హరించేలా వ్యవహరించిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులపై చర్య తీసుకోవాలంటూ తాజాగా శాసనసభా అండర్‌టేకింగ్స్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. కమిటీ సభ్యుల కథనం ప్రకారం ఈ నెల 15,16 వ తేదీలలో తిరుపతిలో ఏపీ అసెంబ్లీ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ సమావేశం జరిగింది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యులకు వసతి, దర్శనం, రవాణా వసతులు కల్పించాల్సి వుంది. అదే విధంగా ఎలాంటి రుసుమును కూడా వసూలు చేయరాదనే నిబంధనలు వున్నాయి. కానీ అసెంబ్లీ కమిటీ సభ్యులనుంచి మాత్రం ఇతరుల మాదిరిగానే రుసుము వసూలు చేయడంతో పాటు తమను ఆధార్ కార్డు చూపించమంటూ అవమానకరంగా వ్యవహరించారని సభ్యులు ప్రధాన కార్యదర్శి దృష్టికి తేనున్నారు. ప్రత్యేకించి టిటిడి ఒఎస్‌డి లక్ష్మీనారాయణ ప్రొటోకాల్ విషయంలోనూ తమకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించేలా ప్రవర్తించారని, ఆ అధికారి నిర్వాకంపై తగిన చర్యలు తీసుకుని విధుల నుంచి తప్పించి బదిలీ చేయాలంటూ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయనున్నారు.ఈ ఘటనతో ఆగ్రహంతో వున్న కమిటీ సభ్యులు త్వరలోనే రాష్ట్ర శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు ఫిర్యాదు చేసే యోచనలో వున్నారు. తిరుపతిలో జరిగిన హక్కుల కమిటీ సమావేశంలో పాల్గొన్న వారిలో చైర్మన్ కాగిత వెంకట్రావుతో పాటు సభ్యులు కోరముట్ల శ్రీనివాసులు, చిర్ల జగ్గిరెడ్డి, గౌనివారి శ్రీనివాసులు తదితరులున్నారు.

దేశ రాజధానిలో
తెలుగు సౌరభాలు

ఘనంగా మాతృభాషా దినోత్సవం వేడుకలు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : దేశ రాజధానిలో తెలుగు సౌరభం వెల్లివిరిసింది. ఆదిలీలా ఫౌండేషన్, టీమ్ ఏపీ భవన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో మాతృ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బహు భాషాతనాన్ని, భాషా - సాంస్కృతిక భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా ఫిబ్రవరి 21వ తేదీన మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంబేద్కర్ ఆడిటోరియంలో విభాగాల వారీగా నిర్వహించిన కార్యక్రమాల్లో తెలుగు వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒక నిమిషం పాటు పూర్తిగా తెలుగులో మాట్లాడడం, ఒక నిమిషంలో తెలుగు కవితలు, ఒక నిమిషం తెలుగులో హాస్య గుళికలు, మూడు నిమిషాలు తెలుగులో వక్తృత్వ పోటీలు, తెలుగులో పర్యాయ పదాలు, తెలుగు పద్యాల పోటీలు... ఇలా అంశాల వారీగా నిర్వహించిన పోటీల్లో అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన వారు బహుమతులు అందజేశారు. పర భాష మోజులో మాతృ భాషను మర్చిపోతున్న వారి కోసం ప్రతి ఏడాదీ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వహకులు ఆదినారాయణ తెలిపారు.

మానసిక ఒత్తిడిని జయించడంపై
పాఠ్యాంశం పెట్టాలి

● తోటివారి మానసిక ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి ●ప్రపంచ ఐటీ సదస్సులో దీపికా పదుకునే



హైదరాబాద్, ఆంధ్రప్రభ : మానసిక ఒత్తిడిని జయించడంపై పాఠశాల స్థాయిలోనే పాఠ్యాంశంగా పెట్టి చిన్నారుల్లో అవగాహన కల్పించాలని ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకొనే సూచించారు. పిల్లల మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, మన నుంచి ఎలాంటి అంశాలు దాచి పెడుతున్నారో పసిగట్టాలని ఆమె చెప్పారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రపంచ ఐటి సదస్సు ముగింపు రోజున బుధవారం ఆమె పాల్గొన్నారు. మానసిక దృఢత్వం అన్న అంశంపై ఆమె ప్రసంగించారు. తాను మానసికంగా కృంగిపోయి మళ్ళీ మానసిక దృఢత్వంతో సాధారణ మనిషిగా మారిన స్థితిని ఆమె వివరించినపుడు సదస్సులోని ప్రతినిధులంతా హర్షధ్వానాలతో ఆమెకు అభినందనలు తెలిపారు. మానసిక ఆనందంపై పలువురు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం చెప్పారు.

ఈ సందర్భంగా దీపికా మాట్లాడుతూ, పాఠశాల వయసులో మానసిక ఆందోళనలకు గురైతే వారిలో ధైర్యంనింపి ప్రేమానురాగాలతో అక్కున చేర్చుకుంటే ఊరట చెందుతారని ఆమె చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను ఒంటరిగా ఉంచవద్దని, వారితో తరచూ మాట్లాడి భయాందోళనలను పోగొట్టాలని దీపికా పదుకునే చెప్పారు.

మానసిక నిస్పృహ, కుంగుబాటు ప్రపంచ వ్యాప్తంగా ఓ అంటువ్యాధిలా మారిందని, ప్రతి ఐదుగురిలో ఒకరు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. సామాజిక చైతన్యంతోనే దీనికి పరిష్కారం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తాను ఒంటరిననే భావనను దరిచేరకుండా చూసుకోవాలన్నారు. సామాజికంగా అందరిలో కలిసిపోవాలనీ, నలుగురితో కలిసి సమస్యలను చెప్పుకుని ఉపశమనం పొందితే కొంతమేరకు మనశ్శాంతి కలుగుతుందన్నారు. అలాగే నిత్యం మనతో కలిసి ఉండేవారు ఏ అంశాన్ని మనకు ఏ విధంగా చెబుతున్నారన్న దాన్ని గమనించాలని, వాళ్ళలో వస్తున్న మార్పులు, చికాకును పసిగడితే వారిలో వస్తున్న మార్పులను గమనిస్తే వారి మానసిక పరిస్థితి తెలుసుకోవచ్చునని ఆమె చెప్పారు. వివిధ కారణాలతో తలెత్తే మానసిక ఆందోళనలకు గురైన వారికి అండగా నిలవాలని, వారితో తరచూ మనం మాట్లాడితే ఉపశమనం పొందుతారని దీపికా అన్నారు.

డిప్రెషన్ అనేది ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని, పని ఒత్తిడి, పరిస్థితుల ప్రభావంతో నిస్పృహకు లోనవుతున్నారని ఆమె చెప్పారు. ఈ పరిస్థితులలో వారిలోని ఆలోచనలు, దృఢసంకల్పం గెలిపిస్తుందని, దీనికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఆమె చెప్పారు. తాను కూడా ఒక దశలో మానసికంగా కృంగిపోయానని, ఈ పరిస్థితుల్లో తన తల్లి తనకు అండగా నిలిచిందని, మళ్ళీ మామూలు మనిషిని అయ్యానని దీపికా చెప్పారు. డిప్రెషన్‌లోకి పోయిన తాను ఏం చేస్తున్నానో తెలియని స్థితిలో ఉండే దానినని, ఆలోచనలు, మనసు తన అదుపులో లేకపోవడంతో చనిపోవాలని అనుకున్నానని ఆమె తన గతాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ పరిస్థితి నుంచి తన తల్లి కాపాడి తనను మామూలు మనిషిని చేశారని ఉద్వేగభరితంగా అన్నారు. మానసిక కుంగుబాటుకు అధైర్య పడవద్దని, ఈ దశలో కుటుంబ సభ్యులే అండగా నిలిచి మార్పులు తేవాలని దీపికా సూచించారు.

వ్యాపార, వాణిజ్య రంగంలో తీరిక లేకుండా గడుపుతారని, ఈ రంగంలో 42శాతం మంది మానసిక ఒత్తిడికి లోనవుతుంటారని ఆమె చెప్పారు. కార్పొరేట్ కార్యాలయాల్లో సిబ్బందికి ఆటవిడుపుతో పాటు మానసిక నిపుణులను కూడా అందుబాటులో ఉంచాలని దీపికా సూచించారు. మానసిక ఒత్తిడిలో ఉన్నవారికి పక్కవారి ఓదార్పు, మానవతా స్పర్శ ఎంతో ఉపకరిస్తుందని, సానుకూల దృక్పథంతో ఓదార్చాలని దీపికా సూచించారు.

రెప్పపాటులో ఘోర ప్రమాదం

తొమ్మిది మంది దుర్మరణం

మహబూబ్‌నగర్, ప్రభన్యూస్ బ్యూరో : రెప్పపాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తొమ్మిది మంది ప్రాణాలను బలిగొనగా.. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. ఈ విషాధ ఘటన వనపర్తి జిల్లా , కొత్తకోట మండలం కనిమెట్ట వద్ద బుధవారం ఉదయం చోటు చేసుకుంది. కడప జిల్లా కేంద్రానికి చెందిన సూరిబాబు (52) దాదాపు 20 సంవత్సరాల క్రితం హైదరాబాద్ నగరానికి వలస వచ్చి దిండులు తయారు చేయించి అమ్మకం సాగిస్తు సరూర్ నగర్ మండలం బడంగ్‌పేటలో ఉంటున్నాడు. ఇతడికి అనంతపురం జిల్లా, పూలకుండ్ల మండలం , మేకల చెరువు గ్రామానికి చెందిన రాజమ్మ ఆలియాస్ రాజేశ్వరి కుమార్తె సునితతో (20)ఏళ్ల క్రితం వివాహం జరిగింది, రాజమ్మ వయస్సు మీద పడటంతో కూతురుతో కలిసి ఉంటుంది. సూరిబాబు, సునిత దంపతులకు మౌనిక, కల్పన అనే ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మౌనికకు వివాహం కాగా కల్పనకు సంబంధాలు వెతుకుతున్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లా, కల్లూరులో సూరిబాబు మేనత్త ప్రసూన మనవడు సాయి వివాహ వేడుకకు హాజరయ్యారు.



బుధవారం ఉదయం ఆరు గంటలకు సొంత రెనాల్డ్‌పల్స్ వాహనం టీఎస్ 08 ఈక్యూ 8108లో సూరిబాబు, సునిత, కల్పన, రాజమ్మ, ప్రసూనలు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం కొత్తకోట మండలం కనిమెట్ట వద్దకు చేరుకోగానే హైదరాబాద్ నుంచి వస్తున్న మహీంద్రవెరిటో కారు టీఎస్ 08 యూఏ 3801వేగంగా వస్తూ అదుపు తపి ్ప రోడ్డు ఆవతలి వైపునకు వచ్చి సూరిబాబు కుటుంబం ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టింది. ఉదయం 8 గంటలకే పెళ్లి ముహూర్తం ఉండటంతో తొందరగా చేరుకోవాలనే ఆత్రుతలో వాహనాన్ని మితిమీరిన వేగంతో బీరప్ప నడుపుతూ కొత్తకోట మండలం కనిమెట్ట వద్దకు చేరుకోగానే అదుపు తప్పి అవతలివైపుకు వెళ్లింది.

రెండు వాహనాలు మితిమీరిన వేగంతో ఉండటం వల్ల ఒకదానికొకటి ఢీ కొనడంతో రెండు వాహనాలు నుజ్జునుజ్జుయ్యాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో సూరిబాబు, ప్రసూన, రాజమ్మ, బీరప్ప, అంజనేయులు, రాజు, మల్లేష్‌లు అక్కడి కక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన సునీత, కల్పన, నరేష్, మొగులయ్యలను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సునిత, నరేష్‌లు మృతి చెందారు. కల్పన, మొగులయ్యల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్‌కు తరలించారు. తొమ్మిది మృతదేహాలకు వనపర్తి జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అందజేశారు.

క్రీడాప్రభ

VIJAY HAZARE TROPHY

విజయ్ హజారే ట్రోఫీ

సెమీఫైనల్లో మహారాష్ట్ర, కర్నాటక

న్యూఢిల్లీ: విజయ్ హజారే ట్రోఫీలో మహారాష్ట్ర, కర్నాటకలు సెమీస్‌కు చేరాయి. బుధవారం ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో జరిగిన తొలి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కర్నాటక బ్యాటింగ్‌ను ఎంచుకుని నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసింది. కర్నాటక ఇన్నింగ్స్‌లో ఓపెనర్ మయాంక్ అగర్‌వాల్, రవికుమార్ సావంత్‌లు సెంచరీలతో ఆకట్టుకున్నారు. కెప్టెన్ కరుణ్ నాయర్ 10 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టును కర్నాటక బౌలర్లు 42.5 ఓవర్లలోనే 244 పరుగులకు ఆలౌట్ చేశారు. దీనితో కర్నాటక 103 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. లెగ్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్ అద్భుతంగా రాణించి 6.5 ఓవర్లలో 31 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. మీడియం పేసర్ స్టువర్ట్ బిన్నీ 8 ఓవర్లలో 45 పరుగులిచ్చి 3 వికెట్లు చేజిక్కించుకున్నాడు. సందీప్, అంబటి రాయుడు క్రీజులో ఉన్న సమయంలో హైదరాబాద్ గెలుస్తుందనిపించినప్పటికి.. రాయుడు(64) ఔట్ కావడంతో పరిస్థితి దిగజారింది. హైదరాబాద్ బ్యాట్స్‌మన్లలో తెలుకపల్లి రవితేజ 53 పరుగులు చేయగా, బావనాంక సందీప్ 42 పరుగులు చేశాడు.

సంక్షిప్త స్కోర్లు

కర్నాటక : 347/8(50 ఓవర్లు) (మయాంక్ అగర్‌వాల్ 140, రవికుమార్ సామంత్ 125,మహ్మద్ సిరాజ్ 5/59, రవి కిరణ్ 2/61)

హైదరాబాద్: 244 ఆలౌట్(50 ఓవర్లు) (రవితేజ 53, అంబటి రాయుడు 64, సందీప్ 42, శ్రేయాస్ గోపాల్ 5/35, స్టువర్ట్ బిన్నీ 3/45,

మహారాష్ట్ర గెలుపు

ఇక్కడి పాలం ఎ స్టేడియంలో జరిగిన మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మహారాష్ట్ర ఆల్‌రౌండ్ ప్రతిభ చూపి సెమీస్‌కు చేరింది. మహారాష్ట్ర ముంబైపై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మరాఠ జట్టు అన్ని రంగాల్లో రాణించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబైను నిర్ణీత 50 ఓవర్లలో 222 పరుగులకే మహారాష్ట్ర బౌలర్లు కట్టడి చేశారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన మహారాష్ట్ర జట్టు 46.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ముంబై ఇన్నింగ్స్‌లో శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్‌లు పర్వాలేదనిపించారు. అయ్యర్ 35 పరుగులు చేసి ఔటవగా, యాదవ్ 69 పరుగులు చేసి ఔటయ్యాడు. మిగతా బ్యాట్స్‌మన్లు అంతగా రాణించలేదు. ఇటీవల అండర్-19 ప్రపంచకప్‌ను సాధించిన జట్టు కెప్టెన్ పృథ్వీషా ఈ మ్యాచ్‌లో ఆడుతూ 14 పరుగులు మాత్రమే చేశాడు. మహారాష్ట్ర బౌలర్లలో ప్రదీప్ రాదె రాణించి 10 ఓవర్లలో 57 పరుగులిచ్చి 3 వికెట్లు కూల్చాడు. ప్రశాంత్ కోరె 10 ఓవర్లలో 34 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. అనుమప్, సత్యజిత్, దివ్యాంగ్‌లు తలా ఒక వికెట్ చేజిక్కించుకున్నారు. మొత్తానికి ముంబై జట్టు 9 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మహారాష్ట్ర ఓపెనర్లలో రుతురాజ్ గ్వైక్వాడ్ 12 పరుగులుచేసి వెనుతిరగగా, మరో ఓపెనర్ శ్రీకాంత్ ముండే 70 పరుగులు చేసి రనౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. రెండో వికెట్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రాహుల్ త్రిపాఠి 49 పరుగులు చేసి ఔటయ్యాడు. అప్పటికి జట్టు స్కోరు 30.1 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 135 పరుగులు. క్రజులో ఉన్న అంకిత్ బావ్‌నే, నౌషాద్ షేక్‌లు ఓపికగా ఆడుతూ.. జట్టుకు విజయం చేకూర్చారు. నేడు జరుగనున్న మరో రెండు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో సౌరాష్ట్ర బరోడాతో తలపడనుండగా, ఆంధ్ర జట్టు ఢిల్లీతో ఢీకొంటుంది.

సంక్షిప్త స్కోర్లు

ముంబై: 222/9(50 ఓవర్లు) (సూర్యకుమార్ యాదవ్ 69, సత్యజీత్ బచ్చావ్ 1/37, ప్రశాంత్ కొరే 2/34, ప్రదీప్ దాదే 3/57)

మహారాష్ట్ర:224/3(46.5 ఓవర్లు), (శ్రీకాంత్ ముండే 70, నౌషాద్ షేక్ 51 నాటౌట్, రాహుల్ త్రిప్తి 49), శివం మల్హోత్రా 1/29, శామ్స్ ములాని 1/45

పుంజుకున్న సఫారీలు

సెంచూరియాన్: దక్షిణాఫ్రికా పుంజుకుంది. సెంచూరియాన్‌లో ఉత్కంఠ భరితంగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో డుమిని సేన 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు సాధించాల్సిన దశలో డుమిని, బెహ్రాదీన్ జంట ఒత్తిడిని ఎదుర్కొని తమ జట్టును విజయ పథాన నిలిపారు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్లు భారత బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును పెంచారు. వారి తొలి వికెట్ నాల్గవ ఓవర్లో పడింది. స్మట్స్(2) ఉనాద్కత్ బౌలింగ్‌లో రైనాకు క్యాచిచ్చి ఔటయ్యాడు. బ్యాటింగ్ వచ్చిన డుమిని తెలివిగా ఆడుతూ స్కోరును పెంచుతున్న దశలో హెన్రిక్స్26 పరుగులుచేసి ఠాకూర్ బౌలింగ్‌లో పాండ్యాకు క్యాచిచ్చి వెనుదిరిగాడు. అనంతరం బ్యాటింగ్‌కు క్లాసెన్ వచ్చి కెప్టెన్‌కు జత కలిశాడు. క్లాసెన్ 22 బంతుల్లో 50 తన అర్ధ శతకంను పూర్తిచేసుకున్నాడు. 14వ ఓవర్లో క్లాసెన్(69) ఉనాద్కత్ బౌలింగ్‌లో ధోనికి క్యాచిచ్చి ఔటయ్యాడు. మిల్లర్ వచ్చి డుమినికి జత కలిశాడు. ఇక్కడినుంచి మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. ఆదుకుంటాడనుకున్న మిల్లర్(5) పాండ్యా బౌలింగ్‌లో ఠాకూర్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. బెహ్రాదీన్ వచ్చాడు. 16 ఓవర్లలో సఫారీల స్కోరు156/4. సఫారీలు గెలుపుకోసం 24 బంతుల్లో 33పరుగులు చేయాలి. భువనేశ్వర్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. బంతులు, పరుగుల మధ్య తేడా కొంచెం తగ్గింది. చివరి రెండు ఓవర్లో 16 పరుగులు చేయాల్సి ఉంది. 19వ ఓవర్‌ను ఉనాద్కత్ బౌలింగ్‌కు దిగాడు. అయితే ఈ వ్యూహం ఫలించలేదు. సఫారీలు ఇంకా 8 బంతులు మిగిలి ఉండగానే సఫారీలు విజయ్ సాధించారు. అంతకు ముందు టాస్ గెలిచిన సఫారీ కెప్టెన్ డుమిని బౌలింగ్ చేయడానికి నిశ్చయించుకున్నాడు. భారత ఇన్నింగ్స్‌ను శిఖర్ ధావన్, రోహిత్ శర్మ ప్రారంభించారు. మోరిస్, జూనియర్ డాలాలు ఆరంభం నుంచే పదునైన బంతులతో విరుచుకు పడ్డారు. రెండో ఓవర్ తొలి బంతికే డాలా రోహిత్ శర్మను డౌకౌట్ చేశాడు. అప్పటికి భారత్ స్కోరు ప్రారంభించలేదు. అనంతరం బ్యాటింగ్ వచ్చిన రైనాలు దాటిగా బ్యాటింగ్ చేయడం ప్రారంభించారు. తొలుత రెండు పరుగులతో తన ఖాతాను ప్రారంభించిన రైనా అనంతరం ఫోర్ కొట్టాడు. మరోవైపు ధావన్ తన పరుగుల ఖాతాను తొలుత ఫోర్ కొట్టి ప్రారంభించాడు. అనంతరం సిక్సర్, మళ్లీ ఫోర్ ఇలా సాగింది ధావన్ బ్యాటింగ్ అయితే.. 5వ ఓవర్లో డుమిని బౌలింగ్‌లో ధావన్ 24(14 బంతులు) బెహ్రాదీన్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. ధావన్ మూడు ఫోర్లు రెండు సిక్సర్లు బాదాడు. అనంతరం కోహ్లీ బ్యాటింగ్ వచ్చి ఒక పరుగు చేసి డాలా ఆఫ్ స్టంప్‌కు అవల వేసిన బంతిని ఆడబోయి కీపర్ క్లాసెన్ క్యాచిచ్చి ఔటయ్యాడు. మనీష్ పాండే వచ్చి రైనాకు జతకలిశాడు. 10 ఓవర్లు ముగిసే సరికి భారత్ మూడు వికెట్లకు 85 పరుగులు చేసింది. పెహ్లుక్‌వాయో వేసిన 11ఓవర్ నాల్గవ బంతికి రైనా30(24 బంతులు) ఎల్బీడబ్ల్యుగా వెనుదిరిగాడు. అనంతరం ధోనీ బ్యాటింగ్ వచ్చి మనీష్ పాండేతో కలసి స్కోరులో వేగం పెంచాడు. 15 ఓవర్ చివరి బంతికి పాండే తన అర్ధ శతకంను పూర్తి చేసుకున్నాడు. ఇందుకు అతను 33 బంతులాడాడు. అప్పటికి భారత్ స్కోరు 124/4. ధోని, పాండేలు జాగ్రత్తగా ఆడుతూ స్కోరును పెంచారు. 19ఓవర్లో మోరిస్ వేసిన బంతిని పైకి లేపాడు. మిడాఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న డాలా క్యాచ్‌ను పట్టాలని ప్రయత్నించి విఫలమయ్యాడు. సిక్సర్‌గా మారింది. 20 ఓవర్లు ముగిసే సరికి భారత్ నాలుగు వికెట్లు కోల్పోయి 188 పరుగు లు చేసింది. ధోని తన అర్ధ శతకంను పూర్తి చేసుకొని 52 పరుగులు, పాండే 79 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

భారత్ పై 6 వికెట్ల తేడాతో విజయం
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ క్లాసెన్

భారత్ బ్యాటింగ్: దావన్ (సి) బెహ్రాదీన్ (బి) డుమిని 24, రోహిత్ శర్మ ఎల్బీడబ్ల్యు జూనియర్ డాలా 0, కోహ్లీ (సి) క్లాసెన్(బి) డాలా 1, రైనా ఎల్బీడబ్ల్యు (బి) పెహ్లుక్‌వాయో 30, మనీష్ పాండే 79 నాటౌట్, ధోని 52 నాటౌట్ (మొత్తం20 ఓవర్లలో 188/4) ఎక్స్ట్రాలు 2, వికెట్ల పతనం: 0-1, 44-2,45-3,90-4,
బౌలింగ్: మోరిస్ 4-1-42-0, జూనియర్ డాలా 4-2-28-2, పీటర్సన్ 4-0-51-0, డుమిని 2-0-13-1,తాబారిజ్ షమ్సి 2-0-23-0,పెహ్లుక్‌వాయో 2-0-15-1, స్మట్స్ 2-0-15-0.

దక్షిణాఫ్రికా బ్యాటింగ్: హెండ్రిక్స్ (సి) పాండ్యా (బి) శార్దూల్ ఠాకూర్ 26, స్మట్స్ (సి) రైనా (బి) ఉనాద్కత్ 2, డుమిని నాటౌట్ 64, క్లాసెన్ (సి) ధోని (బి) ఉనాద్కత్ 69, మిల్లర్ (సి) ఠాకూర్ (బి) పాండ్యా 5, బెహ్రాదీన్ నాటౌట్ 16, **బౌలింగ్:** భువనేశ్వర్ కుమార్ 2-0-12-0, శార్దూల్ ఠాకూర్ 4-0-31-1, జయ్‌దేవ్ ఉనాద్కత్ 3.4-0-42-2, చాహల్ 4-0-64-0, పాండ్యా 4-0-31-1



డుమిని సారథ్యంలోని దక్షిణాఫ్రికా జట్టు పుంజుకుంది. సరికొత్త వ్యూహంతో భారత్‌ను చిత్తు చేసింది. సిరీస్ ఆసక్తిగా మారింది. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత్ మరికొన్ని పరుగులు చేస్తే ఫలితం వేరుగా ఉండేదని పరిశీలకులు అంటున్నారు. మూడో మ్యాచ్ మిగిలివుంది. శనివారం జరుగనున్న ఈ మ్యాచ్ సిరీస్ ఫలితాన్ని నిర్ణయిస్తుంది.

గోల్ఫ్ క్రీడాకారులను ప్రోత్సహించాలి

విదేశాల్లో ఈ ఆటకు మంచి ఆదరణ
కేంద్ర పర్యాటక కార్యదర్శి



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : మనరాష్ట్రంలోనూ, దేశంలోనూ గోల్ఫ్ క్రీడాకారులు చాలామంది ఉన్నారని అలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యాటక కార్యదర్శి రశీవర్మ (ఐఏఎస్) పేర్కొన్నారు. బుధవారం గోల్కొండ మాస్టర్-2018 గోల్ఫ్ పోటీల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోల్ఫ్ క్రీడకు విదేశాల్లో ఆదరణ ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ క్రీడపై అందరూ ఆసక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ టోర్నమెంట్‌ను తెలంగాణ ప్రభుత్వం ముందుండి నడిపించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి పలు రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి క్రీడా కారులు పాల్గొంటున్నారని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటక కార్యదర్శి (ఐఏఎస్) బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముందుంటుం దన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్తం గా గుర్తింపు వస్తుందన్నారు. గోల్ఫ్ అనేది ఒక మంచి క్రీడని. దీనిని నేర్చుకోవడం కష్టతరమన్నారు. ఈ ఆటపై పట్టు సాధించడానికి క్రీడాకారుడికి ఏకాగ్రత అవసరమన్నారు. ఈ టోర్నమెంట్ 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరుగుతుందన్నారు. విజేతలకు ప్రైజ్ మనీ చివరి రోజు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు బీవీ పాపారావు, హెచ్‌జీఏ అధ్యక్షుడు జే.విక్రమ్ దేవ్‌రావు, హెచ్‌జీఏ కెప్టెన్ దయాకర్ రెడ్డి, శ్రీకాంత్‌రావు, ఉత్తమ్‌సింగ్, సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో మహిళా టీ20 రద్దు

సెంచూరియాన్: మహిళా టీ20కి వాన దేవుడు అడ్డొచ్చాడు. బుధవారం ఇక్కడి సూపర్ స్పోర్ట్స్ పార్క్‌లో దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య జరిగిన నాలుగో టీ20 మ్యాచ్ మధ్యలోనే ఆగిపోయింది. 15.3 ఓవర్ల ఆట అనంతరం వర్షం రావడంతో ఆటను నిలిపివేశారు. అప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు మూడు వికెట్ల నష్టానికి 130పరుగులు. వర్షం తెరిపినివ్వక పోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సిరీస్‌లో ఇప్పటికే భారత్ 2-1 ఆధిక్యంతో ఉంది. మరొక మ్యాచ్ శనివారం ఆడాల్సి ఉంది. ఇక భారత్‌కు సిరీస్ ఓటమి భయమే లేదు. ఒకవేళ చివరి టీ20లో ఓడినప్పటికి సిరీస్ డ్రాగా ముగుస్తుంది. టాస్ గెలిచిన భారత మహిళ జట్టు బౌలింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఓపెనర్లు లీ, కెప్టెన్ నెయ్‌కెర్క్ దాటిగా ఆడారు. దక్షిణాఫ్రికా తొలి వికెట్ 13 ఓవర్లో 103 పరుగుల వద్ద పడింది. నెయ్‌కెర్క్ 55 పరుగులు చేసి దీప్తి శర్మ బౌలింగ్‌లో రుమేలి ధార్‌కు క్యాచిచ్చి ఔటయింది. అనంతరం ట్రైయాన్ బ్యాటింగ్‌కు వచ్చి 2 పరుగులు చేసి పూనం యాదవ్ బౌలింగ్‌లో రుమేలికి క్యాచిచ్చి వెనుదిరిగింది. తర్వాత సునే ల్యూస్ బ్యాటింగ్‌కు వచ్చి 5 పరుగులు చేసి దీప్తికి ఎల్బీడబ్ల్యుగా దొరికిపోయింది. లీ 58 పరుగులతో, డు ప్రీజ్ 2 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3ఓవర్లలో 33 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా పూనం యాదవ్ 3 ఓవర్లలో 23 పరుగులిచ్చి ఒక వికెట్ చేజిక్కించుకుంది.

శ్రీలంకలో ముక్కోణపు టోర్నీకి భువీ, బుమ్రాలకు విశ్రాంతి?

ఈవారంతంలో ఆటగాళ్ల ఎంపిక

న్యూఢిల్లీ: ఫాస్ట్ బౌలర్లు, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రాలపై పడుతున్న ఒత్తిడిపై జాతీయ సెలక్షన్ కమిటీ దృష్టి సారించనుంది. శ్రీలంకలో మార్చి 6 నుంచి 18 వరకు సాగనున్న ముక్కోణపు సిరీస్‌కు భారత్ జట్టును ఎంపిక చేసేందుకు ఎమ్మెస్కే ప్రసాద్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ ఈ వారాంతంలో భేటీ కానుంది. విరాట్ కోహ్లీ పరిస్థితి వేరుగా ఉంది. కోహ్లీ దక్షిణాఫ్రికాలో అన్ని మ్యాచుల్లో ఆడినప్పటికి ఈ టోర్నీలో ఆడకూడదన్న నిర్ణయం తీసుకోవడం అతనిపైనే ఉందని బీసీసీఐ అన్నట్లు సమాచారం. 'ఒకవేళ కోహ్లీ విశ్రాంతి కావాలనుకుంటే అది దొరుకుతుంది. అది విరాట్‌కే వదిలిపెట్టడం జరిగింది. ఈ సీజన్లో చివరిదైనా ఈ టీ 20 టోర్నీలో కోహ్లీ ఆడేందుకు మొగ్గుచూపవచ్చు. ఈ టోర్నీ ముగిసిన అనంతరం.. పక్షంరోజులకే ఐపీఎల్‌లో పాల్గొనాల్సి ఉంటుంది 'అని బీసీసీఐ ఉన్నతాధికారి ఒకరు మీడియాతో అన్నారు. ఇదే విషయాన్ని సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ప్రసాద్‌ను మీడియా ప్రతినిధి అడుగగా, ఆయన సమాధానం దాటవేశారు. అయితే నిరంతర ఆటతో ఒత్తిడి గురవుతున్న బుమ్రా, భువీలు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరిలో ఒకరికి విశ్రాంతి ఇచ్చి కేరళ బౌలర్ బాసిల్ థాంపిని శ్రీలంక టూర్‌కు ఎంపిక చేయవచ్చు.



ముక్కోణపు టీ20 సిరీస్
విజేత ఆస్ట్రేలియా

ఫైనల్లో 19 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై గెలుపు

ఆక్‌లాండ్(న్యూజిలాండ్): న్యూజిలాండ్‌లో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్ విజేతగా ఆస్ట్రేలియా నిలిచింది. ఈ టోర్నీలో ఆసీస్ ఓటమి లేకుండా జైత్రయాత్ర సాగించింది. అయితే ఫైనల్లో ఆస్ట్రేలియా బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వర్షం రావడంతో డి/ఎల్ నిబంధన ప్రకారం ఆసీస్ 19 పరుగుల తేడాతో గెలిచినట్లు ప్రకటించారు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు పాల్గొన్న ఈ సిరీస్‌లో బుధవారం జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ను 19 పరుగుల తేడాతో ఓడించింది. న్యూజిలాండ్ తమ ముందు ఉంచిన 150 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన ఆస్ట్రేలియా దూకుడుగా బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ ఆర్సి షార్ట్ 30 బంతుల్లో 50 పరుగులు చేసి ఔట్ కాగా, డేవిడ్ వార్నర్ 25 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆల్ రౌండర్ ఆస్తన్ అగర్ 2 పరుగులకే వెనుదిరిగినప్పటికి మాక్స్‌వెల్, ఆరోన్ ఫించ్ ఆస్ట్రేలియా ఆధిక్యాన్ని కొనసాగించారు. ఇద్దరూ సిక్సర్లు ఫోర్లు కొడుతూ స్కోరును ఉరకలెత్తించారు. 15 ఓవర్ నాలుగవ బంతి తర్వాత భారీ వర్షం రావడంతో ఆటకు అంతరాయం కలిగింది. అప్పటికి ఆసీస్ స్కోరు మూడు వికెట్ల నష్టానికి 121 పరుగులు విజయం సాధించడానికి 32 బంతుల్లో 30 పరుగులు చేయాల్సి ఉంది. లక్ష్యం తేలికగా కన్పిస్తున్నప్పటికి.. వర్షం ఆగకపోవడంతో డక్‌వర్త్ లూయీస్ నిబంధనల ప్రకారం అసీస్ 19 పరుగుల తేడాతో గెలిచినట్లు అంపైర్లు ప్రకటించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 150 పరుగులు చేసింది. ఓపెనర్లు మార్టిన్ గుప్టిల్21(15 బంతులు),కోలిన్ మున్రో29(14), రాస్ టేలర్ 43(38) రాణించారు. ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు నమోదయ్యాయి. గుప్టిల్ ఒకటి, టేలర్ ఒకటి, మున్రో 2 సిక్సర్లు కొట్టారు. కాగా ఫోర్లు 11 నమోదు అయ్యాయి. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను కూల్చడంలో కీలక భూమిక పోషించిన స్పిన్నర్ అస్తన్ అగర్(3/27)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆసీస్ గెలుపుల్లో కీలక పాత్ర పోషించిన గ్లెన్ మాక్స్‌వెల్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది.

టీ 20 మ్యాచుల్లో ఆసీస్‌కు రెండో స్థానం

ఈ గెలుపుతో ఆస్ట్రేలియా టీ20 ర్యాంకుల్లో పాకిస్తాన్ తర్వాత రెండో స్థానంలో నిలిచింది. పాయింట్ల పరంగా చూస్తే పాకిస్తాన్, ఆస్ట్రేలియా సమానంగా 126 పాయింట్లు కలిగివున్నాయి. దీనితో తొలుత రెండు జట్లు ఐసీసీ ఉమ్మడిగా అగ్ర స్థానంలో ఉంటాయని ఐసీసీ అధికార ప్రతినిధి ప్రకటించారు. అయితే దీనిపై విమర్శలు రావడంతో ఐసీసీ బుధవారం ప్రకటన చేస్తూ.. అగ్ర స్థానం పాక్‌కు దక్కుతుందని స్పష్టం చేసింది. పాయింట్లలో స్వల్ప తేడాను ప్రకటించింది. పాకిస్తాన్ 125.84 పాయింట్లు కలిగివుండగా, ఆస్ట్రేలియా 125.65 పాయింట్లను కలిగివుంది. దీనితో పాకిస్తాన్ 0.19 స్వల్ప పాయింట్ల తేడాతో అగ్రస్థానంలో ఉంటుందని ఐసీసీ పేర్కొంది. ఆస్ట్రేలియా అంతకు ముందు రెండో స్థానంలోనే ఉన్నప్పటికి తాజా గెలుపుతో పాయింట్లను మెరుగుపరుచుకుందని ఐసీసీ తెలిపింది. భారత్ 122 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. కాగా, 2011లో తొలిసారిగా ఆసీస్ టీ20 ర్యాంకింగుల్లో అగ్ర స్థానం పొందింది.

తైక్వాండోలో మెరిసిన భారత బృందం



హైదరాబాద్: డల్లాస్ అంతర్జాతీయ తాయ్‌క్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో భారతదేశం తరపున పాల్గొన్న ఇన్ఫినో తైక్వాండో సంస్థ ఆధ్వర్యంలోని జట్టు మూడు స్వర్ణాలను గెలుచుకుంది. ఈ టోర్నీ డల్లాస్‌లోని హర్మొంట్ స్టేడియంలో ఈ నెల 10,11 తేదీల్లో జరిగింది. ఈ మేరకు వివరాలను సంస్థ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ ఎం. జయభారత రెడ్డి, ఆశీష్ తనూజాలు బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ పోటీల్లో అమెరికా, కెనడా, మెక్సికో, ఫ్రాన్స్, యూకె, చైనా సహా 21 దేశాలకు చెందిన 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. భారత్‌కు చెందిన కొండా సహదేవ్ ఫిన్ వెయిట్(54 కేజీల విభాగం), 62-67 కేజీల ఫీదర్ వెయిట్ విభాగంలో అబ్దుల్ ఖలీల్, 67-73 కేజీల లైట్ వెయిట్ విభాగంలో సింధు తాపస్వీ స్వర్ణ పతకాలు సాధించారు. పూమ్‌సాయి బ్రేకింగ్ టెక్నిక్ విభాగంలో పాల్గొన్న కొండా సహదేవ్‌కు వరుసగా రెండిట్లోనూ రజత పతకాలు రాగా, అబ్దుల్ ఖలీల్‌కు పూమ్‌సాయిలో స్వర్ణ పతకం, బ్రేకింగ్ టెక్నిక్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. సింధు తాపస్వీకి పూమ్‌సాయిలో రజత పతకంను, బ్రేకింగ్ టెక్నిక్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. దేశంలో తాయ్‌క్వాండో క్రీడను అభివృద్ధి చేయడానికి ఇన్ఫినో తాయ్‌క్వాండో సంస్థ పాటుపడుతోందని.. ఈ ఏడాది దేశంలో అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ టోర్నీని నిర్వహించనున్నామని జయభారత్ రెడ్డి తెలిపారు.

ఫిక్సర్లు మ్యాచ్ ఫిక్సింగ్ చేయాలని ఒక ఆఫర్ ఇచ్చారని అయితే తాను తిరస్కరించానని ప్రపంచ నెంబర్ 2 ర్యాంక్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మలేసియాకు చెందిన లీ చోంగ్ వెయ్ వెల్లడించాడు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై తన దేశానికి చెందిన ఇద్దరు సహచర షట్లర్లు విచారణకు గురికావడం పట్ల సిగ్గుపడుతున్నానని అన్నట్లు బుధవారం స్థానిక మీడియాలో ప్రచురితమైన ఒక నివేదిక వెల్లడించింది. రెండేళ్ల క్రితం ఫిక్సర్లు తనను కలిశారని లీ చెప్పాడు. 'డబ్బు నాకు ముఖ్యం కాదు, జాతి గౌరవం ముఖ్యం. దానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తాను. దేశ గౌరవాన్ని కాపాడటం నా బాధ్యత' అని లీ తెలిపాడు. గత వారం ఇద్దరు మలేసియన్ షట్లర్లు ఫిక్సింగ్ కుంభకోణంలో ఇరుక్కొని ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బీడబ్ల్యుఎఫ్)చే విచారణకు గురైన నేపథ్యంలో లీ తన అనుభవాన్ని మీడియాకు వెల్లడించాడు. ఈ విచారణలో ఆ ఇద్దరు షట్లర్లు దోషులని తేలితే వారిపై జీవిత కాల నిషేధాన్ని ఎదుర్కొంటారు. 'నా తోటి ఆటగాళ్లపై వచ్చిన ఆరోపణలపై అగ్ర శ్రేణి క్రీడాకారుడిగా సిగ్గు పడుతున్నాను. ఇది మలేసియా ప్రాభవానికి మచ్చ తెస్తుంది' అని లీ అన్నాడు. అయితే ఆ ఇద్దరు షట్లర్ల పేర్లు మలేసియా క్రీడాధికారులు వెల్లడించలేదు. 2012 ఒలింపిక్స్ క్రీడల్లో 8 మంది మహిళా డబుల్స్ క్రీడాకారిణులు క్వార్టర్ ఫైనల్ డ్రాలో తేలికైన ప్రత్యర్థులకోసం ఫిక్సింగ్‌కు ప్రయత్నించడంతో వారిని నిర్వాహకులు అనర్హతవేటు వేశారు. 2014 లో కూడా డానిష్ ఆటగాళ్లు క్రిస్టియన్ విట్టింగ్‌హస్, కిమ్ అస్ట్రూప్‌లు మ్యాచ్‌లను గట్టెక్కించడానికి మలేసియాకు చెందిన ఒక వ్యక్తిని ఆశ్రయించిన విషయం బయటకు పొక్కటంతో వారిపై పోలీసుల విచారణకు బీడబ్ల్యుఎఫ్ ఆదేశించింది.

నా వద్దకు ఫిక్సర్లు వస్తే ఒప్పుకోలేదు

ప్రపంచ నెం. 2 షట్లర్ లీ చోంగ్



కౌలాలంపూర్: ఫిక్సర్లు మ్యాచ్ ఫిక్సింగ్ చేయాలని ఒక ఆఫర్ ఇచ్చారని అయితే తాను తిరస్కరించానని ప్రపంచ నెంబర్ 2 ర్యాంక్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మలేసియాకు చెందిన లీ చోంగ్ వెయ్ వెల్లడించాడు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై తన దేశానికి చెందిన ఇద్దరు సహచర షట్లర్లు విచారణకు గురికావడం పట్ల సిగ్గుపడుతున్నానని అన్నట్లు బుధవారం స్థానిక మీడియాలో ప్రచురితమైన ఒక నివేదిక వెల్లడించింది. రెండేళ్ల క్రితం ఫిక్సర్లు తనను కలిశారని లీ చెప్పాడు. 'డబ్బు నాకు ముఖ్యం కాదు, జాతి గౌరవం ముఖ్యం. దానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తాను. దేశ గౌరవాన్ని కాపాడటం నా బాధ్యత' అని లీ తెలిపాడు. గత వారం ఇద్దరు మలేసియన్ షట్లర్లు ఫిక్సింగ్ కుంభకోణంలో ఇరుక్కొని ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బీడబ్ల్యుఎఫ్)చే విచారణకు గురైన నేపథ్యంలో లీ తన అనుభవాన్ని మీడియాకు వెల్లడించాడు. ఈ విచారణలో ఆ ఇద్దరు షట్లర్లు దోషులని తేలితే వారిపై జీవిత కాల నిషేధాన్ని ఎదుర్కొంటారు. 'నా తోటి ఆటగాళ్లపై వచ్చిన ఆరోపణలపై అగ్ర శ్రేణి క్రీడాకారుడిగా సిగ్గుపడుతున్నాను. ఇది మలేసియా ప్రాభవానికి మచ్చ తెస్తుంది' అని లీ అన్నాడు. అయితే ఆ ఇద్దరు షట్లర్ల పేర్లు మలేసియా క్రీడాధికారులు వెల్లడించలేదు. 2012 ఒలింపిక్స్ క్రీడల్లో 8 మంది మహిళా డబుల్స్ క్రీడాకారిణులు క్వార్టర్ ఫైనల్ డ్రాలో తేలికైన ప్రత్యర్థులకోసం ఫిక్సింగ్‌కు ప్రయత్నించడంతో వారిని నిర్వాహకులు అనర్హతవేటు వేశారు. 2014 లో కూడా డానిష్ ఆటగాళ్లు క్రిస్టియన్ విట్టింగ్‌హస్, కిమ్ అస్ట్రూప్‌లు మ్యాచ్‌లను గట్టెక్కించడానికి మలేసియాకు చెందిన ఒక వ్యక్తిని ఆశ్రయించిన విషయం బయటకు పొక్కటంతో వారిపై పోలీసుల విచారణకు బీడబ్ల్యుఎఫ్ ఆదేశించింది.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and Printed at Andhra Prabha Publications Ltd., Part no 75, Opp: Time Hospital, Ashok Nagar, Vijayawada - 520010.
Editor: Mootha Goutam, Responsible for News selection under PRB ACT. RNI Regd No. 3464/59.